తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-8-2017 సోమవారం సంపుటి :23 సంచిక : 194 పేజీలు :12 వెల : 5.00



ఎవరి 'జెండా' ఎక్కడ?

ఆధిక్యత పెంచుకునేందుకు పావులు కదుపుతున్న పార్టీలు

2019 ఎన్నికల కోసం వ్యూహ ప్రతివ్యూహాలు


విపక్షాల్లో సీనియర్లను ఓడించే లక్ష్యంగా కెసిఆర్ ఎత్తుగడలు

కాంగ్రెస్‌లో కోవర్టులపై అధిష్ఠానం ఆరా, ముందస్తు చెక్‌లు

40 నియోజకవర్గాల్లో గెలుపు కోసం బిజెపి వ్యూహం

పరిమిత స్థానాలపై టిడిపి, కమ్యూనిస్టులు, కోదండరాం గ్రూప్

వాస్తవ పరిస్థితులపై సర్వేల్లో బిజీ అయిన రాజకీయ పార్టీలు



వై.నాగేశ్వరరావు / ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

తెలంగాణలో రెండేళ్ల ముందే ఎన్నికల వేడి పుడుతోంది. అభ్యర్థుల ఎంపిక, ప్రత్యర్థుల ఓటమి విషయంలో అప్పుడే అంతర్గత సర్వేలపై అధికార పార్టీతో పాటు విపక్ష పార్టీలు కూడా పోటీలు పడుతున్నాయి. వచ్చేఎన్నికలకు సిద్దమవుతున్న సిఎం కెసిఆర్ ప్రత్యర్థి పార్టీల నియోజకవర్గాల్లో జెండా ఎగురవేసేందుకు వ్యూహం సిద్ధం చేస్తున్నారు. సీనియర్ నేతలను ఓడించడమే లక్ష్యంగా వ్యూహం సిద్దం చేస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో టిఆర్‌ఎస్‌ను ఒంటి చేత్తో అధికారంలోకి తెచ్చిన కెసిఆర్ ఇప్పుడు కూడా సొంత వ్యూహంతోనే ముందుకు పోతున్నారు. అప్పుడు 119 స్థానాలకు 63 స్థానాల్లో గులాబీ జెండా రెపరెపలాడింది. కెసిఆర్ అధికార పగ్గాలు చేపట్టాక ఇతర పార్టీల నేతలు గులాబీ గూటీకి చేరడంతో టిఆర్‌ఎస్ బలం మరింత పెరిగింది.బలమైన నేతలంతా టిఆర్‌ఎస్‌లోనే ఉన్నా, ఇతర పార్టీల సీనియర్ల నియోజకవర్గాలపై కెసిఆర్ దృష్టిసారించినట్లు సమాచారం. ఆయా నియోజకవర్గాల్లో ఎవరిని పోటీకి దించాలన్న దానిపై పార్టీ నేతలతో చర్చిస్తున్నట్లు సమాచారం. సొంత పార్టీ ≫2



ఆదివారం గాంధీభవన్‌లో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి రామచంద్ర కుంతియా. పిసిసి చీఫ్ ఉత్తమ్ చిత్రంలో ఉన్నారు

గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం

పార్టీ కొత్త తరహా కార్యక్రమం

నిర్బంధాన్ని ఎదిరిద్దాం..అవినీతిపై పోరాడుదాం

విస్తృతస్థాయి సమావేశంలో కీలక నిర్ణయాలు

హైదరాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త: తెలంగాణలో పోలీసు రాజ్యం నడుస్తోంది.. సభలు, సమావేశాలకు అనుమతి ఇవ్వడకుండా నిర్బందాన్ని కొనసాగుతోంది.. దళితులు, గిరిజనులు, బడుగు బలహీనవర్గాలపై నిరంతరం దాడులు కొనసాగుతున్నాయని, నిర్భందాన్నిఎదిరించి పోరాడాలని, అవినీతిని అడ్డుకోవాలని తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ విస్తృతస్థాయి సమావేశం తీర్మానించింది. ఆదివారం టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి రామచంద్రకుంతియా, ఇంచార్జ్ కార్యదర్శి సతీష్ జార్కోలిలతో పాటు సిఎల్పీనేత జానారెడ్డి, టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు భట్టి విక్రమార్క, మండలి విపక్షనేత షబ్బీర్‌అలీ, మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, ఎంపి రేణుక చౌదరి, ఎమ్మెల్యే పొంగులేటి ≫2



ఆదివారం హిమాచల్‌ప్రదేశ్‌లోని ఓ లోయలో పడిపోయిన బస్సును బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్న జాతీయ విపత్తుల సహాయక సిబ్బంది

హిమాచల్‌లో లోయలోపడ్డ ఆర్టీసీ బస్సులు

46 మంది దుర్మరణం, 50 మందికిపైగా తీవ్రగాయాలు

మృతుల కుటుంబాలకు రూ. 5లక్షల పరిహారం 8లో

ఎల్లంపల్లి, మిడ్‌మానేరు ప్రాజెక్టులు

డిసెంబర్‌లో పూర్తి

త్వరితగతిన మేడారం రిజర్వాయర్ పనులు: మంత్రి హారీష్‌రావు

హైదరాబాద్ ఆగస్టు 13, ప్రభాతవార్త : ఎల్లంపల్లి, మిడ్‌మానేరు పనులను ఈ ఏడాది డిసెంబర్ చివరి కల్లా పూర్తి చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి హారీష్‌రావు ఆదేశించారు. ఆదివారం జలసౌధలో కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్ష జరిపారు. 2018 కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టిన వెంటనే మిడ్‌మానేరు నీరు ఎల్లంపల్లిలో పడాలని ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్టు ఏడు పాత జిల్లాల రైతుల జీవితాలతో ముడిపడి ఉంద న్నారు. 6,7,8ప్యాకేజీ పనులను గడువులోపే పూర్తి చేయాలన్నారు. వారంలో రెండు రోజులు సైట్‌లోనే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్షించాలని ఎత్తిపోతల సలహాదారు పెంటారెడ్డిని ఆదేశించారు. నవంబర్ చివరి నాటికి ఎలక్ట్రికల్, మెకానికల్ పనులను పూర్తి చేయాలని చెప్పారు. నవంబర్ వరకు పంప్‌హౌజ్‌లు, టన్నెల్ల పనులను పూర్తి చేయాలన్నారు. డిసెంబర్ నాటికి 6,7,8ప్యాకేజీ పనులను పూర్తి చేయాలన్నారు.డిసెంబర్ నాటికి సర్జ్‌పూల్ పనులు పూర్తి చేసి డ్రైరన్ నిర్వహించాలని చెప్పారు. టన్నెల్, కెనాల్స్ లైనింగ్ పనులను అక్టోబర్, నవంబర్ వరకు పూర్తి చేయాలన్నారు.

మేడారం రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలని చెప్పారు.ఈ రిజర్వాయర్‌కు సంబంధించిన రైతులు పంట పరిహారం వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. క్రాప్ హాలిడేకు సంబంధించిన ఫైల్‌ను వెంటనే క్లియర్ చేయాలని ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరి వికాస్‌రాజ్‌ను కోరారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్‌కె.జోషి, ఇఎన్‌సి మురళీధర రావు,



ఆదివారం హైదరాబాద్‌లో సమీక్షా సమావేశం జరుపుతున్న మంత్రి హారీష్ రావు

ఎత్తిపోతల సలహాదారు పెంటారెడ్డి, కాళేశ్వరం సిఇ ఎన్.వెంకటేశ్వర్లు, భూసేకరణ సలహాదారు జి.మనోహర్, ఇఇ నూనే శ్రీధర్, వివిధ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రేపు పతాకావిష్కరణ

చేసే మంత్రులు

12 మంది ఐఎఎస్‌లకు ఎక్సలెన్స్ అవార్డులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు13: రాష్ట్రంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరిగాయి. హైదరాబాద్‌లోని గోల్కొండకోటలో టిఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. మిగతా 30 జిల్లాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారుల జాబి తాను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రజాప్రతినిధులు అందుబాటులో లేని చోట పంద్రాగస్టు రోజు జిల్లాల్లో జెండాను ఇద్దరు (మహబూబాబాద్-బిపి ఆచార్య, సంగారెడ్డి-బిఆర్ మినా)సీనియర్ ఐఎఎస్ అధికారులు ఎగరవేయనున్నారు. జిల్లాలు-మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారుల జాబితా ఇలా ఉంది.

జయశంకర్ భూపాలపల్లి-సిరికొండ మధుసూధనాచారి(అసెంబ్లీ స్పీకర్), మహబూబాబాద్-బిపి ఆచార్య(ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రణాళిక), వరంగల్(అర్బన్)-కడియం శ్రీహరి(ఉప ముఖ్యమంత్రి), వరంగల్(రూరల్)-పల్లె రాజేశ్వర్‌రెడ్డి(ప్రభుత్వ విప్), జనగామ్-బొడకుంటి వెంకటేశ్వర్లు(ప్రభుత్వ విప్), రాజన్న సిరిసిల్ల-కల్వకుంట్ల తారక రామారావు(ఐటీ, పరిశ్రమల మంత్రి), కరీంనగర్-ఈటెలరాజేందర్ (ఆర్థికమంత్రి), జగిత్యాల- కొప్పుల ఈశ్వర్(ప్రభుత్వ చీఫ్ విప్), పెద్దపల్లి-పి. సుధాకర్‌రెడ్డి(ప్రభుత్వ చీఫ్‌విప్), ఆదిలాబాద్-జోగు రామన్న (బిసి,అటవీ శాఖ మంత్రి), నిర్మల్-ఎ. ఇంద్రకరణ్ రెడ్డి (న్యాయశాఖమంత్రి), మంచిర్యాల-నల్లాల ఓదేలు ≫2



స్వాతంత్ర్యదిన వేడుకల నిమిత్తం ఆదివారం న్యూఢిల్లీలో సైనికదళాల నమూనా ప్రదర్శన జరిగిన దృశ్యం



ఆదివారం హైదరాబాద్‌లోని గోల్కొండ వద్ద స్వాతంత్ర్యవేడుకల రిహార్సల్‌లో పాల్గొన్న విద్యార్థులు

సైన్యం దెబ్బకు ఉగ్రవాదులు పరుగులు

రక్షణ మంత్రి అరుణ్ జైట్లీ

న్యూఢిల్లీ, ఆగస్టు 13 : భారత సేనలు జరుపుతున్న వరస దాడులతో కాశ్మీర్‌లోయలో తిష్టవేసిన ఉగ్ర వాదులు పాకిస్తాన్ వైపు పరుగులు తీస్తున్నారని కేంద్ర రక్షణమంత్రి అరుణ్‌జైట్లీ వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సాయుధులైన భద్రతాదళాలతో సహ నిఘావర్గాలు లన్నీ కాశ్మీర్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో పూర్తి మరుసైన పాత్రని పోషిస్తున్నాయని చెప్పారు. ఈ క్రమంలోనే అందుతున్న సమాచారంతో భద్రతాదళాలు వరుసదాడులు నిర్వహిస్తూ మట్టు బెడుతున్నాయని అన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దుతో తీవ్రవాదుల వద్ద ఉన్న నోట్లు పనికిరాకుండా పోయాయని, మరోవైపు అక్రమ విదేశీ పెట్టుబడుల తరలింపుపై కేంద్ర నిఘావర్గాలు చేస్తున్న చర్యల కారణంగా నిధులు అందకుండా పోవటంతో వారి చేతులు కట్టేసినట్లయ్యిందని వ్యాఖ్యానించారు

కాంగ్రెస్ ప్రచారం

≫ సుధాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శులు, పార్టీ అనుబంధ సంఘాల ఛైర్మన్లు ఈ సమావేశంలో పాల్గొని పలు కీలకతీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పేరుతో ప్రచారకార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. బూత్‌స్థాయి నుంచి మండల స్థాయి, జిల్లాస్థాయివరకు కమిటీ నియామకాలను సెప్టెంబరు చివర వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ, మండల స్థాయి కోఆర్డినేటర్లను నియమించాలని నిర్ణయించారు. రిసెర్చ్ విభాగం, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కల్చరల్ విభాగాన్ని గాంధీభవన్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రాహుల్ సందేశ్‌యాత్ర చేపట్టి ప్రతి మండలానికి వెళ్లాలని, రాహుల్ ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించి ప్రజలకు చేరేలా చేయాలని నిర్ణయించారు. తెలంగాణ ప్రభుత్వంపై విడుదల చేసిన చార్జ్‌షీటును కూడా ప్రజలకు అందేలా చేయాలని నిర్ణయించారు. గుజరాత్‌లో రాహుల్‌గాంధీపై బీజేపీ కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండించారు. ఉత్తరప్రదేశ్‌లో ఆక్సీజన్ అందక వారంరోజుల్లో 60మంది చిన్న పిల్లలు చనిపోవడం ప్రభుత్వవైఫల్యం నిదర్శనమని తీవ్రంగా ఖండించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా ముసుగులో లారీల ప్రమాదాలతో మరణించినవారికి సంతాపవ్యక్తంచేశారు. నేరెళ్లలోదళితులపై పోలీసుల దాడిని రాజ్యహింసగా భావిస్తున్నామని ప్రకటించారు. థర్డ్ డిగ్రీ జరిపిన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు బాధితులకు న్యాయంజరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అండగాఉంటూ పోరాటం చేస్తుందని తీర్మానించారు.

అనంతరం దాసోజు శ్రవణ్, మల్లురవి సమావేశ వివరాలు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం నీళ్లు నిధులు, నియామకాలు అన్న టీఆర్ఎస్ ప్రభుత్వం నీరుగారుస్తున్నారని, టీఎస్‌పీఎస్‌సి కమిటీ సభ్యులు జీతాలు మూడురెట్లు పెంచుకున్నారు తప్ప నోటిఫికేషన్లు వేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, రైతును రాజు చేస్తా అన్న ప్రభుత్వం రైతును బిచ్చగాళ్లు చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో 3500మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, రైతు కుటుంబాలని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలపై పోలీసులు జులుం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

చేసే మంత్రులు

≫ (ప్రభుత్వ విప్), కొమురంభీమ్ ఆసిఫాబాద్-కె.స్వామిగౌడ్(మండలి ఛైర్మన్), సిద్ధిపేట-టి.హరీశ్‌రావు(నీటిపారుదల మంత్రి), మెదక్-ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి(డిప్యూటీ స్పీకర్, అసెంబ్లీ), సంగారెడ్డి- బి.ఆర్.మీనా (ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ), నిజామాబాద్- పోచారం శ్రీనివాస్‌రెడ్డి (వ్యవసాయ మంత్రి), కామారెడ్డి-గంప గోవర్ధన్ (ప్రభుత్వవిప్), మహబూబ్‌నగర్-సి. లక్ష్మారెడ్డి(వైద్య ఆరోగ్య మంత్రి), నాగర్‌కర్నూల్-జూపల్లి కృష్ణారావు (పంచాయతీ రాజ్ మంత్రి), వనపర్తి-ఎస్.నిరంజన్‌రెడ్డి (ప్రణాళికా బోర్డు వైఎస్‌చైర్మన్), జోగులాంబ గద్వాల్-తలసాని శ్రీనివాస్ యాదవ్(పశుసంవర్ధక మంత్రి), ఖమ్మం-తుమ్మల నాగేశ్వరరావు (రోడ్డు, భవనాలమంత్రి), భద్రాద్రి కొత్తగూడెం- టి.పద్మారావుగౌడ్ (ఎక్సైజ్ మంత్రి), నల్లగొండ-నేతి విద్యాసాగర్(మండలి డిప్యూటీచైర్మన్), సూర్యపేట- జి.జగదీశ్‌రెడ్డి(విద్యుత్ మంత్రి), యాదాద్రి భువనగిరి-గొంగిడి సునీత(ప్రభుత్వ విప్), వికారాబాద్-పి.మహేందర్‌రెడ్డి(రవాణా మంత్రి), రంగారెడ్డి-మహమూద్ అలీ(ఉప ముఖ్యమంత్రి), మేడ్చల్-నాయిని నర్సింహారెడ్డి(హోమ్ మంత్రి)

ఐఏఎస్‌లకు 2017 తెలంగాణ ఎక్స్‌లెన్స్ అవార్డులు

రాష్ట్రంలో 12 మంది ఐఎఎస్ అధికారులు, వాళ్ల బృందాలను 2017 తెలంగాణఎక్స్‌లెన్స్ అవార్డులకు ఎంపిక చేశారు. పంద్రాగస్టు సందర్భంగా ఈ అవార్డు గ్రహీతలను వారికి అందజేస్తారు. వినూత్న కార్యక్రమాల అమలులో ముగ్గురు ఐఏఎస్ అధికారులు, జనరల్ కేటగిరీలో మరో ముగ్గురు ఐఏఎస్‌అధికారులు, ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల అమలులో మరో ఆరుగురు ఐఏఎస్ అధికారులు, వారిబృందాలకు ఎక్స్‌లెన్స్ అవార్డుల దక్కాయి. ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు మార్షల్ ఆర్ట్స్, స్వీయ రక్షణకు శిక్షణలో జనగామ కలెక్టర్ దేవసేన, ఉట్నూర్ ఐటిడిఏలో స్టార్-30 కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్‌తో పాటు మరో ఇద్దరు ఐఏఎస్‌లు ఆర్‌.కర్ణన్, అనురాగ్ జయంతిలకు, పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టం అభివృద్ధిలో హెచ్‌ఎండిఏ కమిషనర్ టి.చిరంజీవులు, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న చిన్నారుల పునరావాస కేంద్రం మానవతా సదన్ నిర్వహణలో నిజామాబాద్ కలెక్టర్ యోగితారాణా, ప్రభుత్వ వైద్య సంస్థలపై ప్రజల్లో నమ్మకం పెంపొందించేందుకు చేస్తున్న కృషికి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఎ.మురళీ, డిఎం హెచ్‌ఓ ఎ అయ్యప్ప, వరి ధాన్యం సేకరణలో జగిత్యాల కలెక్టర్ శరత్, మిషన్ భగీరథ కోసం సిద్దిపేట కలెక్టర్ వెంకట రమణారెడ్డి, మిషన్ కాకతీయలో కొత్తగూడెం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ కార్యక్రమాలఅమలు కోసం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్, హరితహారం కార్యక్రమంలో సూర్యపేట కలెక్టర్ సురేంద్రమోహన్‌చ వరంగల్ రూరల్ కలెక్టర్ ప్రస్తాన్ జె పాటిల్, ఆరోగ్యలక్ష్మీ కార్యక్రమంలో నల్లగొండ కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, వారి బృందాలకు అవార్డులు అందజే యనున్నారు.

ముగ్గురు సాహితీ ప్రముఖులకు విశిష్ట పురస్కారాలు

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ముగ్గురు సాహితీ ప్రముఖులకు తెలంగాణ ప్రభుత్వ విశిష్ట పురస్కారం ప్రధానం చేయనున్నారు. ప్రముఖ గీత రచయితలు సుద్దాల అశోక్ తేజ, జయ రాజ్, ప్రముఖ సంస్కృత తెలుగు విద్వాంసుడు శ్రీభాష్యం విజయ సారథిలకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ పురస్కారాలు అందజేస్తారు.



ఆదివారం హైదరాబాద్‌లో వైభవంగా సాగిన బంజారాల తీజ్ ప్రదర్శన చిత్రం

వారం - వర్జ్యం

14-8-2017 సోమవారం

హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం

శ్రావణమాసం కృష్ణపక్షం

సప్తమి సా. 6.01

భరణి తె. 3.51

రా. ఉ. 7.30-9.00

వ. మ. 1.58-3.30

SINGAM KUIL BLUE SUNDAY
Draw No:113 DrawDate on:13/08/17

SINGAM SERIES
1st Prize Rs.10.000/- S 202953
2nd Prize Rs.7.000/- 87177
3rd Prize Rs.3.500/-
07812 12518 33998 39280 41135
46226 65697 67004 78052 81145
4th Prize Rs.200/-
2905 4239 4718 5529 5902 6264 6552
6810 6973 7737
5th Prize Rs.100/-
2306 4590 4619 6958 7182 7238 7282
7557 7796 9397
6th Prize Rs.50/-
0018 1383 2752 3972 5944 6946 8653
0111 1488 2830 3973 5980 7142 8689
0162 1507 2851 4253 6001 7191 9005
0451 1579 2898 4434 6087 7284 9012
0461 1592 2951 4598 6111 7343 9454
0518 1629 3104 4713 6215 7349 9690
0525 1904 3116 5062 6258 7617 9702
0540 1941 3291 5270 6358 7634 9703
0558 2061 3345 5282 6398 7651 9776
0561 2149 3353 5324 6442 7747 9785
0673 2299 3670 5808 6565 7857
0769 2422 3863 5861 6686 7944
0892 2493 3906 5877 6741 7967
0893 2532 3913 5885 6800 8434
0979 2618 3951 5919 6811 8513

KUIL SERIES
1st Prize Rs.10.000/- K 194778
2nd Prize Rs.7.000/- 53389
3rd Prize Rs.3.500/-
03189 20943 21930 25154 33652
40776 75380 90887 93493 96305
4th Prize Rs.200/-
0174 1783 2247 2366 3094 4061 4092
4562 6370 6477
5th Prize Rs.100/-
0204 2323 3151 3822 6167 6712 8372
9340 9827 9986
6th Prize Rs.50/-
0063 1140 2633 3806 5632 7679 9144
0132 1150 2636 3989 5661 7763 9205
0308 1420 2703 4106 5772 7913 9244
0391 1508 3024 4283 5819 7920 9394
0500 1569 3138 4304 5884 8163 9511
0648 1571 3149 4480 5975 8164 9539
0699 1712 3215 4518 6003 8312 9650
0729 1716 3296 4746 6052 8332 9705
0744 1886 3437 5198 6091 8449 9735
0812 2048 3530 5222 6377 8458 9802
0847 2057 3591 5450 6695 8742
0903 2170 3617 5487 6697 8908
0978 2309 3709 5511 7254 8949
0984 2417 3769 5518 7273 9114
0991 2480 3802 5598 7528 9139

ROSA DEER SILVER SUNDAY
Draw No:113 DrawDate on:13/08/17

ROSA SERIES
1st Prize Rs.10.000/- R 000892
2nd Prize Rs.7.000/- 09361
3rd Prize Rs.3.500/-
10935 24402 31091 40838 63844
75394 87433 95171 97712 99853
4th Prize Rs.200/-
0471 0798 1095 3741 3793 5251 7221
7514 8651 9692
5th Prize Rs.100/-
0559 0611 2076 3210 3744 5414 6633
6806 7398 7611
6th Prize Rs.50/-
0024 1630 2806 4861 5783 7097 8679
0089 1654 2972 4866 5816 7117 8733
0180 1672 3069 4970 5849 7135 8843
0181 1794 3115 4992 5869 7329 8856
0238 2044 3134 5109 5881 7383 9068
0378 2113 3402 5237 5939 7633 9215
0396 2153 3785 5275 6116 7732 9615
0481 2175 3851 5315 6124 7734 9787
0497 2224 4089 5357 6188 7888 9790
0724 2474 4131 5488 6388 7956 9970
0743 2514 4180 5509 6407 7993
0749 2573 4547 5542 6558 8173
0909 2642 4707 5552 6593 8297
1277 2720 4769 5575 7066 8392
1364 2786 4803 5778 7086 8531

DEER SERIES
1st Prize Rs.10.000/- D 583453
2nd Prize Rs.7.000/- 98535
3rd Prize Rs.3.500/-
04972 13453 14978 21081 23407
42295 53185 69320 72338 76187
4th Prize Rs.200/-
1024 1289 2073 2808 4273 4647 4816
6217 8768 9195
5th Prize Rs.100/-
0491 0879 1496 2018 2283 2285 3861
5952 7311 7584
6th Prize Rs.50/-
0043 1892 3492 5064 6298 7624 8901
0175 2101 3823 5072 6322 7687 9009
0370 2102 3848 5118 6382 7834 9029
0441 2158 4101 5192 6390 7935 9076
0837 2223 4209 5204 6395 8274 9301
0865 2342 4296 5233 6522 8295 9535
0957 2388 4468 5343 6816 8331 9540
1178 2396 4559 5407 6885 8411 9561
1221 2456 4567 5493 6888 8503 9713
1227 2487 4701 5619 6894 8540 9863
1474 2833 4752 5966 7000 8640
1540 2980 4802 6063 7014 8735
1671 3012 4854 6229 7472 8745
1694 3230 5034 6231 7531 8824
1832 3408 5044 6243 7591 8882

THANGAM NALLANERAM EFFORT SUNDAY
Draw No:113 DrawDate on:13/08/17

THANGAM SERIES
1st Prize Rs.10.000/- T 463542
2nd Prize Rs.7.000/- 12444
3rd Prize Rs.3.500/-
00234 33870 52805 55122 61256
63672 72190 75819 87030 91646
4th Prize Rs.200/-
0475 1628 3040 3429 3436 6416 8045
8431 9061 9247
5th Prize Rs.100/-
0375 0485 2458 3475 4589 4761 4844
6166 7248 7471
6th Prize Rs.50/-
0007 1280 3074 4070 5921 7081 9358
0032 1320 3088 4091 6058 7339 9461
0134 1726 3126 4161 6268 7595 9469
0138 1861 3243 4550 6297 7626 9634
0473 1880 3370 4721 6364 7755 9733
0480 1962 3572 4798 6373 8430 9788
0508 1965 3603 4800 6405 8657 9797
0549 2328 3622 5018 6435 8829 9823
0701 2411 3687 5193 6503 8865 9929
0731 2464 3724 5328 6689 9018 9936
0786 2499 3797 5365 6775 9034
0806 2524 3815 5525 6867 9118
0832 2605 3868 5728 6898 9192
0994 2610 3889 5789 6911 9313
1203 2818 3909 5854 6997 9346

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 270338
2nd Prize Rs.7.000/- 41441
3rd Prize Rs.3.500/-
25807 35638 46761 49765 59681
65539 81875 83693 90008 97435
4th Prize Rs.200/-
0495 1329 2375 2595 2792 5303 6279
6957 9545 9968
5th Prize Rs.100/-
3819 4446 4953 6276 6307 8120 8861
9241 9442 9992
6th Prize Rs.50/-
0367 1596 2771 4430 5559 7507 8720
0376 1608 2971 4531 5593 7668 8724
0395 1884 3417 4535 5685 7817 8760
0492 1919 3466 4574 5927 7921 8976
0493 1936 3486 4660 6032 7924 8979
0679 2349 3607 4740 6184 7957 8998
0691 2424 3662 4743 6479 8053 9308
0692 2463 3686 4783 6491 8080 9542
0713 2529 3698 4900 6582 8209 9871
0901 2575 3853 4923 6610 8267 9895
0967 2583 3925 5217 6913 8281
0998 2590 4011 5271 6976 8346
1027 2623 4211 5317 6985 8418
1042 2630 4349 5402 7012 8507
1377 2666 4381 5432 7291 8625

THANGAM NALLANERAM EFFORT SUNDAY
Draw No:113 DrawDate on:13/08/17

THANGAM SERIES
1st Prize Rs.10.000/- T 463542
2nd Prize Rs.7.000/- 12444
3rd Prize Rs.3.500/-
00234 33870 52805 55122 61256
63672 72190 75819 87030 91646
4th Prize Rs.200/-
0475 1628 3040 3429 3436 6416 8045
8431 9061 9247
5th Prize Rs.100/-
0375 0485 2458 3475 4589 4761 4844
6166 7248 7471
6th Prize Rs.50/-
0007 1280 3074 4070 5921 7081 9358
0032 1320 3088 4091 6058 7339 9461
0134 1726 3126 4161 6268 7595 9469
0138 1861 3243 4550 6297 7626 9634
0473 1880 3370 4721 6364 7755 9733
0480 1962 3572 4798 6373 8430 9788
0508 1965 3603 4800 6405 8657 9797
0549 2328 3622 5018 6435 8829 9823
0701 2411 3687 5193 6503 8865 9929
0731 2464 3724 5328 6689 9018 9936
0786 2499 3797 5365 6775 9034
0806 2524 3815 5525 6867 9118
0832 2605 3868 5728 6898 9192
0994 2610 3889 5789 6911 9313
1203 2818 3909 5854 6997 9346

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 270338
2nd Prize Rs.7.000/- 41441
3rd Prize Rs.3.500/-
25807 35638 46761 49765 59681
65539 81875 83693 90008 97435
4th Prize Rs.200/-
0495 1329 2375 2595 2792 5303 6279
6957 9545 9968
5th Prize Rs.100/-
3819 4446 4953 6276 6307 8120 8861
9241 9442 9992
6th Prize Rs.50/-
0367 1596 2771 4430 5559 7507 8720
0376 1608 2971 4531 5593 7668 8724
0395 1884 3417 4535 5685 7817 8760
0492 1919 3466 4574 5927 7921 8976
0493 1936 3486 4660 6032 7924 8979
0679 2349 3607 4740 6184 7957 8998
0691 2424 3662 4743 6479 8053 9308
0692 2463 3686 4783 6491 8080 9542
0713 2529 3698 4900 6582 8209 9871
0901 2575 3853 4923 6610 8267 9895
0967 2583 3925 5217 6913 8281
0998 2590 4011 5271 6976 8346
1027 2623 4211 5317 6985 8418
1042 2630 4349 5402 7012 8507
1377 2666 4381 5432 7291 8625

ఐటిఐఆర్ నిధుల విడుదలలో జాప్యం ఎందుకు?

2013 సెప్టెంబర్‌లో మంజూరైనా విడుదలకాని నిధులు

జాప్యంపై చర్యలు తీసుకోండి

ఐటిఐఆర్ ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి ఐటి శాఖ మంత్రి కెటిఆర్ లేఖ

హైదరాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త: ప్రతిష్టాత్మక ఐటిఐఆర్ ప్రాజెక్టుకు 2013 సెప్టెంబర్‌లో కేంద్రం అనుమతిచ్చినా, ఇప్పటి వరకు నామమాత్రపు నిధులు కూడా విడుదల కాలేదని, ఐటిఐఆర్‌కు నిధుల విడుదలపై జరుగుతున్న జాప్యం గురించి కేంద్ర ఐటి శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్‌కు ఐటిశాఖ మంత్రి కె.తారకరామారావు లేఖరాసారు. ప్రాజెక్టుకు సంబంధించి అపార జాప్యం గురించి లేఖలో వివరించారు. 2013 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చినా ముందుకు సాగకపోవడానికి కారణాలను ప్రస్తావించారు. కేంద్రం అనుమతి ఇచ్చిఆన, ఇప్పటి వరకునిధులు విడుదల కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఐటిఐఆర్ ప్రాజెక్టు జాతీయ స్థాయిలో ఆసక్తి రేకెత్తించిందని తెలిపారు. అయితే గత నాలుగు సంవత్సరాలలో కేంద్రం నుంచి సరైన మద్దతు లేకపోవడంతో ఐటిఐఆర్ ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు మారిందన్నారు. కేంద్రానికి ఈప్రాజెక్టు పట్ల స్పష్టత లేకపోవడంవల్ల అనేక అనుమానాలు నెలకొన్నాయని, వీటి వల్ల గందరగోళం తలెత్తిందన్నారు. ఐటిఐఆర్‌ప్రాజెక్టు విధానపరమైన స్పష్టత ఇవ్వడంతో పాటు ఇప్పటికే ప్రాజెక్టులో భాగంగా నాలుగేళ్ల కింద ఆమోదించిన నిధులను వెంటనే విడుదల చేయాలని మంత్రి కెటిఆర్ కోరారు.

ఐటి, ఐటి అనుబంధరంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు 2008లో కేంద్ర వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఐటిఐఆర్‌లను మంజూరు చేయాలని నిర్ణయం తీసుకుందని మంత్రి కెటిఆర్ లేఖలో పేర్కొన్నారు. ఈ విధానపరమైన నిర్ణయం మేరకు మౌలిక వసతుల కల్పనకు అవసరమైన వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ మేరకు ఐటిఐఆర్ ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్‌లోని 202 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఐటిఐఆర్ చేపట్టాలని తెలంగాణ ఐటి శాఖ 2010లో ప్రతిపాదనలు ఇచ్చిన విషయాన్ని లేఖలో ప్రస్తావించారు. ఈ మేరకు అప్పటి కేంద్ర ప్రభుత్వం ఐటిఐఆర్‌ను మంజూరు చేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఐటిఐఆర్ డిపిఆర్ రెండు సార్లు కేంద్రానికి సమర్పించామని తెలిపారు. ఈమేరకు మౌలిక వసతుల కల్పన కోసం రూ.4,863కోట్లను రెండు దశల్లో సహాయం చేయాలని ఐటిశాఖ కోరినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనలను పరిశీలించి రూ.3,275కోట్లను (మొదటి దశ రూ.165కోట్లు, రెండో దశ రూ.3,110కోట్లు) మంజూరు చేశారని పేర్కొన్నారు. అయితే ఇప్పటికే అనేక సార్లు విజ్ఞప్తి చేసినా పూర్తిస్థాయిలో నిధులు విడుదల కాలేదని కెటిఆర్ తన లేఖలో పేర్కొన్నారు. తాను కూడ స్వయంగా కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్‌ను కలిసి ఐటిఐఆర్‌కు సహకరించాల్సిందిగా కోరానని కెటిఆర్ లేఖలో కోరారు.

తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ఐటి, అనుబంధ రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని మంత్రి కెటిఆర్ తన లేఖలో ప్రస్తావించారు. తెలంగాణ ఐటి ఎగుమతులు జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. 2016-17 సంవత్సరంలో జాతీయ సగటుకంటే నాలుగు శాతం అధికంగా ఐటి ఎగుమతులను తెలంగాణ రాష్ట్రం చేసిందని వెల్లడించారు. దీంతో పాటు గత మూడు సంవత్సరాలలో ఐటి రంగంలో ప్రత్యక్ష ఉపాధి 3,23,396 నుంచి 4,31,891కి పెరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకుని వచ్చిన ప్రతిష్టాత్మకమైన టిఎస్‌ఐపాస్ విధానం ద్వారా ప్రపంచ ప్రసిద్ధ సంస్థలైన గుగుల్, యాపిల్, అమెజాన్, సేల్స్‌ఫోర్స్ వంటి అత్యుత్తమ కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టాయని వివరించారు. ఈ విధంగా తెలంగాణ దేశంలోనే పెట్టుబడులకు అనుకూల కేంద్రంగా మారిందని పేర్కొన్నారు. అటు ఇన్నోవేషన్ రంగంలోనూ తెలంగాణ దూసుకుపోతుందని మంత్రి కెటిఆర్ తన లేఖలో పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్ టి హాబ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. టి-హాబ్‌ను కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ గత యేడాది స్వయంగా సందర్శించి స్టార్టప్స్‌పై ప్రశంసలు కురిపించారని గుర్తుచేశారు. దీంతో పాటు తెలంగాణ యువతకు వృత్తి నైపుణ్యం అందించడానికి టాస్క్‌ను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ఈ విధంగా అన్ని కోణాల్లో ఐటి పరిశ్రమలను బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఐటిఐఆర్ ప్రాజెక్టుకు నిధులు విడుదల చేస్తే రాష్ట్రంలో పరిశ్రమల ప్రగతి మరింత ముందుకు పోతుందన్నారు. ఇప్పటికే కేంద్రం అంగీకరించిన మేరకు నిధులు విడుదల చేయాలంటూ లేఖలో కోరారు. కేంద్రం ఇచ్చే ఈ సాయం హైదరాబాద్ నగరానికి మరిన్ని పెట్టుబడులు తేవడంతో పాటు యువతకు ఉద్యోగాలు వస్తాయని, తద్వారా దేశ ఆర్థిక ప్రగతికి ఇతోధికంగా సహకరిస్తుందని మంత్రి కెటిఆర్ తన లేఖ ద్వారా వివరాలను పేర్కొన్నారు.

ప్రశ్నార్థకంగా చంద్రన్న క్షేత్రాలు

తగ్గని వ్యవసాయ ఖర్చులు

అంతంతమాత్రంగా దిగుబడులు

గిట్టుబాటు కాని మద్దతు ధరలు

అందుబాటులో లేని అధికారులు

హైదరాబాద్, అగస్టు 13, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో చంద్రన్న క్షేత్రాలు మొక్కుబడిగా పనిచేస్తున్నాయి. చంద్రన్న క్షేత్రాలపై అధికార పార్టీ ప్రభావం పెరగడంతో ఈ కార్యక్రమ లక్ష్యాలకు విఘాతం కలుగుతోందనే అభిప్రాయాలు రైతుల నుండి వ్యక్తమవుతున్నాయి. వ్యవసాయంలో రైతులకు మెళుకువలు, పంటల ప్రాధాన్యత, సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించేందుకు అవసరమైన సహకారాన్ని అందించే లక్ష్యంతో రాష్ట్రంలో చంద్రన్న క్షేత్రాలను వ్యవసాయ శాఖ ప్రారంభించింది. ఇందులోభాగంగా రాష్ట్రంలో 2014-15లో 3,500 క్షేత్రాలను, 2015-16లో 4,899 క్షేత్రాలు, 2016-17లో 5,500 క్షేత్రాలను ఏర్పాటు చేయగా, 2017-18 సంవత్సరంలో దాదాపు ఐదు వేల క్షేత్రాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం ఉంది.

ఈ క్షేత్రాల్లోనే కాకుండా రైతులకు వారి పొలాల్లోనే శిక్షణ ఇస్తూ, ఉత్తమ వ్యవసాయ, యాజమాన్య పద్ధతులను అనుసరించేలా చర్యలు చేపట్టారు. ఈ చంద్రన్న క్షేత్రాల కింద ప్రభుత్వం దాదాపు 30 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోంది. గ్రామ స్థాయిలో ఎంపీఈఓ, ఏఈఓతోపాటు, మండల స్థాయిలో ఎంఏఓ, డివిజన్ స్థాయిలో ఏడిఏల ఆధ్వర్యంలో సాగు విస్తీర్ణం పెంచడంతోపాటు, తక్కువఖర్చుతో అధిక దిగుబడి సాధించేలా కృషి చేయాల్సి ఉంది. ఇందుకు గాను హెక్టారుకు ఐదు వేల రూపాయల చొప్పున రైతులకు సబ్సిడీని ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ సొమ్ముతో సాగుకు వేపపిండి, వేప నూనె, జీవన ఎరువులు, పచ్చిరొట్ట తదితర వాటిని రైతులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది.

వీటితోపాటు పంట కోత ప్రయోగం, వీడియో రికార్డింగ్, క్షేత్ర దినోత్సవ నిర్వహణకు ఈ మొత్తాన్ని వినియోగించుకోవాలి. దీనికి సంబంధించి లబ్దిదార్ల ఎంపికలో అధికార పార్టీ వారికే ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చంద్రన్న క్షేత్రాలను అమలు చేయడంలో కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. తమకు అనుకూలమైన, అధికారపార్టీకి చెందిన వారికే అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు పలువురు రైతులు బహిరంగంగా చెబుతున్నారు. రైతుల పొలాలను సందర్శించి వారికి సాగులో మెళుకువలను, సలహాలు, సూచనలను అందించడంలో రైతుల పట్ల వివక్షత చూపుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. పొలాల్లోకి అధికారులు ఎవరూ రావడం లేదని పలువురు రైతులు చెబుతున్నారు.

వ్యవసాయ సామాచారాన్ని తెలుసుకునేందుకు అధికార్లు కూడా అందుబాటులో ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివిధ జిల్లాల్లో కొందరు అధికారులు గ్రామాల్లోకి వచ్చి అధికార పార్టీకి చెందిన రైతులతోనే సంప్రదింపులు జరిపి వెళ్లిపోతున్నారని ఆరోపిస్తున్నారు. సామాన్య రైతులు, సన్న, చిన్నకారురైతులును పట్టించుకోవడం లేదంటున్నారు. సాగు నిమిత్తం ఇచ్చే హెక్టారుకు ఐదు వేల రూపాయలు పెద్ద పెద్ద రైతులకు ఇస్తున్నారని బహిరంగంగా చెబుతున్నారు. దీనికి తగినట్లుగా చంద్రన్న క్షేత్రాలతో సాగు విస్తీర్ణం పెంచుతున్నట్లు చెబుతున్నా వివిధ రకాల పంటల సాగు మాత్రం తగ్గిపోతోందని చెబుతున్నారు. మరోపక్క సాగు వ్యయం కూడా రైతులకు తడిసిమోపెడు అవుతోంది. రైతులను ధనవంతులుగా చేసేందుకు చంద్రన్న రైతు క్షేత్రాలు, పొలం పిలుస్తోంది తదితర వాటిని అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం పదే పదే చెబుతున్నా పండించిన పంటలకు మాత్రం గిట్టుబాటు ధరలు కల్పించేందుకు ముందుకు రావడం లేదని రైతులు అసంతృప్తితో ఉన్నారు.

చంద్రన్న క్షేత్రాలతో పెట్టుబడులు తగ్గుతాయని చెబుతున్నా అంతకంటే ఎక్కువగా పెరగుతున్నాయని అంటున్నారు. పెరుగుతున్న ఎరువుల ధరలతో సాగుకయ్యే వ్యయం పెరుగుతుండగా, అందుకు అనుగుణంగా రైతులకు ఆదాయం రావడం లేదని అంటున్నారు. మద్దతు ధరలు గిట్టుబాటు కాని సమయాల్లో రైతులకు అదనపు ధరలను ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. బెంగాల్, కేరళ, కర్నాటక, తమిళనాడు, చతీస్‌ఘడ్ తదితర రాష్ట్రాల్లో వ్యవసాయ ఉత్పత్తులకు కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలతోపాటు 100 రూపాయల నుండి 500 రూపాయల వరకూ ఆయా ప్రభుత్వాలు తమ వాటాగా రైతులకు అదనపు ధరలను చెల్లిస్తున్నాయి. ప్రస్తుత 2016-17 సంవత్సరంలో ఖరీఫ్, రబీ సీజనులకుగాను కేంద్రంలోని ధరల నిర్ణయాక కమిటీ క్వింటాలుకు ధాన్యానికి కేవలం 60 రూపాయలను మాత్రమే పెంచింది.

దీంతో ప్రస్తుత ఖరీఫ్ సీజనులో ఏ గ్రేడ్ ధాన్యానికి 1,510 రూపాయలు, సాధారణ రకానికి 1,470 రూపాయల చొప్పున రైతులకు మద్దతు ధరలు రానున్నాయి. దీని ప్రకారం 75 కిలోల బస్తా ఏ గ్రేడ్ ధాన్యానికి 1,132 రూపాయలు, సాధారణ రకానికి 1,102 రూపాయలు చెల్లించనున్నాయి. అయితే రైతాంగం వరి ధాన్యానికి క్వింటాకు దాదాపు 1,720 రూపాయలకు పైగా పెట్టుబడుల నిమిత్తం ఖర్చు చేస్తోంది. ఈనేపథ్యంలో క్వింటాకు రైతుకు సుమారు 500 రూపాయల వరకూ నష్ట పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈనేపథ్యంలో చంద్రన్న క్షేత్రాలతో ప్రయోజనం ఏమిటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.

'జెండా' ఎక్కడ?

≫ ఎమ్మెల్యేల బలంతో పాటు ప్రతిపక్ష పార్టీలోని సీనియర్ నేతల నియోజక వర్గాల్లో పరిస్థితిపై కెసిఆర్ అనేక సర్వేలు చేయించారు. ఇప్పుడు ఈ సర్వే ఫలితాల ఆధారంగా ప్రతిపక్ష నేతల నియోజక వర్గాలపై కెసిఆర్ ఫోకస్ పెట్టారు. కాగా, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ కూడా ఇప్పటి నుంచే ఎన్నికలపై దృష్టి పెట్టింది, రాష్ట్ర పార్టీ వ్యవహా రాల ఇన్‌చార్జ్ కుంతియా ప్రత్యేక దృష్టి సారించారు. పార్టీ నేతలందరితోనూ విస్తృత సమావేశాల్లో మునిగిపోయారు. తెలంగాణలోకాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చిస్తున్నారు. రెండో ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్న సతీష్ అన్ని నియోజకవర్గాల్లోనూ సొంతంగా అంతర్గత సర్వే చేయిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీనేతల పనితీరుపై దృష్టిపెట్టారు. కాంగ్రెస్‌లో కోవర్టుల విషయంలో ప్రధానంగా ఆరా తీస్తున్నారని తెలుస్తోంది. వారిని గుర్తించి ఇప్పటి నుంచే దూరం పెట్టాలనే విషయంలో నిర్ధారణకు వచ్చారు. ఇదిలా ఉండగా, తెలంగాణ పుంజుకునేందుకు తీవ్రయత్నాలు చేస్తున్న ఎలాగైనా 40 నియోజకవర్గాల్లో గెలుపును సాధించే లక్ష్యంగా బిజెపి అంతర్గత వ్యూహం రూపొందించుకుంటోంది. నియోజకవర్గాల సీట్ల సంఖ్య పెంపు లేకపోవడంతో ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన హేమాహేమీలకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ల సర్దుబాటు చేయడం కెసిఆర్‌కు తలనొప్పిగానే మారునుంది. టిక్కెట్లు లభించకపోతే సిట్టింగ్ ఎమ్మెల్యేలు సైతం బిజెపి లేదా కాంగ్రెస్‌లోకి వెళ్లే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం టిఆర్ఎస్‌లో ఉన్న 80 మంది ఎమ్మెల్యేల్లో కనీసం 30 నుంచి 40 మంది పైనా టిక్కెట్ల కోత పెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. గెలుపు లక్ష్యంగా పావులు కదుపుతున్న సిఎం కెసిఆర్ వలస వచ్చిన వారిలో కొందరికి టిక్కెట్లు ఇచ్చే అవకాశం ఉంది. ఇదేసమయంలో విపక్షాలు బలంగా ఉన్నచోట ఆపార్టీల అభ్యర్థులను ఓడించేందుకు సీరియస్ వ్యూహాలనే అనుసరించనున్నారు. ఇప్పటికే చాలా బలహీనపడిన టిడిపి ఎన్నో కొన్ని సీట్లు సాధించేం దుకు అంతర్గత సర్వే ప్రారంభించింది. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పార్టీని కొనసాగించేందుకు యత్నాలు చేస్తున్నా, ఆ పార్టీకి బీసీల బలం తోడుకావడం లేదు. దానికోసం టిడిపి తెలంగాణ యూనిట్ నేత ఎల్. రమణకుతోడుగా సీనియర్ నేత దేవేందర్‌గౌడ్ కుమారుడును వీరేందర్‌గౌడ్‌ను రంగంలోకి దింపేందుకు పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలు, తెలంగాణ జెఎసి నేత కోదండరామ్ మద్దతు దారులు కలిసి పోటీ చేసే అవకాశం ఉంది. ఈ పార్టీలు పరిమితమైన సీట్లపైనే దృష్టి పెట్టనున్నారు.

పోలీసు విభాగం ఇక బలోపేతం

18 వేల పోస్టుల నియామకం - కొత్త కమిషనరేట్లకు ప్రాధాన్యం
సమస్యల నుంచి గట్టెక్కనున్న తెలంగాణ పోలీస్‌శాఖ

హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త: తెలంగాణ పోలీసు విభాగం మరింత బలోపేతం కానుంది. కొత్తగా అనేక జిల్లాలు, నూతన కమిషనరేట్ల ఏర్పాటు తరువాత సిబ్బంది కొరతతో సతమతమవుతున్న టి.పోలీసు విభాగానికి కొత్తగా 18290 పోస్టులను సర్కారు మంజూరు చేయడం పెద్ద ఊరటగా చెప్పాలి. కొత్త భర్తీల్లో తెలంగాణ ప్రత్యేక పోలీసు విభాగంతో పాటు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్లకు అధిక ప్రాధాన్యం లభించనుంది. ఇదే సమయంలో సాయుధ బలగం, తెలంగాణ ప్రత్యేక పోలీసు విభాగాలు కూడా బలోపేతం కానున్నాయి.

ఉమ్మడి ఎపి నుంచి విడిపోయిన తరువాత అత్తెసరు సిబ్బందితో నెట్టుకొస్తున్న తెలంగాణ పోలీసు శాఖ మరో ఏడాది లేదా రెండేళ్ల వ్యవధిలో పూర్తి స్థాయిలో బలిష్ట ం కానుంది. ప్రస్తుతం 50 వేల పోలీసు సిబ్బందితో పాటు మరో 15 వేల మంది హోం గార్డులతో వున్న తెలంగాణ పోలీసు శాఖలో ఏటా పది శాతానికి పైగా ఉద్యో గులు పదవీ విరమణ చేస్తున్నారు. అయితే వీరి స్థానాల్లో కొత్తవారి ఎంపిక జరగడంలేదు. ఈ నేపథ్యంలోనే చాలా పోలీసు విభాగాల్లో ఖాళీల సంఖ్య భారీగా పెరిగి పోతోంది. ఉదాహరణకు దేశంలలోనే అతిపెద్ద పోలీసు కమిషనరేట్‌లో ఒకటైన హైదరాబాద్‌లో ఈ సమస్య ఎక్కువగా వుండడం గమనార్హం. ఈ విభాగంలో మొత్తంపోస్టులు 13వేల పైచిలుకు వుండగా దాదాపు మూడున్నర వేల పోస్టులు ఖాళీగా వుండడంతో అనేక చోట్ల సిబ్బందిని తక్కువగా నియమిస్తున్నారు. ఇదే సమయంలో కీలకమైన ట్రాఫిక్ విభాగంలో హోంగార్డులతో నెట్టుకు వస్తున్నారు. ఇదే సమస్య సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల లోనూ వుంది. హైదరాబాద్‌తో పాటు పూర్వపు సైబరాబాద్ కమిషనరేట్ల పరిధుల్లో మొత్తం జనాభా కోటిన్నర వరకు వుండగా ప్రతిరోజు 50 లక్షల మంది వరకు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ లెక్కన ఇక్కడ 50 వేల మంది పోలీసులు వుండాల్సి వుంది. కానీ హైదరాబాద్, పూర్వపు సైబరాబాద్‌లో అంతా కలిపి 20 వేల మంది పోలీసులు కూడా లేకపోవడం విశేషం. ఇక పూర్వపు సైబరాబాద్ సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లుగా విడిపోయి మరిన్ని ప్రాంతాలు అందులో విలీనం అయిన తరువాత కష్టాలు మరింతగా పెరిగాయని చెప్పాలి. దీనికితోడు ఇటీవల కాలంలో పట్టణ ప్రాంతాలు పెరిగిపోవడం ఇదే సమయంలో ఇతర రాష్ట్రాలు, విదేశాలకు చెందిన నేరగాళ్ల ముఠాలు తెలంగాణలో తిష్ట వేస్తూ స్నాచింగ్‌లు, దారి దోపిడీలకు, మోసాల నుంచి మాదకద్రవ్యాల నేరాల వరకు పాల్పడుతుండడం పోలీసులకు కొత్త ఇబ్బందులు తెచ్చిపెట్టాయి. ఈ సమస్యల నుంచి గట్టేందుకు పోలీసులు అనేక పద్దతులు అవలంభిస్తున్నా సిబ్బంది కొరత పెద్ద ఇబ్బందిగా మారింది. ఈ క్రమంలోనే కొత్త సిబ్బంది భర్తీకి సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే మొదల తొమ్మిదివేల పైచిలుకు కానిస్టేబుళ్ల భర్తీ జరిగింది. వీరంతా ప్రస్తుతం శిక్షణలో వున్నారు. వచ్చే మార్చి నాటికి వీరంతా ఉద్యో గాల్లో చేరతారు. వీరి చేరిక వల్ల హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లతో పాటు అన్ని జిల్లాలు, నూతన కమిషనరేట్లలో సిబ్బంది కొరత కొంత మేర తీర నుంది. ఇదే సమయంలో ఎస్ఐ పోస్టుల ఫలితాలు ఇంకా వెలువడలేదు. ఈ ఫలితాలు విడుదల అయితే మరికొందరు పోలీసు శాఖలో చేరుతారు. ఇదే సమయంలో ఖాళీగా వున్న పోస్టులకు తోడుగా కొత్త పోస్టుల మంజూరుకు సర్కారు మరోమారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గత నెలలో జారీ అయిన ఈ ఆ దేశాల ప్రకారం 18290 నూతన పోస్టులు పోలీసు శాఖకు మంజూరయ్యాయి. ఇందులో 9629 పోస్టులు సివిల్ విభాగంలోనూ, 5738 పోస్టులు సాయుధ పోలీసు విభాగం లోనూ, 2075 పోస్టులు తెలంగాణ ప్రత్యేక పోలీసు విభాగం లోనూ, 143 పోస్టులు పోలీసు కమ్యూనికేషన్స్ విభాగంలోనూ, 599 పోస్టులు మినిస్టీరియల్ వి భాగంలోనూ భర్తీ కా నున్నాయి. ఇదే సమయంలో డిజిపి కార్యాలయంలో కొత్తగా 29 మినిస్టీరియల్ పోస్టులను మంజూరు చేశారు. ఈ పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రక్రియ మరో నెల రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ భర్తీ ప్రక్రియను వేగంగా చేపట్టాలని పోలీసు శాఖ నిర్ణయించింది. పోలీసు భర్తీలో ఇటీవల తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని అన్ని పోస్టుల రిక్రూట్మెంట్‌లో ముందుగానే న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా చూడాలని పోలీసు ఉన్నతాధికారులు నిర్ణయించారు. నూతన పోస్టులకు సంబం ధించిన నియామకాలు ఆరు నెలల వ్యవధిలో పూర్తయ్యే వీలుంది. ఆ తరువాత మరో ఏడాదిలో వీరంతా విధుల్లో చేరనున్నారు.

కొత్త భర్తీల్లో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండలకు ప్రాధాన్యత

ఇదిలావుండగా కొత్త పోస్టుల భర్తీలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సర్కారు నిర్ణయించింది. ఈ మూడు కమిషనరేట్లలో నేరాల సంఖ్య ఎక్కువగా వుండడంతో సర్కారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కొత్త పోస్టుల్లో 30 శాతం నుంచి 35 శాతం వరకు ఈ మూడు క మిషనరేట్లకు కేటాయించనున్నట్లు తెలిసింది. ఈ లెక్కన మొత్తం 18 వేల పైచిలుకు పోస్టుల్లో ఏడు వేల పోస్టుల వరకు ఈ మూడు కమిషనరేట్లకు కేటాయించే వీలుం ది. ఇదే సమయంలో తెలంగాణ ప్రత్యేక పోలీసు బలగం, సాయుధ బలగం కూడా మరింత బలోపేతం కానుంది. ఈ రెండు విభాగాల్లో ఎపికి చెందిన వారు ఎక్కువ గా వున్నారు. ఇందులో చాలా మంది ఇప్పటికే తమ సొంత రాష్ట్రానికి వెళ్లిపోగా మరికొందరు సర్కారు ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నారు. ఎపికి చెందిన వారిని వె ంటనే రిలీవ్ చేసే సమస్యలు ఎదురయ్యే వీలుండడంతో కొత్త పోస్టుల భర్తీ తరువాత వీరిని సొంత రాష్ట్రానికి పంపాలని సర్కారు నిర్ణయంగా తెలుస్తోంది.

సంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో
బంజారాల తీజ్ ఉత్సవాలు



ఆదివారం హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ప్రసంగిస్తున్న వ్యవస్థాపక అధ్యక్షుడు భుక్యా సంజీవ్‌నాయక్. చిత్రంలో సంస్థ అధ్యక్షుడు అంగోత్ రాంబాబు నాయక్, తదితరులు

కవాడిగూడ, ఆగస్టు 13 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ బతుకమ్మ ఘాట్ వద్ద బంజారాలు సంప్రదాయ తీజ్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. పెళ్ళికాని బంజారా యువతులు తొమ్మిదిరోజుల పాటు నిష్ఠతో తమ కులదైవమైన జగదాంబ మాత(మేరమ్మ)కు, సేవాలాల్ మహరాజ్‌కు భక్తితో పూజలు నిర్వహించిన తీజ్‌లతో భారీ ర్యాలీగా ట్యాంక్‌బండ్ బతుకమ్మ ఘాట్‌కు పెద్దఎత్తున తరలి వచ్చారు. డప్పువాయిద్యాలు, సంప్రదాయ నృత్యాలతో ర్యాలీ సాగింది. బంజారా యువతులు తీజ్‌లను తలపై పెట్టుకొని ఆనందోత్సాహాలతో నృత్యాలు చేశారు. తర్వాత తీజ్‌లను సామూహికంగా హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేశారు. అనంతరం జరిగిన సభాకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సేవాలాల్‌సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భుక్యా సంజీవ్‌నాయక్, గ్రేటర్ అధ్యక్షుడు అంగోత్ రాంబాబు నాయక్‌లు మాట్లాడుతూ సంవత్సరంలో ఒక్కసారి బంజారాలంతా నిర్వహించుకొనే అతి పెద్ద పండగ తీజ్ ఉత్సవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ట్యాంక్‌బండ్ వద్ద బతుకమ్మ సంబరాలను అధికారికంగా నిర్వహిస్తుందని, అదే విధంగా తమ తీజ్ ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. తీజ్ పండుగను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ పండుగగా గుర్తించాలని వారు కోరారు. దేశవ్యాప్తంగా తీజ్ ఉత్సవాలను ఒకేసారి నిర్వహించుకోవాలని సేవాలాల్‌సేన ఇచ్చిన పిలుపుమేరకు బంజారా యువతులంతా ఉత్సవాలలో పెద్దఎత్తున పాల్గొనడం శుభపరిణామమన్నారు. అడిషనల్ రిటైర్డ్ డిజి డి.టి.నాయక్, తెలంగాణ గ్రూప్-1 అధికారుల సంఘం నాయకులు హనుమాన్‌నాయక్, సురేష్‌నాయక్, కళ్యాణ్, ప్రకాష్‌రాథోడ్, ప్రేమ, సుమన్, శ్యామ్‌నాయక్ తదితరులతో పాటు బంజారా యువతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో
70 మీటర్ల జాతీయజెండాతో తిరంగా యాత్ర

చైనా వస్తువులు వద్దు... దేశీయవస్తువులు ముద్దంటూ నినాదాలు- వందల సంఖ్యలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు

రామచంద్రాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త: భారత స్వాతంత్ర్య దినోత్స వాన్ని పురస్కరించుకుని టెంపుల్ ఆఫ్ ఆర్ట్స్, భారత్ వికాస్ పరిషత్‌లు సంయుక్తంగా ఆదివారం బిహెచ్ఇఎల్‌లో తిరంగ యాత్రను నిర్వహించారు. 70 మీటర్ల పోడవు గల జాతీయ జెండాను విద్యార్థినీ, విద్యార్థులు చేతబూని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. టెంపుల్ ఆఫ్ ఆర్ట్స్ ఫౌండర్ దాసుగారి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ సభ్యులతో పాటు వందల సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో భారత్ వికాస్ పరిషత్ ఉపాధ్యక్షుడు వీరప్రతాప్ మాట్లాడుతూ శాంతి సామరస్యానికి ప్రతికగా నిలిచే భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతున్న చైనా వస్తువులను దేశ ప్రజలందరూ బహిష్కరించారు. శత్రుదేశమైన పాకిస్తాన్‌కు పూర్తి సహాయ, సహకారాలు అందించడమే కాకుండా, భారతదేశంలోని భూబాగంలోకి చొచ్చుకుని వస్తున్న చైనా వస్తువులను బహిష్కరించి మన సైనికులకు అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. టెంపుల్ ఆఫ్ ఆర్ట్స్ ఫౌండర్ డి.సతీష్‌గౌడ్ మాట్లాడుతూ దేశప్రజలందరూ సమైఖ్యంగా ఉండి చైనా వస్తువుల వాడకాన్ని పూర్తిగా నిషేదించి గట్టిగా బుద్ధి చెప్పాల్సిన సమయం అసన్నమైందన్నారు. దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతీ భారతీయుడు చైనా నుంచి దిగుమతి అవుతున్న వస్తువులను వాడనని ప్రతిజ్ఞ చేసి చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపాలన్నారు. భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సైనిక నిధికి ప్రతీ ఒక్కరూ తమవంతు సహకారాన్ని అందించి యుద్ద సమయంలో అవసరమయ్యే సామాగ్రి కొనుగోలులో బాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.



భెల్‌లో నిర్వహించిన తిరంగా యాత్ర ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు

ఈ సందర్భంగా భెల్ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ చైనా వస్తువులు వద్దు, దేశీయ వస్తువులే ముద్దు అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ సభ్యులు మూర్తి, రాజ్‌కుమార్, నరేంద్రప్రసాద్, టెంపుల్ ఆఫ్‌ఆర్ట్స్ డైరెక్టర్ సుమతి, అడ్మినిస్ట్రేటివ్ అఫీసర్ స్రవంతి, కోచ్‌లు రమేశ్, మదుయాదవ్, హేమంత్, నజీర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రద్దయిన నోట్ల చలామణి ముఠా అరెస్టు

టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ఇద్దరు నిందితులు....41 లక్షల పాత నోట్ల పట్టివేత



టాస్క్‌ఫోర్స్‌కు రద్దయిన నోట్లతో చిక్కిన ఇద్దరు నిందితులు.

హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త: వెయ్యి, 500 రూపాయల నోట్లను కేంద్రం రద్దుచేసి పది నెలలు కావస్తున్నా ఈ నోట్ల మార్పిడి ముఠాల ఆగడాలు మాత్రం హైదరాబాద్‌లో ఇంకా కొనసాగుతూనే వున్నాయి. గడచిన కొన్ని నెలలుగా అనేక ముఠాలను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు తాజాగా మరో ముఠాను కటకటా ల్లో నెట్టారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 41 లక్షల రూపాయల వెయ్యి, 500 రూపాయల రద్దయిన నోట్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ చీఫ్ లింబా రెడ్డి దీనికి సంబంధించిన వివరాలను ఆదివారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని బంజారాహిల్స్‌లో గల ఇందిరానగర్‌కు చెందిన పర్చా కిరణ్‌కుమార్ (33), శేలిలింగంపల్లికి చెందిన రాపోలు ప్రవీణ్ రాజ్ (46)లు రియల్టర్లు. గతంలో ఇద్దరు వేరు వేరుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారు. ఇదే సమయంలో ఇద్దరు స్నేహితులుగా మారారు. ఏడాది క్రితం వరకు రియల్ ఎస్టేట్ రంగంలో ఇద్దరు ఓ వెలుగు వెలిగారు. అయితే ఇదే సమయంలో తాము చేసిన పనులకు చాలా మంది వ్యాపారులు పాతనోట్లను ఇవ్వడంతో ఇద్దరు వాటిని సకాలంలో మార్చుకోలేక పోయారు. ఈ క్రమంలో కిరణ్‌కుమార్ వద్ద 36 లక్షల రూపాయల పాతనోట్లు, ప్రవీణ్ రాజ్ వద్ద ఐదు లక్షల రూపాయల పాతనోట్లు మిగిలి పోయాయి. వీటిని మార్పిడి చేసేందుకు పది నెలలుగా వీరిద్దరు అనేక రకాలుగా ప్రయత్నాలు చేసినా ప్రయోజనం కలు గలేదు. దీంతో ఇద్దరు కలిసి తమ వద్ద వున్న 41 లక్షల రూపాయల పాతనోట్లను మార్పిడి చేసేందుకు ఒక ఏజెంట్‌ను కలిశారు. ప్రవీణ్ రాజ్‌కు తెలిసిన వ్యక్తితో ఈ బేరం కుదిరింది. 40 శాతం కమీషన్‌పై నోట్ల మార్పిడికి ఈ ఏజెంట్ అంగీకరించడంతో కిరణ్ కుమార్, ప్రవీణ్ రాజ్‌లు కలిసి తమ వద్ద వున్న 41 లక్షల రూపాయల ను ఆదివారం మధ్యాహ్నం నాంపల్లిలోని సుజాత పాఠశాల వద్దకు వచ్చారు. అక్కడ తమను కలిసేందుకు వచ్చే ఏజెంట్ కోసం ఎదురు చూస్తుండగా దీనిపై సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి ఇద్దరిని అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 41 లక్షల రూపాయల రద్దయిన నోట్లతో పాటు ఒక ద్విచక్ర వాహనాన్ని రెండు సెల్‌ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి విచారణ కోసం అబిడ్స్ పోలీసులకు అప్పగించారు.

అరకొరగానే అంగన్‌వాడీల తరలింపు...

వాటితోనే సరిపెడుతున్న అధికారులు
చేతులు దులుపుకునే పనిలో యంత్రాంగం
పాఠశాలల ప్రారంభంతోనే తరలింపునకు ముగింపు
ప్రస్తుతం వాటిపై దృష్టి కేంద్రీకరించని అధికారగణం

హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త: తెలంగాణలో అంగన్‌వాడీల తరలింపు అరకొరకే పరిమితమైంది. ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు గదులతో పాటు సరైన రీతిలో మౌలిక వసతులు లేకపోవడంతో అధికారులు సైతం అంగన్‌వాడీల తరలింపు ప్రక్రియను అంతటితో నే ముగించారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పున:ప్రారంభం వరకు పూర్తిస్థాయిలో కసరత్తు చేసిన పాఠశాల విద్యాశాఖ ఆ తర్వాత దాన్ని విస్మరించింది. ప్రస్తుతం ఆ దిశగా దృష్టి సారించేందుకు కూడా అధికారులు చొరవ చూపడం లేదు. దీంతో అంగన్‌వాడీల తరలింపు ప్రక్రియ పాఠశాల విద్యాశాఖ అధికారులు ముగింపు పలికారు. వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న ప్రభుత్వం సైతం దీనిపై పెద్దగా స్పందించడంలేదు. దీంతో అంగన్‌వాడీ లను తరలించాలనే యోచనపట్ల సర్కార్ సైతం మిన్నకుండిపోతుంది. రాష్ట్రంలో కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ పథకాన్ని అమలుచేసేందుకు అంగన్ వాడీలను ప్రభుత్వ పాఠశాలల ఆవరణలోకి తరలించాలని ప్రభుత్వం భావించింది. కానీ ఆ మేరకు పాఠశాలల్లో సౌకర్యాలు లేకపోవనే ఉద్ధేశ్యంతో అధికారులు చేసేదేమిలేక తరలింపు ప్రక్రియ ముందుకు సాగలేదు.

నేపథ్యమిది

రాష్ట్రంలోని అంగన్‌వాడీల వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకోసం వాటి పనితీరును మెరుగుపర్చేందుకు అవసరమైన చర్యలకు శ్రీకారం చుట్టింది. ప్రధానంగా అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటిలో నర్సరీ విద్య ను కొనసాగించాలన్నది ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు భావించారు. ఆ మేరకు ప్రభుత్వం విద్యాశాఖకు ఆదేశాలు కూడా జారీ చేసింది. ఇందులో భాగంగానే అంగన్‌వాడీ కేంద్రాలను సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల భవనాల్లోకి తరలించాలని ఆదేశించింది. పాఠశాలలు పున: ప్రారంభమయ్యే నాటికి వీలైనన్ని అంగన్‌వాడీలను తరలించేందుకు చర్యలు తీసుకోవానలి పాఠశాల విద్యాశాఖ అధికారులకు సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఇందుకనుగుణంగానే సదరు అధికార యంత్రాంగం కసరత్తు చేసింది. ఈ కసరత్తు పెద్దగా ఫలితాలు ఇవ్వకపోవడంతో పరిస్థితి ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. దీంతో పాఠశాలలు రెండు నెలల కావస్తున్నా.... తరలింపు ప్రక్రియలో పెద్దగా పురోగతి లేదు. పైగా పాఠశాలల పున: ప్రారంభం తర్వాత అధికార యంత్రాంగం తరలింపు విషయాన్ని పూర్తిగా విస్మరించింది. అంగన్‌వాడీ కేంద్రాలను తరలించాలని ప్రభుత్వం నుంచి పెరుగుతున్న ఒత్తిడికి అనుగుణంగా పాఠశాలల్లో పరిస్థితులు లేకపోవడంతో అధికారులు తలలు పట్టుకున్నారు. తరలింపు విషయంలో ప్రభుత్వం సాధ్యాసాధ్యాలను అంచనా వేయకం ద ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం అమలు చేయలేక అధికారులు నానా ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం అనాలోచితంగా తీసుకున్న ఈ నిర్ణయంతో అధికారులను తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురిచేసింది. కేజీ టు పీజీ విద్యలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీను తరలించాలని నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే అంగన్‌వాడీలను ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి తరలించాలని నిర్ణయించింది. అనేక ప్రాంతాల్లో వీటికి సొంతంగా భవ నాలు లేకపోవడంతో చిన్న చిన్న గదులు, గుడిసెలు, పెంకుటిల్లు, కమిటీ హాళ్లల్లో నిర్వహిస్తున్నారు. దీంతో వీటిని ప్రాథమిక పాఠశాలల ఆవరణలోకి తరలిస్తే పిల్లలకు మంచి వాతావరణం కలగడంతో పాటు కేజీ స్థాయి విద్యను కూడా అందించవచ్చనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీని సాధ్యాసాధ్యాలపై ఎలాంటి చర్చలు చేయకపోవడంతో అమలు ప్రక్రియ తలకిందులా మారింది.

పరిస్థితులిలా

రాష్ట్రంలో మొత్తం 35,750 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఇందులో 31.711 కేంద్రాలు ప్రధానమైనవి కాగా మిగిలిన 3,989 కేంద్రాలు మినీ అంగన్‌వాడీలుగా కొనసాగుతున్నాయి. ఇందులో మూడు నుంచి ఆరేళ్ల వయస్సు కలిగిన పిల్లలు చదువు నేర్చుకుంటున్నారు. పిల్లలకు పోషకాహారం అందించడంతో పాటు చదువును కూడా నేర్పుతున్నారు. 6.54 లక్షల మంది పిల్లలు ఈ కేంద్రాల్లో చదువును నేర్చుకుంటున్నారు. రాష్ట్రంలో 18,162 ప్రాథ మిక పాఠశాలులున్నాయి. వాటిలో 1 నుంచి 5 తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు 19,72,684 మంది విద్యార్థులున్నారు. రాష్ట్రంలోని అనేక పాఠశాలల్లో 5 కంటే ఎక్కువ తరగతి గదులున్న పాఠశాలలు చాలా అరుదు గానే ఉన్నాయనేది అధికారుల అంచనా. ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు సరిపడ గదుల కంటే ఎక్కువగా ఉంటేనే అంగన్‌వాడీలను తరలించే అవకాశముంటుంది. ఈ నేపథ్యంలో పాఠశాలల ఆవరణలోకి అంగన్‌వా డీలను తరలించేందుకు 5 కంటే ఎక్కువ తరగతి గదులున్న పాఠశాలలను గుర్తించే పనిలో విద్యాశాఖ పడింది. కొన్నింటిలో 5వ తరగతి గదులు లేకపోయినా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది. దీంతో ఆయా పాఠశాలల్లోకి అ ంగన్‌వాడీలను తరలించవచ్చనే విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. ఐదు వేల పాఠశాలల్లో తరగతి గదులే సరిపడ లేకపోవడం వాటిలోకి అంగన్‌వాడీ కేంద్రాలను తరలించలేని పరిస్థితి నెలకొంది. మరో 991 గ్రామాల్లో ప్రాథ మిక పాఠశాలలు లేని గ్రామాలున్నాయి. ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీలను ఎక్కడికి తరలించాలనేది ప్రశ్నార్థకరంగా మారింది. 2,720 పాఠశాలల పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలే లేవు. ఇప్పటికే 1,797 ప్రాంతాల్లోని అంగన్ వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలల పరిధిలోకి తరిలించారు. వీటితో పాటు మరో 672 కేంద్రాలను ఇటీవలనే తరలించారు. మొత్తం అంగన్‌వాడీల తరలింపు 50 శాతానికి చేరుకోలేని పరిస్థితి నెలకొంటుందని అధికారులు అ ంచనాకు వచ్చినట్లు సమాచారం. దీంతో అంగన్‌వాడీ తరలింపుపై పాఠశాల విద్యాశాఖ అధికారులు తర్జన భర్జన పడ్డారు. అంగన్‌వాడీ కేంద్రాల తరలింపు ప్రక్రియలో అధికారులు యత్నాలు ఫలించకపోవడం కొసమెరుపు.

టీచర్ల నియామకాల్లో గందరగోళం

సరికొత్త వివాదానికి తెరలేపిన సర్కార్- పాత, కొత్త జిల్లాల్లో ప్రాతిపదికపై సందిగ్ధత
వివాదాలతో ప్రత్యామ్నాయాలపై దృష్టి - అధికారుల నిర్లక్ష్యం కారణంగానే...
ఇప్పటి వరకు స్పందించని సర్కార్ - నోటిఫికేషన్ జారీ సమయంలో
ఆటంకాల నివారణకు చర్యలు - ప్రభుత్వ నిర్ణయంపై నిరుద్యోగుల ఉత్కంఠ

హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త: తెలంగాణలో ఉపాధ్యాయ టీచర్ల పోస్టుల భర్తీ విషయంలో సరికొత్త వివాదం తెరపైకి వచ్చింది. రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు నేపథ్యంలో ఉపాధ్యాయుల ఖాళీల భర్తీలను కొత్త జిల్లాల ప్రకారం నియ మించాలా లేక పాత జిల్లాల ప్రకారమే నియమించాలనే దానిపై అధికారుల్లో సందిగ్ధత నెలకొంది. కొత్త జిల్లాల ప్రకారమయితే ఎలాంటి వివాదాలు చెలరేగుతాయి, పాత జిల్లాల ప్రకారం ఎలాంటి సమస్యలు తలెత్తే అవకావముందనే దానిపై ఇటు ప్రభుత్వ ంతో పాటు అటు విద్యాశాఖ అధికారులకు తర్జనభర్జన పడుతున్నారు. దీనిపై ఇప్పటి వరకు ప్రభుత్వానికి ఒక స్పష్టత లేకపోవడంతో ఉపాధ్యాయ ఖాళీల భర్తీ మరింత ఆసల్యమయ్యే అవకాశాలు స్పస్టంగా కనిపిస్తున్నాయి. ఉపా ధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు వెలువడిన తర్వాత వార ం రోజుల్లోనే ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ప్రకటించారు. కానీ టెట్ నిర్వహణ కు ముందు ఈ ప్రకటన చేసినా... పరీక్షల నిర్వహణను పూర్తి చేసిన అధికారులు ఫలితాలను కూడా విడుదల చేశారు. ఇప్పటి వరకు ఉపాధ్యాయుల నియామకాలపై స్పందించని సర్కార్ నేడు పోస్టుల భర్తీకి సరికొత్త వివాదాల ను తెరపైకి వచ్చింది. ఈ సమస్యలపై ముందుగానే స్పందించి ఇప్పటి వరకు ఒక స్పష్టతకు రావాల్సిన విద్యాశాఖ ఆ మేరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. టెట్ ఫలితాలు విడుదలై నేటికీ సరిగ్గా వారం రోజులైంది. ఇప్పటి వర కు నోటిఫికేషన్ విడుదల చేయని ప్రభుత్వం అందుకు అవసరమైన కసరత్తును కూడా పూర్తి చేయకపోవడం విచారకరం. కొత్త జిల్లాల ప్రకారమా లేక పాత జిల్లాల ప్రకారమా దానిపై అధికారుల్లో అయోమయంలో ఉన్నారు. రెం డు రోజుల కిందట వరంగల్ పర్యటనకు వెళ్ళిన కడియం శ్రీహరిని పలువురు నిరుద్యోగులు కలిసి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గురించి అడిగినట్లు తెలుస్తోంది. దీనికి స్పందించిన మంత్రి దీనిపై సమాలోచనలు జరుపుతున్నామ ని చెప్పినట్లు సమాచారం. నియామకాలను కొత్త జిల్లాల ప్రకారం చేపడితే కొన్ని జిల్లాల్లో ఒక స్కూలు అసిస్టెంట్ పోస్టు కూడా లేదని అధికారులు లెక్కలు తేల్చారు. పోస్టులు లేకుండా నోటిఫికేషన్‌ను విడుదల చేస్తే నిరుద్యోగుల నుంచి వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశముందని అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఇక పాత జిల్లాల ప్రకారం చేపడితే న్యాయ, సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశముంది. దీంతో ఏం చేయాలో తెలియక అధికారులు తల లు పట్టుకుంటున్నారు. ప్రభుత్వానికి సైతం ఈ వ్యవహారం తలనొప్పిగా మారింది. రాష్ట్రంలో మొత్తం 8,972 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో 900 పోస్టులు ఉర్దూ మీడియం కాగా మిగిలిన పోస్టులన్ని తెలుగు మీడియానికి చెందినవే. ఇందులో 4,779 పోస్టులు సెకండరీ గ్రేడ్ టీచర్స్(ఎస్‌జీటీ), 1,754 స్కూల్ అసిస్టెంట్లు, 374 పీఈటీలు కాగా మిగిలిన ఇతర పోస్టులున్నాయి. కొత్త జిల్లాల ప్రకారమయితే కొన్ని జిల్లాల్లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులే లేవని అధికారులు తేల్చారు. ఇదే ప్రకారం నోటిఫికేషన్‌ను విడుదల చేస్తే సమస్యలు ఏర్పడతాయనే ఉద్ధేశ్యంతో జిల్లాల వారీ వివరాలను విద్యాశాఖ గోప్యంగా ఉంచుతుంది. ఈ వివరాలు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటుంది. పాత జిల్లాల ప్రకారం నియమితులైన టీచర్లు జి ల్లా కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రాలకు సమీపంలోని పాఠశాలల్లో పనిచేస్తున్నారు. జిల్లాల విభజన తర్వాత స్థానికత ఆధారంగా వారికి శాశ్వత కేటాయింపులు జరపలేదు. దీంతో కొత్త జిల్లాల స్థానికత కలిగిన టీచర్లు, పాత జి ల్లా కేం ద్రాలతో పాటు వాటికి సమీపంలో పనిచేసే ఉపాధ్యాయులు ఖాళీలు లేవనే సాకును చూపి అక్కడే కొనసాగే అవకాశముంది. కొత్తగా నియమించిన వారికి అక్కడికి పంపితే ఖాళీల లేకపోవడం వల్ల తాము తీవ్రంగా నష్టపో వాల్సి వస్తుందని నిరుద్యోగులు ఆందోళనలు చేపట్టే అవకాశ ముందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో పోస్టులు లేని జిల్లాలను పరిశీలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై కూడా విద్యాశాఖ దృష్టిని కేంద్రికరించింది. ప్రధానంగా ఆయా జిల్లాల్లో గతంలో హేతుబద్ధీకరణతో మూసివేసిన పాఠశాలలు, జిల్లా విద్యాశాఖాధికారుల పరిధిలోకి తెచ్చిన పోస్టులలో వీరిని నియమిస్తే ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావనే అభిప్రాయా లను విద్యాశాఖ వ్య క్తం చేస్తుంది. అంతిమంగా ఇటు ప్రభుత్వంతో పాటు అటు విద్యాశాఖ ఎలాంటి నిర్ణయాన్ని తీసుకుంటుందనే దానిపై నిరుద్యోగుల్లో ఉత్కంఠ నెలకొంది.

భిన్న వాదనలు వినిపించిన కమిటీ...

ఉపాధ్యాయ నియామకాల నంబంధనలకు రూపకల్పనకు సంబంధించి ప్రభుత్వం గతంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. సీనియర్ విద్యాశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన ఈ కమిటీలోని సభ్యులు భిన్న వాదనలను వినిపిం చారు. దీంతో ప్రభుత్వం సైతం దీనిపై ఒక స్పష్టతకు రాలేకపోతుంది. కొత్త జిల్లాల ప్రకారం నియామకాలు చేపట్టి ఆయా జిల్లాల విద్యాశాఖాధికాలచే నియామక పత్రాలను అందించాలని కమిటీలోని కొందరు అభిప్రాయపడ్డారు. పాత జిల్లాల ప్రకారమే చేపట్టాలంటూ మరికొందరు తెలిపారు. పాత జిల్లాల ప్రకారం నియామకాలు చేపడితే న్యాయ, సాంకేతిక సమస్యలు ఏర్పడే అవకాశముందని జీఏడీ వర్గాలు పేర్కొంటున్నాయి. పాత జిల్లాల ప్రకారం ని యామకాలు చేపట్టి కొత్త వారికి అర్డర్ టు సర్వ్ ప్రకారం పోస్టులు కేటాయించాలని మరి కొందరు అభిప్రాయపడ్డారు. దీన్ని జీఏడీ తిరస్కరించినట్లు సమాచారం. రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించి గజిట్ నోటిఫి కే విడుదల నేపథ్యంలో కొత్త జిల్లాల ప్రకారమే నియామకాలు చేపట్టాలని సూచించినట్లు సమాచారం. లేకపోతే న్యాయ, సాంకేతిక పరమైన సమస్యలు తలెత్తుతాయని జీఏడీ వివరించింది. దీంతో ప్రభుత్వం ఏం చేయాలనే దాని పై తీవ్రస్థాయిలో తర్జనభర్జనకు గురవుతుండడం విశేషం.

నేటి నుండి హాజ్ యాత్ర ప్రారంభం

హైదరాబాద్, ఆగష్టు 13, ప్రభాతవార్త : హాజ్‌కు వెళ్లే యాత్రీకుల తొలి బృందం సోమవారం తెల్లవారుజామున బయలు దేరు తోంది. మొదటి ఫ్లైట్ హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి తెల్లవారుజామున 2గం.ల50 నిముషాలకు బయలు దేరుతోంది. ఇందుకు సంబంధించి తెలంగాణ హాజ్ కమిటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉప ముఖ్య మంత్రి మహమూద్ అలీ హాజ్ యాత్రీకుల తొలి బస్సుకు హాజ్ హౌస్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అదేవిధంగా తొలిఫ్లైట్‌ను కూడా జెండాఊపి ప్రారంభించనున్నారు. మొదటి ఫ్లైట్ లో వెళ్లే హాజ్ యాత్రీకులు శనివారం నాంపల్లిలోని హాజ్ హౌజ్‌లో ఏర్పాటు చేసిన హాజ్ క్యాంప్‌కు చేరుకున్నారు. వారికి అధికారులు అన్ని రకాల జాగ్రత్త చర్యలు, యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వెల్లడించారు. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సయ్యద్ ఒమర్ జలీల్, తెలంగాణ హాజ్ కమిటి స్పెషల్ ఆఫీసర్ ఎస్.ఎ.షుకూర్ హాజ్ యాత్ర ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. 14 ప్రత్యేక విమానాల్లో హాజ్ యాత్రీకులు ఈ ఏడాది హాజ్‌కు వెళ్లనున్నారు. ఒక్కో విమానంలో 450 మంది యాత్రీకులు వెళ్ళ నున్నట్లు హాజ్‌కమిటి తెలిపింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలకు చెందిన హాజ్ యాత్రీకులు హైదరాబాద్ నుండి బయలు దేరుతున్నారు.

నవంబర్‌లో బిసి విద్యార్థి మహాగర్జన

తెలంగాణ బిసి సంక్షేమ సంఘం

హైదరాబాద్,ఆగస్టు 13 ప్రభాతవార్త : రాష్ట్రంలో బిసి విద్యార్థి ఉద్యమాన్ని కళాశాలనుంచి వర్శిటీ వరకు బలోపేతం చేస్తూ,రాష్ట్రస్థాయిలో వివిధ ఉద్యమ కార్యక్రమాల ద్వారా బిసి విద్యార్థుల డిమాండ్ల పరిష్కారం కోసం అలుపెరగని పోరా టాలు చేస్తామని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అద్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం బిసి భవన్‌లో జరిగిన బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యవర్గం సమావేశంలో మాట్లాడుతూ ర్యాంకులో నిమిత్తం లేకుండా ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ విద్యార్థుల తరహాలో బిసి విద్యార్థులకు పూర్తి ఫీజులపు ప్రభుత్వ భరిం చాలని,కార్పొరేట్ ఫీజుల దోపిడిని అరికట్టడానికి అసెంబ్లీలో ఫీజుల నియంత్రణ తీసుకరావాలన్నారు.ప్రైవేటు విద్యాసంస్థలో విద్యహక్కుచట్టం ప్రకారం బడుగు,బలహీన వర్గాల విద్యార్థు లకు 25శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం ఆగస్టు 30నుండి బిసి విద్యార్థిసంఘం సభ్యత్వ నమోదు, సెప్టెంబరు 12 నుండి విద్యార్థి సంఘం జిల్లా సదస్సు, అక్టోబరు 5నుంచి రాష్ట్రవ్యాప్తంగా చైతన్య యాత్రలు, నవంబర్ 16న నగరంలో లక్షలాదిమంది విద్యార్థులతో విద్యార్థి మహాగర్జన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

వార్త

నేరస్తులను శిక్షించడం ప్రధానం కాదు. నేరం చేయడానికి ఏ పరిస్థితులు పురికొల్పుతున్నాయో వాటిని తొలగించడం ముఖ్యం.
-ఆల్బర్ట్ కామూ


అవినీతి అంతమయ్యేదెప్పుడు?

అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగేకొద్దీ అభివృద్ధికి తూట్లుపడక తప్పదు. అభివృద్ధి ముందుకు నడుస్తుంటే అవినీతి వెనక్కు గుంజుతూ ఉంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అక్కడే అవినీతి కూడా ఏదోఒక రూపంలో ఉంటుంది. సంక్షేమకార్యక్రమాలు, ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధిపనులకు నిధులు వెచ్చించటంతో అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు. తెలుగు రాష్ట్రాల్లో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు, నీటి ప్రాజెక్టులు, గృహనిర్మాణాలు, సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో వేలాది కోట్లు వెచ్చించి చేపడుతున్నారు. అవినీతి కూడా అదేస్థాయిలో పెరిగిపోతున్నదనే ఆరోపణలు వెల్లువిరుస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో అయితే అవినీతి మరింత విజృంభించిపోతున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఏసిబి అధికారులు జరిపిన దాడులు ఒకటి రెండు కాదు, వందలాది కోట్లు సీజ్ చేస్తున్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అనేకమందిని అరెస్టులు చేస్తున్నారు. ఎన్ని చర్యలు చేపట్టినా, ఎందరి మీద కేసు పెట్టినా అవి నీతికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. అవినీతిని అడ్డుకునేందుకు ప్రజాధనాన్ని కాపాడేందుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. గత ఏడు దశాబ్దాలుగా ఎన్నో చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1962 జనవరి రెండున అవినీతి నిరోధక శాఖను ఏర్పాటుచేశారు (ఏసిబి). వేలాది మంది అధికారులను వల పన్ని పట్టుకున్నారు. మరెందరినో ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టినందుకు దాడులు చేసి అరెస్టులు కూడా చేశారు. జైళ్లకు పంపారు. రికవరీలు చేశారు. ఇలాంటి చర్యలు ఎన్నో తీసుకున్నారు, తీసుకుంటున్నారు. అవినీతిని సహించేది లేదని ఉక్కుపాదంతో అణిచివేస్తామని పాలకులు ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తున్నారు. 'ఈదురుగొట్టం వాడు ఊదుతూ ఉంటే వల్లార్చేవాడు వల్లార్చుకుంటూ పోయాడన్నట్లు' ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా ఎంత మంది అధికారులను నియమించినా మరెంత పకడ్బందీ చర్యలు తీసుకున్నా అవినీతి మాత్రం తగ్గడం లేదు. ఇందుగలడు అందులేడని సందేహం వలదు చక్రి అన్నట్లు అంతటా పాగామంటూ విస్తరించిపోతున్నది. అవినీతి అధికారులకు భయంభక్తి లేకుండా బరితెగించిపోతున్నారు. పాలకవర్గాలు చేరిందన్నా తప్పులేదు. అందుకు ముఖ్యకారణం కష్టపడకుండా తెల్లవారే సరికి లక్షాధికారులు కావాలనే దురాశ సమాజంలో పెరగడమే కావచ్చు. కీలక పదవులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు ప్రజాసేవ ముసుగులో వేలాదికి అధిపతులవుతున్న కొందరు రాజకీయనాయకులు, దళారులు ఈ దురాశకు అతీతులు కాకపోవడం వల్లనే దాని ప్రభావం సమాజంపై పడుతున్నది. వారి రాజకీయ అధికార ధాటికి సమర్థులైన అధికారులు సైతం నిస్సహాయంగా ఉండిపోతున్నారు. మూడోకంటికి తెలియకుండా జరుగుతున్న అవినీతిని పట్టుకోవడం కష్టమైనావాటిని కూడా వలపన్ని పట్టుకుంటున్నారు. కానీ బాహాటంగా నిర్లజ్జగా జరుగుతున్న అవినీతిని నియంత్రించలేకపోవడం దురదృష్టకరం. ఏశాఖలో ఏస్థాయిలో అవినీతిఉన్నదో ఏసిబి అధికారులకే కాదు ప్రజలకు కూడా తెలుసు. ఎలా అదుపు చేయాలో కూడా అధికారులకు తెలియంది కాదు. కానీ రాజకీయ జోక్యంతో వారిని స్వతంత్రంగా వ్యవహరించ నివ్వడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇది ఇప్పుడే కాదు ఎప్పటినుంచో జరుగుతున్న తతంగమిది. పశు వున్న కట్టేసినట్టున్న పోటుకు దూరంగా మేత వేస్తే ఎలాంటి ఉపయోగం ఉంటుందో వేరే చెప్పక్కర్లేదు. ఏసిబి విషయంలో అదే జరుగుతున్నదేమోననిపిస్తున్నది. ఏసిబిని నియంత్రించడంలో పెట్టినంత వ్యవహరించాలని పాలకులు కోరుకుంటున్నట్లు లేదేమోననిపిస్తున్నది. జరుగుతున్న సంఘటనలు అందుకు కొద్ది అద్దంపడుతున్నాయి. రాజకీయజోక్యం పెరిగే కొద్దీ ఏసిబి బలహీనపడుతున్నదన్న మాట వాస్తవం. రాజకీయ అండ ఉంటే తమను ఎవరు ఏమీ చేయలేరనే ధీమా రోజురోజుకు కొందరి అధికారుల్లో పెరిగిపోతున్నది. ఇందుకు జరుగుతున్న సంఘటనలు ఆంధ్రప్రదేశ్‌లో పాలకులు చేపడుతున్న చర్యలు అద్దంపడుతున్నాయి. ఎందుకోవిమోగాని ఏసిబి అధికారుల్లో కూడా నిరుత్సాహం ఆవరిస్తున్నది.

మరొకపక్క ఏసిబి అధికారులు చిరు ఉద్యోగులపై మాత్రమే తమ ప్రతాపం చూపుతున్నారని, పెద్ద తిమింగలాల జోలికి వెళ్లడం లేదనే విమర్శలు ఏనాటి నుంచో ఉన్నాయి. చట్టం ముందు అందరూ సమానులేనని నిబంధన ఏసిబిలో వర్తించడం లేదు. సాధారణ ఉద్యోగి విషయంలో మాత్రం తమకు అందిన సమాచారం మేరకు దాడులు చేయవచ్చు. ప్రత్యక్షంగా పట్టుకోవచ్చు. అరెస్టు చేయవచ్చు. ఉన్నతాధికారుల విషయంలో మాత్రం ఈ చట్టం వర్తించదు. ముందుగా ప్రభుత్వ అనుమతి పొందాలి. అనుమతి రాకపోతే ముందుకు అడుగు వేయడానికి ఉండదు. ఎంతో మంది ఉన్నతాధికారుల మీద విచారణ జరిపి స్పష్టమైన ఆధారాలతో నివేదికలు పంపినా అనుమతుల కోసం వేచిచూసి చివరకు కేసులు మూసేస్తున్నారు. గతంలో ఒకసారి రాష్ట్ర విజిలెన్స్ మాజీ కమిషనర్ రామచంద్రసమాల్ బయటపెట్టిన విషయాలు అందుకు అద్దంపడుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. ఏసిబి చట్టాన్ని అవసరం అనుకుంటే సవరించాలి. అందరికీ ఒకే విధంగా ఉండేలా దాన్ని రూపొందించాలి. ఎంత అభివృద్ధి చేసినా, మరెన్ని పథకాలు చేపట్టినా అవినీతిని అదుపు చేయకపోతే వృథాయే. ఈ నిజాన్ని పాలకులు ఎంత తొందరగా గుర్తిస్తే ప్రజలకు అంత మేలు జరుగుతుంది.

"దేశంలో అత్యంత సామాన్యులు సైతం అత్యున్నత స్థానానికి ఎదిగేందుకు అనువైన వాతావరణం కల్పించడానికి మహాత్మాగాంధీ, నెహ్రూలు చేసిన త్యాగాలను మరిచిపోవద్దు."

■ ఎంపి గులాంనబీ ఆజాద్



"అణ్వాయుధాలే ప్రపంచానికి అతిపెద్ద ముప్పుగా పరిణమించాయి. అణ్వాయుధాలు ఉన్న రష్యా, చైనా, పాకిస్తాన్ తదితర దేశాలు వాటిని వదిలించుకోవాలి."

■ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



ఆధార్‌పై అలముకున్న అనుమానాలు

ఈదర శ్రీనివాసరెడ్డి

ఆధార్, భారతదేశ సాంకేతిక, ఆవిష్కరణల చరిత్రలో మకుటాయమానంగా నిలిచే అతిపెద్ద డిజిటల్ (ఐడెంటిటి) గుర్తింపు కార్యక్రమం అనటంలో ఎటువంటి సందేహం లేదు. 2009లో 'ఆధార్'ను యుపిఏ ప్రభుత్వం ప్రారంభించినా దానికి నాంది ప్రస్తావన పలికింది మాత్రం 2003లో అప్పటి బిజెపి ప్రభుత్వం. మనదేశంలోని వయోజనుల్లో 99 శాతం అంటే సుమారు 113కోట్లమంది ఆధార్‌ను నేడు వివిధ అవసరాల కోసం ఉప యోగిస్తున్నారు. ఇంతమంది ఆధార్‌ను ఉపయోగిస్తున్నా 'ఆధార్'పై అంతకంతకు అనుమానాలు, సందేహాలురేగుతూనే ఉన్నాయి. అసలుఆధార్ తప్పనిసరిగా తీసుకోవాలా, అంతకుముందు జారీచేసిన ఎన్.పి.ఆర్ఉండగా మరలా ఆధార్ ఎందుకు? ఆధార్‌లో ఎటువంటివ్యక్తిగత సమాచారం పొందుపరిచారు? ఆ సమాచారానికి రక్షణ, గోప్యత ఎంతవరకు పాటించగలుగుతున్నారు. ఇలా ఎన్నోప్రశ్నలుఇవేవి కూడా ఆధార్ కార్యక్రమం మొదలు పెట్టినప్పుడు అప్పటి ప్రభుత్వా లు కాని అప్పటి ఆధార్‌ను సృష్టించిన సాంకేతిక నిపుణులు కాని ఆలోచించకపోవడం దురదృష్టం. మొన్నటిదాకా దీనికి సరైన చట్టబద్ధత కూడా లేకపోవడం ప్రభుత్వాల ఉదాసీనతకు తార్కాణం.



ప్రపంచ బ్యాంకు ప్రధాన ఆర్థిక విశ్లేషకు డు 'పాల్ రోమర్' తన నివేదికలో భారత్, చైనా వంటి ప్రధాన దేశాలు ఆధార్‌వంటి కార్యక్రమాన్ని విస్తృతంగా వినియోగించగలిగితే ప్రపంచ ఆర్థికవ్యవస్థ మరింత బలోపేతమవుతుందని విశ్లేషించారు. దేశ ప్రగతికి దోహదపడే ఇటువంటి గుర్తింపు కార్డులు జారీ చేసేటప్పుడు ఎన్నోజాగ్రత్తలు, భద్రతా ప్రమాణాలు, బహుళ ప్రయోజనాలు ఉండేటట్లు చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఎప్పుడైతే ఆధార్ ఒక్కొక్క ప్రభుత్వ పథకానికి అనుసంధానం చేస్తున్నారో, దీని మనుగడపైనే ఎన్నో ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాలు సైతం ఆధార్‌ను తిరస్కరించడం కూడా ఇందుకు తార్కాణం. ఇప్పటికే ఎటువంటి రక్షణ నియమాలు లేని పేలవమైన డేటాబేస్‌తో పనిచేసే ఆధార్ కార్డులకు నకిలీలు కుప్పలు తెప్పలుగా దొరుకుతుండటం కూడా దీనికి ప్రత్యక్ష నిదర్శనం. నిజానికి ఆధార్‌లో నిక్షిప్తమైన సమాచారం దాని గోప్యత వంటివాటిపై ఆధార్‌యాక్ట్‌లోని సెక్షన్3.3వివరంగా వివరిస్తుంది. కాని ఈ యాక్ట్ 2016లో అమల్లోకి వచ్చింది. కాని అప్పటికే 100కోట్ల పైచిలుకు ఆధార్‌కార్డులు ఎటువంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండా దానిలోని సమాచారం ప్రామాణికతను పరిశీలించకుండా విడుదలయ్యాయి. నకిలీ ఆధార్ పట్ల ఎటువంటి చర్యలు తీసుకోవాలో సెక్షన్ 3.3లో ఏ సమాధానం లేదు. ముఖ్యంగా ఆధార్ నమోదు కేంద్రాలను ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వడం వల్ల ఈ నకిలీల బెడద ఎక్కువగా ఉంది. ఒకవేళ వీళ్ల పట్టుబడినా వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోవాలోఎక్కడా పేర్కొనకపోవడంతో వీటికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి ప్రజాసాధికారతను శక్తివంతం చేయటానికి ప్రభుత్వం ద్వారా అందే అన్ని సేవలకు ఆధార్‌ను అనుసం ధానం చేస్తున్నారు. అధునాతన సేవలైన డిజిటల్‌లాకర్, పాన్‌కార్డు, పాస్‌పోర్టు పెన్షన్ స్కీములుఅన్నికూడా దీనిద్వారా సాధ్యం. అయితే అదే సమయంలో కొన్ని ప్రభుత్వ శాఖలు ఆధార్‌ని తప్పనిసరి చేస్తున్నాయి. దీనివల్ల ప్రజల్లో మధ్యాహ్నభోజనం, ఉపాధిపథకం, సబ్సిడీలు వంటివి కూడా ఆధార్‌తో అనుసంధానం చేసి దిగువ తరగతి ప్రజలకు ఈ పథకాలు దూరం కాబోతున్నాయనే అపోహ ప్రబలంగా ఉంది. అయితే ఆధార్ చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం ప్రభుత్వ సేవలు వినియోగించుకోవటానికి ఆధార్ తప్పనిసరికాదని తేల్చిచెప్తోంది. అయితే ఇక్కడ ప్రతిఒక్కరం ఒక విషయాన్ని గుర్తు చేసుకోవాలి. ఆధార్ వల్ల ముఖ్యమైన ఉపయోగం పారదర్శకత, అవినీతిని అరికట్టడం అసలైన లబ్ధిదారులకు ప్రభుత్వపథకాలు, అందటం ఇప్పటికే ఆధార్‌వల్ల నకిలీ, బినామీ లబ్ధిదారులను ఏరివేయడం వల్ల 49వేలకోట్ల రూపాయలు ప్రభుత్వానికి మిగిలాయి. ఉపాధి పథకం పౌర సరఫరాలు, పెన్షన్ పథకాల్లో ఇప్పటి దాకా బినామీ పేర్లతో దోచుకుంటున్న వారికి కొంతైనా అడ్డుకట్టవేయగలుగుతోంది ఆధార్. ప్రపంచ బ్యాంకు ప్రచురించిన గత సంవత్సరం 'డిజిటల్ డివిడెండ్' నివేదిక ప్రకారం మన దేశంలోని ప్రభుత్వ పథకాలన్ని టికి ఆధార్ అనుసంధానం చేసినట్లయితే ప్రతి ఏడాది 11బిలియన్ డాలర్లు ఆదా చేయవచ్చు. ప్రపంచ బ్యాంకు ప్రధాన ఆర్థిక విశ్లేషకుడు 'పాల్ రోమర్'తన నివేదికలో భారత్, చైనా వంటి ప్రధాన దేశాలు ఆధార్ వంటి కార్యక్రమాన్ని విస్తృతంగా వినియోగించగలిగితే ప్రపంచ ఆర్థికవ్యవస్థ మరింత బలోపేతమవుతుందని విశ్లేషించారు. దేశ ప్రగతికి దోహదపడే ఇటువంటి గుర్తింపుకార్డులు జారీ చేసేటప్పుడు ఎన్నోజాగ్రత్తలు, భద్రతా ప్రమాణాలు, బహుళ ప్రయోజనాలు ఉండేటట్లు చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అమెరికా దేశం జారీ చేసే గ్రీన్‌కార్డుకు నకిలీలు పుట్టించడం దాదాపు అసాధ్యమనే చెప్పాలి. రేడియో తరంగాల ద్వారాగుర్తింపు, 192 బిట్ల రహస్యకోడ్, లేజర్‌తో చెక్కబడిన ముఖకవళికలు, సూక్ష్మ చిత్రం, కాంతి ఆధారంగా రంగులు మారే గుణం, అంచులు పునర్ నిర్మించలేని సాంకేతిక వంటి అంశాలు ఇమిడి ఉండటం వల్ల దీనికి నకిలీలు తయారు చేయడం అసంభవమనే చెప్పాలి. బ్యాంకింగ్‌రంగంలో కొత్త ఖాతాలకు ఆధార్ తప్పనిసరి చేయడంతో 43 కోట్లమంది ఖాతాలు ఆధార్‌కు అనుసం ధానమయ్యాయి. అయితే అదే సమయంలో నకిలీ ఆధార్‌లతో ఖాతాలు తెరిచి, హవలా వ్యాపారంచేసే ముఠాలు కూడా లేకపోలేదు. విమానయానరంగంలో విమానాశ్రయాల్లో కూడా గుర్తింపుకోసం ఆధార్‌పై ఆధారపడటంతో నకిలీల బెడద మరింతగా పెరుగుతోంది. యుఐడిఎఐ వర్గాలు ఆధార్‌లోని సమాచార రక్షణ కోసం ప్రపంచంలోనే అత్యుత్తమ సాంకేతి కతను వాడుతున్నామని చెపుతున్నా అందులోని సమాచారం బయటకు లీకులైన వృదంతాలు ఎన్నో ఉన్నాయి. ఇటువంటి సమాచార లీకులను ఆపలేనప్పుడు కనీసం ఎవరి సమాచారం బహిర్గతమైందో తెలియచేస్తే వారు తగు జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంది. గతంలో కూడా కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ టెలిఫోన్ రికార్డులను చట్టవిరుద్ధంగా ఒకప్రైవేట్ఏజెన్సీ చేజిక్కించుకుందంటే మన భద్రతా ప్రమాణాల స్థాయి ఏపాటిదో అర్థమవుతోంది. నేడు ఎన్నో ప్రభుత్వ శాఖలు యుఐ డిఎఐ నుండిఆధార్ సమాచారాన్ని దిగుమతి చేసుకుని వారికినచ్చిన రీతిలోదాన్ని వాడటంవల్ల భద్రతా ప్రమాణాలు దిగజారుతున్నాయి. నిజానికి బహుళార్థ ప్రయోజనాల కోసం సృష్టించిన ఆధార్‌లో ఎంతో విలువైన సమాచారం ఉండాల్సింది పోయి పైపైన పేరు, పుట్టిన తేదీ వంటి ఒకటి రెండు వివరాలు మాత్రమే ఉండటం వల్లఇది కొన్ని అవసరాలకే పరిమితమవుతోంది. ఆ కాస్త సమాచారం కూడా బహిర్గతమవ్వటం మన భద్రతా ప్రమాణాలను వెక్కిరిస్తోంది. దురదృష్టవశాత్తు ఆధార్ యాక్ట్‌కాని దానిలోని నియమ నిబంధనలు కాని యుఐడిఎఐకి ప్రజల సమాచారాన్ని కాపాడటానికి కావాల్సిన హక్కులను ప్రసాదించలేక పోతోంది. దానితో బాధ్యత తెలిసి కూడా యుఐడిఎఐకి ఏమి చేయ లేక మిన్నకుండిపోతోంది.

ఇకనైనా యుఐడిఎఐ వర్గాలు ప్రభుత్వం మేల్కొని పూర్తిస్థాయిలో ఆధార్ భద్రతా ప్రమాణాలపై పునఃసమీక్షించాల్సిన అవసరం ఉంది. నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు, సేవలు చేరువవ్వడానికి ఒకే ఒక ముఖద్వారంలాగా ఉపయోగపడాలంటే సమాచార గోప్యత చాలా అవసరం. దీనిపై వస్తున్న విమర్శలను త్రోసివేయకుండా వాటినన్నింటిని పరిగణనలోకి తీసుకుని మరింత పటిష్టమైన ఆధార్ సృష్టించగలిగితే మనదేశాభివృద్ధికి తోడ్పడిన వాళ్లమవుతాం. ❐

(రచయిత: ప్రిన్సిపాల్, ఆచార నాగార్జున విశ్వవిద్యాలయం)

అప్పుడు ఆమోదం, ఇప్పుడు రాద్ధాంతమా?

ఉజ్జిని రత్నాకర్‌రావు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీపై దేశవ్యాప్తంగా చర్చోప చర్చలు జరుగుతున్న నేపథ్యంలో జీఎస్టీ కేంద్రంలోని బిజెపి ఎన్డీయే భాగస్వాములైన 17 రాష్ట్రాలు అంతకుముందే బలపర్చి ఆమోదం తెల్పాయి. దేశ ప్రధాని నరేంద్రమోడీ జీఎస్టీని ప్రవేశపెడుతూ యావత్ దేశ ప్రజలు హర్షిస్తున్నారని చెప్పుకొచ్చారు. దీనివలన పన్నుల ఎగవేత అరికడుతు జిడిపి గ్రోత్ పెరుగుతుందని దీనివలన ఏ రాష్ట్రానికి నష్టం వచ్చే అవకాశం ఉంటే ఆ మేరకు కేంద్రం ఆదుకుంటుందని చెప్పి అన్ని రాష్ట్రాలను ఒప్పించారు. కేంద్రం జీఎస్టీ అమలుకు పూనుకోవడంపై సర్వత్రా నిరసనలు దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్నా దీనిని మెజార్టీ ప్రజలు వ్యతిరేకిస్తున్నా, వస్త్రవ్యాపారులు మందుల వ్యాపారులు, ఫర్నీచర్ వ్యాపారస్తులు, సినీపరిశ్రమ, బీడీపరిశ్రమ, గ్రానైట్ పరిశ్రమ, చేతివృత్తిదారులు రాష్ట్రంలో బంద్‌పాటిస్తూ నిరసనలు వెల్లువెత్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వీటినిపట్టించుకోకుండా గుడ్డిగా వ్యవహరించింది. అందరికంటే ముందే ఆఘమేఘాలతో ఒకరోజు రాష్ట్ర అసెంబ్లీ సమావేశపర్చి ప్రతిపక్షాలు దీనిపైచర్చించాలనిగట్టిగా పట్టుపట్టినా వినలేదు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి దీనివలన లాభనష్టాలు ఎంతవరకు ఉపయోగకంగా ఉంటాయని చర్చించకుండా ఆమోదించింది. జీఎస్టీని బలపరుస్తున్న బిజేపేతర రాష్ట్రంగా ప్రధాని నరేంద్రమోడీచే ఫస్ట్ మార్కులు కొట్టేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు గగ్గోలుపెడుతూ కోర్టుకు అయినా వెళతామని హెచ్చరించడం ఎంతవరకు సబబో. జీఎస్టీ తన మెడకు చుట్టుకున్నప్పుడు తెలిసొచ్చింది.

కేంద్రం జీఎస్టీ అమలుకు పూనుకో వడంపై సర్వత్రా నిరసనలు దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్నా దీనిని మెజార్టీ ప్రజలు వ్యతిరేకిస్తున్నా, వస్త్రవ్యాపారులు మందుల వ్యాపా రులు, ఫర్నీచర్ వ్యాపారస్తులు, సినీపరిశ్రమ, బీడీ పరిశ్రమ, గ్రానైట్ పరిశ్రమ, చేతివృత్తిదారులు రాష్ట్రంలో బంద్‌పాటిస్తూ నిరసనలు వెల్లువెత్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీటిని పట్టించుకోకుండా గుడ్డిగా వ్యవహరించింది. అందరికంటే ముందే ఆఘమేఘాలతో ఒకరోజు రాష్ట్ర అసెంబ్లీ సమావేశపర్చి ప్రతి పక్షాలు దీనిపై చర్చించాలని గట్టిగా పట్టుపట్టినా వినలేదు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి దీనివలన లాభనష్టాలు ఎంతవరకు ఉపయోగకంగా ఉంటాయని చర్చించకుండా ఆమోదించింది. జీఎస్టీని బలపరుస్తున్న బిజేపేతర రాష్ట్రంగా ప్రధాని నరేంద్రమోడీచే ఫస్ట్ మార్కులు కొట్టేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు గగ్గోలుపెడుతూ కోర్టుకు అయినా వెళతామని హెచ్చరించడం ఎంతవరకు సబబో. జీఎస్టీ తన మెడకు చుట్టుకున్నప్పుడు తెలిసొచ్చింది.

జీఎస్టీ వలన రాష్ట్రానికి 19వేలకోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని చెప్పుకుంటూ నీటిపారుదల ప్రాజెక్టులపై 11వేల కోట్లు, రోడ్లు భవనాల శాఖపై రూ. 2500 కోట్లు, మిషన్ భగీరథ ప్రాజెక్టులపై 1100 కోట్లు, విద్యుత్ ప్రాజెక్టులపై వెయ్యి కోట్లు, ఇతర ప్రాజెక్టులపై భారం పడుతుందని ఇవి కొత్త ప్రాజెక్టులు కావని జూన్‌లోగానే ప్రారంభించబడినందున వీటిపై ఐదుశాతాన్ని తగ్గించాలని రాష్ట్రప్రభుత్వంకేంద్రంతో ఇప్పుడు మొరపెట్టుకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై పన్నులు వేయవద్దని జీఎస్టీ కౌన్సిల్‌కు మన రాష్ట్రం నుంచి వినిపించినా కేంద్రం పట్టించుకోలేదని, రాష్ట్రంతరపున 33అభ్యంతరాలను జీఎస్టీ కౌన్సిల్ ముందు ఉంచామని ఏ ఒక్కటి ఆమోదించలేదని, రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి ఈటెలరాజేందర్ చెప్పుకోవటం సమంజసమైనదే. అయినా, కండ్లు మూసుకొని జీఎస్టీ బిల్లుపై కనీసం లోతుగా అధ్యయ నం లేకుండా ఇప్పుడు భారంపడుతుందని చెపుతున్న అంశాలపైన బిల్లులో ప్రతిపాదించకుండా ఆమోదించిఇప్పుడు రాష్ట్రంపైన భారం పడుతుందని రాద్ధాంతం చేస్తే వినేదెవరు? చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకునే చందంగా ఉన్నదని ఇప్పటికైనా బిజెపి నైజాన్ని గ్రహించినందుకు సంతోషించాలి. జీఎస్టీ ప్రవేశపెట్టేముందు రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రానికి ప్రస్తుతం వస్తున్న వివిధ పన్నుల లో వేటిపైన తగ్గుతున్నాయి. వేటిపైన పెరుగుతున్నాయని లోతుగా చర్చించకుండా అవసరమైతే వివిధ రంగాల నిపుణులతో చర్చించ కుండా ఆమోదించిన తొలిరాష్ట్రం కూడా తెలంగాణే. జీఎస్టీపై జరుగుతున్న చర్చలకు తావివ్వకుండా దేశ ప్రయోజనాల దృష్ట్యా మంచి నిర్ణయమని తెగపొగిడారు. కేంద్ర ప్రభుత్వానికి నైతిక బలాన్ని చేకూర్చారు. అలాంటిది స్వయాన తన రాష్ట్రంపైన జీఎస్టీ వలన తీవ్రమైన భారంపడుతుందని, తీవ్రస్థాయిలో విరుచుకుపడడం, నిరసనలు తెలపడం టిఆర్ఎస్ ప్రభుత్వానికే చెల్లుబాటు. కేంద్రంలోని నరేంద్రమోడీ-ఎన్డీయే ప్రభుత్వానికి తగిన మెజార్టీ ఉన్నది. ప్రాంతీయ పార్టీగా ఉన్న టిఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర పతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అడగకముందే సపోర్టు చేస్తామని చెప్పి సపోర్టు ఇచ్చారు. ఇప్పుడు ఎన్నికలు లేవు. ఎన్డీయేకు టిఆర్ఎస్ అంత ముఖ్యంకాదు. ఇప్పుడు టిఆర్ఎస్ కేంద్రంతో ఘర్షణవాతావరణంతో కాకుండా సామరస్యంగా అణిగిమ ణిగి ఉండాల్సిన పరిస్థితి రాబోతున్నదని తెలుసుకోవాలి.

జీఎస్టీ అమల్లోకి వచ్చి ఆరు వారాలు అయినప్పటికీ దీనిపై ఎవరికి పూర్తిగా అవగాహన రాలేదు. సెంట్రల్ ఎక్సైజ్, సర్వీస్ టాక్స్, రాష్ట్రాల్లోని వ్యాట్అధికారుల్లో అయోమయమే ఉంది. వ్యాపా రులు పారిశ్రామికవేత్తలకు వివరించేందుకు రిటర్న్లలో భాగంగా దాఖలు చేయాల్సిన నియమ నిబంధనలనపైన, అనుసరించాల్సిన పద్ధతులపైన జీఎస్టీ అమలుపై అధికారులతోపాటు వాణిజ్య పారిశ్రామిక ప్రతినిధులతో అవగాహన సదస్సులు జరిపినప్పటికీ అనేక విషయాలపై స్పష్టత రాలేదు. జీఎస్టీ బడా కార్పొరేట్లకు అనుకూలం. బడా కార్పొరేట్ సంస్థలు మాత్రమే జీఎస్టీ వల్ల సంతోషంగా ఉన్నారని అసంఖ్యాకులైన చిన్నట్రేడర్స్ ఉత్పత్తిదారులు ముఖ్యంగా అసంఘటిత రంగాలలోని వారు జీఎస్టీ దెబ్బకు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దేశమంతా ఒకే పన్ను కావడం వలన సరుకు రవాణా సులభంగా మారింది. బడా సంస్థలకు అది సులభంగా ఉన్నా అవ్యవస్థీకృత రంగంలో చిన్నఉత్పత్తిదారులకు, ట్రేడర్స్‌కు ఇబ్బంది గా మారింది. పెద్ద సంస్థలు పోటీని తట్టుకొని నిలబడటం ఒక ఎత్తు. విధిగా పన్నులు పరిధిలోనికి రావడంవలన ఎదుర్కోవల్సిన సమస్యలు మరొక ఎత్తు. చిన్నవ్యాపారుల కోసం కంపోజిషన్ స్కీంను ప్రవేశపెట్టారు. రూ. 20లక్షల నుండి రూ. 75లక్షల మధ్య టర్నోవర్ ఒక క్యాటగిరి కింద రెండుశాతం పన్నుచెల్లిస్తే సరిపోతుందని తెలుపుతున్నారు. సేవలరంగానికి జీఎస్టీ షాక్ఇచ్చిందని నిక్కి ఇండియా ఫర్చేజింగ్ మేనేజర్స్ ఇండిక్స్ (పియంఐ) సర్వేలో తేలింది. తయారీ రంగంలో కూడా ఇదే ధోరణి కనిపించింది. సేవల రంగం ఉత్పత్తికి దర్పణం పట్టే పియంఐ జూలై నెలలో 45.9పాయింట్లకు దిగజారింది. 2013 సెప్టెంబర్ తర్వాత పియంఐ ఈ స్థాయికి దిగజారడం ఇదే ప్రథమం. ప్రస్తుతం జీఎస్టీ పన్ను రేట్లు నాలుగు స్లాబులు ఐదు శాతం, 12శాతం, 18శాతం, 28శాతంగా నిర్ణయించింది. ప్రపంచంలో 140 లేదా 160 దేశాలలో జీఎస్టీ అమల్లో ఉంది. ఎక్కువ దేశల్లో వ్యాట్ ఉంది. వ్యాట్ జీఎస్టీ కాదు. కేవలం6, 7దేశాలలోమాత్రమే అమల్లో ఉంది. ఆహార ధాన్యాలపైన, ఎరువులపైన, ట్రాక్టర్లపైన జీఎస్టీ విధించడంతో రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చిన నేపథ్యంలో కొంత తగ్గించారు. హోటల్ పరిశ్రమపై 18 శాతం, వినోద రంగంపై 28 శాతం, దేవాలయాలపైన 18 శాతం, అపార్ట్‌మెంట్స్ కొనుగోలుపై 12 శాతం ఈ విధంగా సమస్త వస్తువులైన 1200 రకాలపై పన్నుల భారం పడనుంది. ఈ విధంగా భారతదేశంలోని యావత్ ప్రజానీకంపైన ఏదో ఒక విధంగా పన్ను చెల్లించే విధంగా తీసుకురావటం జరుగుతుంది. ఈ అశాస్త్రీయమైన పన్నుల స్లాబ్‌లతో కూడిన జీఎస్టీ నిర్ణయం సామాన్య, మధ్యతరగతి ప్రజలపై అంతిమంగా ఆశనిపాతమై భారం మోపుతుందని చెప్పక తప్పదు. జీఎస్టీని ప్రవేశ పెట్టేముందు దీనిపై విపరీత ప్రచారాన్ని కేంద్రం గుప్పించింది. ముఖ్యంగా స్టార్ షెట్లర్ పి.వి. సింధు, బాలివుడ్ బిగ్‌బాస్ అమితాబ్ బచ్చన్‌తో సినిమా థియేటర్లలో స్లైడ్స్‌ల ద్వారా, పెద్ద పెద్ద హోర్డింగ్‌ల ద్వారా ' ఒకే దేశం- ఒకే పన్ను' అంటూ వసూలు చేయబోయే పన్నులకు కూడా దేశభక్తిని జోడించి ప్రచారం చేశారు. ఇప్పుడిస్తున్న ఒకే దేశం పన్ను నినాదం భవిష్యత్తులో ఒకే దేశం ఒకే పాలన ఒక్కరిదే పెత్తనంగా మారబోతున్నదా? రాష్ట్రాల మెడలు వంచి జీఎస్టీ బలవంతంగా అమలు పర్చ చూస్తున్న కేంద్రం నిర్ణయాలు ఆ దిశగానే ఉన్నాయి. రాష్ట్రాలు కేంద్రంపై ఆధారపడవల్సిన దుస్థితి రాబోతుందా? ❐

(రచయిత: ప్రధాన కార్యదర్శి ఎఐటియుసి తెలంగాణ రాష్ట్రసమితి)

ప్రజావాక్కు



ఉచిత పథకాలు అనర్థమే

దేశంలోని అనేక రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు ఉచిత పథకాల హామీలను చెబుతున్నారు. ఎన్నికల సమయంలో అయితే ఉచిత విద్యుత్, రుణమాఫీ, సబ్సిడీ బియ్యం, ఉచిత కరెంట్, సబ్సిడీ క్యాంటీన్‌లు, ఫించన్‌లు అంటూ అడగకపోయినా ఉచితంగా అన్నీ ప్రజలకు చెప్పడంతో ఈ రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. వీటివల్ల కోట్లాది రూపాయలు ఖర్చుఅయి అంతిమంగా ఆ బరువు రాష్ట్ర ప్రజలనెత్తినే పన్నుల రూపంలో పడుతున్నా పట్టించుకునే వారే లేరు. ఉచితాల వలన ప్రజల్లో కష్టపడే గుణం తగ్గి విలాసాలకు అలవాటుపడిపోతున్నారు. ఆ ఉచితాలతోనే నెలంతా గడుస్తుందా? కష్టపడి పనిచేయడంలో ఉన్న ఆనందం ఉచితాలతో వస్తుందా? ఆ ఉచితాలు లేకుంటే ప్రజలు బతకలేరా? ప్రజా కర్షక పథకాలు నేడు వికృతరూపం దాలుస్తున్నాయి. పథకాల అమలులో నిఘా లోపించిన కారణంగా దళారులు అధికారులు మధ్యలో సగం స్వాహా చేస్తున్నారు. ప్రజలకు అందేదికొంతే.

● వులాపు బాలకేశవులు, గిద్దలూరు, ప్రకాశంజిల్లా

వికలాంగులను ఆదుకోవాలి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల పట్ల సవతితల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నాయి. ఎందరో వికలాంగులు ఇటు ఉద్యోగాలు, లభించక, అటు స్వయం ఉపాధి లేక సమాజంలో ఛీత్కారానికి గురవుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. వికలాంగులకు మూడు శాతంరిజర్వేషన్లు కల్పిస్తున్నామనిచెబుతున్న ప్రభుత్వం ఆచరణలో ఉత్త చెయ్యి చూపుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో, కార్యాలయాల్లో శాఖా గ్రంథాలయాల్లో గ్రామ సచివాలయాల్లో అటెండర్, స్వీపర్ లాంటి ఉద్యోగాలు వందల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి. వికలాంగులు ఎన్ని వినతులు సమర్పించినా ప్రభుత్వం సరిగా స్పందించడం లేదు. వాళ్లకు ఫించన్లు ఇచ్చి ఊరుకుంటుంది. జిల్లా కేంద్రాల్లో కన్నా గ్రామీణ ప్రాంతాల్లో వికలాంగుల పరిస్థితి చక్కదిద్ది విద్యార్హతలు గత వికలాంగులకు బ్యాక్ లాగ్ పోస్టులు సృష్టించి వారి చేత ఖాళీలు భర్తీ చేయాలి.

● ఎన్.రమణ, నల్గొండ

ప్రైవేట్ వైద్యశాలలపై నిఘా పెంచాలి

వైద్యం ఒక వ్యాపారంలా తయారైంది. కొన్ని ప్రాంతాల్లో సీనియర్, అనుభవం గల ఆర్.ఎం.పి, పి.యం.పిలే ఆబార్షన్లు చేస్తున్నారనే ప్రచారం వాడుకలో ఉంది. విలువైన స్కానింగ్ మిషన్‌లను సమకూర్చుకుని, తమను ఎవరేం చేయలేరనే ధీమాతో వైద్యులు చేయరాని పనులు చేస్తూ వృత్తికే మచ్చ తెస్తున్నారు. ప్రాణాలు పోయాల్సిన వైద్యులు ప్రాణాలు తీసేస్తున్నారు. అర్హత, అనుభవం లేని వైద్యులు సైతం లింగనిర్ధారణ పరీక్షలు చేస్తూ భ్రూణహత్యలకు పాల్పడుతున్నారు. యువతే ఎక్కువగా ఈ అబార్షన్‌లకు పాల్పడుతున్నారు. ఇకనైనా రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ఆస్ప త్రులు, కార్పొరేట్ ఆస్పత్రులలో జరుగుతున్న లింగనిర్ధారణ పరీక్షలు, భ్రూణహత్యల దందాపై పోలీసు శాఖ ఉక్కుపాదం మోపాలి. ముమ్మర తనిఖీలు చేపట్టాలి.

● కామిడి సతీష్‌రెడ్డి, జడలపేట, జయశంకర్‌జిల్లా

పెరుగుతున్న పారిశుద్ధ్య సమస్యలు

తెలంగాణ రాష్ట్రంలో అనేక గ్రామాలు పారిశుద్ధ్యం సమస్యలతో కునారిల్లుతున్నాయి. స్వచ్ఛభారత్ కార్యక్రమం ఎక్కడ అమలవుతుందో అర్థం కావడం లేదు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికుల కొరతస్పష్టంగా కనిపిస్తుంది. మురికి కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి ఎక్కడి చెత్త అక్కడే పెంట కుప్పల్లా తయారవుతున్నాయి. దరిమిలాగ్రామాలు అంటు రోగాలకు నిలయాలవుతున్నాయి. ఓటు రాజకీయాలే పరమావధిగా సంక్షేమ పథకాలను వండివార్చుతున్న ప్రభుత్వాలకు గ్రామాల్లో కనీస సౌకర్యాలను మెరుగుపర్చాలన్న స్పృహ లేకుండాపోతోంది.

● జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

చైన్ స్నాచింగ్‌లు ఆగవా?

చైన్ స్నాచింగ్‌లకు అడ్డూ అదుపు లేకుండాపోతుంది. పెద్దపెద్ద నగరాల నుండి మామూలు ఊళ్ల వరకు అంతటా అంటువ్యాధులా గొలుసు దొంగతనాలు వ్యాపిస్తున్నాయి. ఎక్కువగా యువతే సరదా లకోసం ఈ ఆగడాలకు పాల్పడటం శోచనీయం. వీటిని అరికట్టడంలో రక్షక భటులు విఫలమవుతున్నారు. మహిళలకు రక్షణ కరువైంది. ఏ క్షణంలో ఎక్కడ ఈ ఆగడాలు జరుగుతాయో చెప్పరాని పరిస్థితి. రక్షక వ్యవస్థ అప్రమత్తమై అడుగడుగునా పొంచి ఉండి ఇలాంటి దుర్మార్గులను పట్టుకోవాలి. పట్టుబడిన వారిని అత్యంత కఠినంగా శిక్షించాలి. వారికి కఠిన కారాగార శిక్షతోపాటు, భవిష్యత్‌లో ఎలాంటి ఉద్యోగాలు రాకుండా చట్టాలు చేయాలి. మహిళలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

● సరికొండ శ్రీనివాసరాజు, హైదరాబాద్

పేరుకే కాలేజీలు....ఎవరికి మేలు

రాష్ట్రంలో చాలా కాలేజీల్లో సదుపాయాలు లేవు. అధ్యాపకులు ఉండరు. గ్రంథాలయాలు లేబొరేటరీలు, ఆటలు తదితర సౌకర్యాలు ఉండవు. విద్యార్థుల హాజరు మాత్రం అంతంతే. ఇటువంటి కళాశాలలకు గుర్తింపు ఇవ్వడంలో ఉన్న చిదంబర రహస్యం అందరికి తెలిసిందే. విద్యాప్రమాణాలను పాటించని విద్యాసంస్థలను రద్దు చేయాలి లేదా మూసేయాలి. ఇప్పటికే జరగవలసిన నష్టం బాగానే జరిగింది. విద్యావ్యవస్థలోని వ్యక్తులపై అనేక అవినీతి ఆరోపణలు నిగ్గుతేల్చే పరిస్థితులు లేవు. ఇది మిగతా వారి అవినీతికి తార్కాణం. విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చేసారు.

● మిస్సుల శివరామకృష్ణ, అత్తాపూరు


ప్రేమోన్మాదులను కఠినంగా శిక్షించాలి

ప్రేమోన్మాదుల ఉన్మాదానికి తరచూ అబలలు బలి కావడం పలువురిని కలవరపెడుతుంది. ప్రేమించలేదని యాసిడ్ దాడి, కత్తులతో నరకడం వంటి దుర్మార్గుల చర్యలకు ఇలా ఇంకెంత మంది బలికావాలి. దీనికి శాశ్వతపరిష్కారం లేదా? బాలికలపై లేదా మహిళలపై వచ్చే బెదిరింపులు రక్షక భటుల దృష్టికి వచ్చినా ఫలితం శూన్యం అవుతుంది. మహిళలకు అవి చేస్తున్నాం, ఇవి చేస్తున్నాం అని చెప్పుకునే అధికారులు ముందు వారికి రక్షణ కల్పించాలి. ప్రేమోన్మాదులకు యావజ్జీవ కారాగార శిక్షను విధించాలి.

● కె. శివసాయి, హైదరాబాద్

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

వార్తల్లోని వ్యక్తి



ప్రజాస్వామ్య ప్రియులారా! ఆలోచించండి!

డాక్టర్ తుర్లపాటి కుటుంబ రావు
("పద్మశ్రీ" అవార్డు గ్రహీత)

ముఖ్యమంత్రిని ఉరి తీయండి, ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చి చంపండి! ఏమీ భాష ఇది? ఇలాంటి అసభ్య, అనాగరిక, జుగుప్సాకరమైన భాష, ఆటవిక భాషను బాధ్యతాయుతమైన స్థానంలో వున్న వారెవరైనా మట్లాడతారా? అలా మాట్లాడతారని కనీసం ఊహించగలమా? నా మటుకు నేను నా 70సంవత్సరాల పాత్రికేయ జీవితంలో బాధ్యతాయుతమైన స్థానంలో వున్న వారెవరైనా ఇలా హింసా త్మకమైన భాషను ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో వున్న వారిపై వాడడం ఇంతవరకు కనీవినీ ఎరుగను! సాక్షాత్తు ఒకరాష్ట్ర అసెంబ్లీలో బాధ్యతాయుతమైన విపక్ష నాయకుని పాత్రలో వున్న వారే ఇలా మాట్లాడ్డం ఈ 21వ శతాబ్ది ప్రజాస్వామ్య వ్యవస్థలోనే జరుగుతున్నదని! ఈ రాష్ట్రంలో 'అలా అనడం తప్పు' అని ఎవరైనా అంటే, ఆయన మరీ రెచ్చిపోతారు! అదేమి విచిత్రమో! 'నడి రోడ్డుపై కాల్చి చంపాలనడం తప్పు' అని ఎలక్షన్ ఆఫీసర్ సంజాయిషీ అడిగి వారం రోజులైనా కాకముందే 'ముఖ్యమంత్రిని ఉరితీయా'లనడాన్ని బట్టి చూస్తే అది అజ్ఞాన ప్రకోపమా? లేక, పెచ్చుమీరిన అహంకారమా? అనిపిస్తుంది. అయినా, వ్యక్తిగత దూషణ భాషణం దేనికి? ఆయా సమస్యలపై ప్రతిపక్షం ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించవచ్చు. కుంభకోణాలు, అవినీతిజరిగితే బహిర్గతంచేయవచ్చు. అది ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం బాధ్యతకూడా. ఆ మధ్య 'ముఖ్యమంత్రిని చెప్పులతో కొట్టా'లని అన్నప్పుడు అదేమని అంటే, చెప్పులతోనేకాదు, 'చీపుళ్లతో' కూడా కొట్టాలని గొంతు హెచ్చింపు. ఈ మాటను రాయడానికి కూడా ఈ కలం వెనుకాడుతున్నదే, అలాంటప్పుడు బహిరంగంగా అంతటి 'నేర' ప్రేరకమైన భాషను ఒక ప్రముఖ నాయకుడు ఎలా వుపయో గించగలిగారు? ముఖ్యమంత్రినే కాదు ఆ నోరు ఎవరిపైనా అలాగే మాట్లాడుతుంది. తిట్టేనోరు తిరిగే కాలు వూరికేఉండలేవని సామెత కదా! ఆ మధ్య సాక్షాత్తు, ఒక జిల్లా కలెక్టర్‌ను పట్టుకుని 'నేనే రాబోయే ముఖ్యమంత్రిని. నేను ముఖ్యమంత్రి నైనప్పుడు నీ అంతుకనుకుంటానని బెదరింపు! ఎంతపేలవం! అంతేనా? విశాఖపట్నంలో ఒక ఉన్నతపోలీసు అధికారిని పట్టుకుని ఆయన తనమాట వినలేదన్న ఆగ్రహంతో 'కాబోయే ముఖ్యమంత్రిని నేనే. నేను అధికారంలోకి వచ్చినప్పుడు నీకు పెన్షన్ రాకుండా చేస్తా'నని బెదిరింపు!

'ముఖ్యమంత్రి కాదు ముఖ్యకంత్రి' అని మరో ప్రేలాపన! ఇలాంటి బెదిరింపులు, బూకరింపులు, అనాగరిక, ఆటవిక పదజాలం ఒక సామాన్య బజారు మనిషికో, లేదా మానసిక స్వస్థత లేని వారికో చెల్లుతాయి కాని, భవిష్యత్తులో అత్యున్నత పదవిని ఆశిస్తున్న వారికి తగునా? నాకు భారతదేశానికి స్వాతంత్ర్యం రాక పూర్వం నుంచి 1946నుంచి మన నాయకుల తీరుతెన్నులు, వారి విమర్శల స్థాయి తెలుసు. తెన్నేటి విశ్వనాథం, తరిమెల నాగిరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య, రత్న సభాపతి, భాట్టం శ్రీరామమూర్తి, రోశయ్య..ఒకరా, ఇద్దరా? దాదాపు 70సంవత్సరాల అసెంబ్లీ చరిత్ర నాకు తెలుసు. అసెంబ్లీలోకాని, బయటకాని, వారుఎంత బాధ్యతాయుతంగా, ఎంత ప్రజారంజికంగా, మరెంత హేతుబద్ధంగా ప్రసంగించే వారు! అంతవరకుఎందుకు? చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగావున్నప్పుడు రాజశేఖరరెడ్డి, ఆయన ముఖ్యమంత్రిగా వున్నప్పుడు చంద్రబాబునాయుడు ప్రతిపక్ష నాయకులుగా లేరా? వారు అసెంబ్లీలో కాని, వెలుపలకాని ఎంత సౌమ్యంగా, సహేతుకంగా మాట్లాడేవారు? ఏనాడైనా 'నడిరోడ్డుపై కాల్చి చంపండి' ఉరి తీయండి' వంటి ఆటవిక పదాలను వుపయోగించారా? అధికార, ప్రతిపక్షనాయకుల, అభిమానులారా! ఆలోచించండి ఎక్కడికి పోతున్నాము మనం? ఏమైపోతున్నది మన సంస్కృతీ సభ్యతలు? మన ప్రజాస్వామ్యం ఎటుపోతున్నది? ఒక్క సారి ఆలోచించండి. ❐

రాష్ట్రంలో చేనేత సముదాయాలు

హైదరాబాద్, అగస్టు 13, ప్రభాతవార్త: నేత కార్మికులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్‌లో చేనేత సముదాయాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా తొలి దశలో కృష్ణా జిల్లాలో చేనేత సముదాయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. దీనికి సంబంధించి దాదాపు 18 చేనేత సహకార సంఘాలు దరఖాస్తు చేసుకున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. వీటిలో మూడు క్లస్టర్ల ఏర్పాటుకు ప్రభుత్వం నిధులను కూడా మంజూరు చేసింది. పెడన, బ్రహ్మాపురం, వీరభద్రపురం చేనేత సహకారా సంఘాల పరిధిలోని నేత కార్మికులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు 57 లక్షల రూపాయలను కూడా విడుదల చేసింది. కృష్ణా జిల్లాల్లో సుమారు 16 వేల మంది నేత కార్మికులు ఉన్నట్లు అధికారవర్గాల సమాచారం. ఈ జిల్లాలో మొత్తం 54 చేనేత సహకార సంఘాలు ఉండగా, వీటిలో 5,500 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న చేనేత సముదాయాల్లో వీరిందరికీ భాగస్వామ్యం కల్పించడం ద్వారా వారికి ఆర్థికంగా చేయూతనివ్వవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. కాగా రెండో దశలో రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చేనేత సముదాయాలను ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోనుంది.

రూ.7.60 కోట్ల నాసికరం విత్తనాలు నిలుపుదల

హైదరాబాద్, అగస్టు 13, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో 7.60 కోట్ల రూపాయల విలువైన నాణ్యత లేని, నాసికరం విత్తనాల అమ్మకాన్ని వ్యవసాయశాఖ నిలుపుదల చేసింది. మరో 14.78లక్షల రూపాయల విలువగల నకిలీ విత్తనాలను సీజ్ చేసింది. ఖరీఫ్ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ 3,999 క్వింటాళ్ల నాసికరం విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. అదేవిధంగా నకిలీ విత్తనాలకు సంబంధించి 5,235 క్వింటాళ్లను సీజ్ చేశారు. విత్తనాల నమూనాలను పరీక్షకై పంపగా వీటిలో 31 విత్తనాలకు సంబంధించి నిర్దేశిత ప్రమాణాలు లేనివిగా తేలింది. గుంటూరు జిల్లా చిలకలూరుపేట, అచ్చంపేట మండలాల పత్తి రైతుల ఫిర్యాదు మేరకు కావేరీ సీడ్స్ కంపెనీ విక్రయించిన విత్తనాలపై విచారణ చేయగా, 25 నుండి 35 శాతం వరకూ దిగుబడి తగ్గినట్లు వెలుగులోకి వచ్చింది.

నంద్యాల ఎన్నికను రిఫరెండంగా స్వీకరించే దమ్ముందా?

వైఎస్సార్సీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ

హైదరాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంపార్టీ మూడు సంవత్సరాల పాలనకు నంద్యాల ఉప ఎన్నికలను రెఫరెండంగా స్వీకరించే దమ్ము తెలుగుదేశం పార్టీ నేతలకు ఉందా? అంటూ వైఎస్సార్సీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ ప్రశ్నించారు. ఆదివారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నంద్యాలలో ఎన్నో రకాలుగా ఓటర్లను ప్రలోబపెడుతున్నారని ఆమె విమర్శించారు. నంధ్యాల ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, రహదారుల విస్తరణ పేరుతో భవనాలను కూల్చివేయడం మంచిది కాదన్నారు. మూడున్నర సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ ఏం చేసిందో చెప్పాలన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏంచేశారని, అదేవిధంగా నంధ్యాలలో జరిగిన అభివృద్ధి ఏమిటన్ని ప్రశ్నించారు. మూడు సంవత్సాలలో రాష్ట్రానికి ఏం చేశారో చెప్పే శక్తి సిఎం చంద్రబాబు నాయుడితో పాటు టిడిపి నేతలకు లేదన్నారు. నా పాలను చూసి ఓటు వేయండి అని అడగలేకపోతున్నారన్నారు. మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడంకోసం ప్రతిపక్షనేతపై ఆరోపణలుచేయడం మంచిది కాదన్నారు. టిడిపి నేతల తాటకుచప్పుళ్లకు భయపడే ప్రసక్తిలేదని, నంధ్యాలలో ప్రజల తమవైపే ఉన్నారన్నారు.

తిరుమలలో రేపు గోకులాష్టమి

16న ఉట్లోత్సవం -పలు ఆర్జితసేవలు రద్దు



తిరుమల,ఆగస్టు 13 ప్రభాతవార్త: తిరుమలలో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 15వతేదీ మంగళవారం గోకులాష్టమి ఆస్థానం,16వతేదీ బుధవారం ఉట్లోత్సవం అత్యంతవైభవంగా జరగనున్నాయి. గోకులాష్టమి పర్వదినం పురస్కరించుకుని 15వతేదీ రాత్రి 8గంటలనుంచి 10గంటల వరకు శ్రీవారి ఆలయంలోని బంగారువాకిలిచెంత గోకులాష్టమి ఆస్థానాన్ని వైదికులు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఉగ్రశ్రీనివాసమూర్తి, శ్రీదేవిభూదేవి శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులకు ఏకాంతంలో తిరుమంజన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధన కార్యక్రమం నివేదిస్తారు. శ్రీకృష్ణస్వామివారికి ప్రబంధ శాత్తుమొరై సమర్పణ చేస్తారు. అనంతరం సర్వభూపాల వాహనంపై ఉపస్థితుడై వున్న శ్రీకృష్ణస్వామివారి ఎదుట పురాణపఠనం చేస్తారు. ఉదయం గోగర్భండ్యామ్ సమీపంలోని ఉద్యాన వనంలో కాళీయమర్ధనుడు శ్రీకృష్ణుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు. గోకులాష్టమి మరుసటిరోజు ఉట్లోత్సవం కన్నులపండువగా తిరుమలలో నిర్వహిస్తారు. తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో శ్రీకృష్ణస్వామి, మలయప్పస్వామితో కూడి ఉట్ల పండుగలో పాల్గొంటారు. ఈ ఊరేగింపు ముందుగా పెద్దజియ్యంగారు మఠంమీదుగా ప్రారంభమై మహంతు మఠ:మీదుగా సాగి నాలుగుమాఢవీధుల్లో వివిధ ప్రాంతాల్లో ఉట్లోత్సవం కార్యక్రమం జరుగుతుంది. యువకులు ఎంతో ఉత్సాహంతో ఉట్లోత్సవం వేడుకల్లో పాల్గొని ఉట్లను కొడతారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలు రద్దయ్యాయి.

తుపాకీ నీడలో తిరుపతి

ప్రభుత్వ స్వాతంత్ర్య వేడుకలలో మూడంచెల తనిఖీలు



ఆదివారం తిరుపతిలో భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న పోలీస్ అధికారులు

తిరుమల /తిరుపతి,ఆగస్టు 13 ప్రభాతవార్త: నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత చిత్తూరుజిల్లా తిరుపతిలో తొలిసారిగా రాష్ట్రప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహిస్తోంది. ఇందుకోసం తిరుపతిలోని తారకరామాస్టేడియంను సర్వాంగ సుందరంగా జిల్లా యంత్రాంగం సిద్ధంచేసింది. ఈ వేడుకలకు ముఖ్యమంత్రి చంద్ర బాబు, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి దినేశ్ కుమార్, డిజిపి సాంబశివరావు,ప్రముఖులు హాజరవుతుండటంతో భద్రతను కట్టుదిట్టంచేశారు. ఆగస్టు 15 మంగళవారం స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి,తిరుమల పూర్తిగా తుపాకీ నీడన మునిగింది. సాధారణంగానే తిరుపతి, తిరుమలలో మూడంచెల తనిఖీలు చేస్తుండటం ఆనవాయితీ. అయితే స్వాతంత్ర్యదినోత్సవం కావడంతో ఆదివారం తిరుమలలో ప్రత్యేకంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎక్కడ చీమ చిటుక్కుమన్నా ఠపీమని కనిపెట్టి పట్టుకునేలా భద్రతాయంత్రాంగం డేగకళ్ళతో పహరాకాస్తోంది. ఒకరేటిమిటి... పోలీసులు, ఆక్టోపస్‌బలగాలు, ఎస్‌పిఎఫ్, ఏపిఎస్‌పి, టిటిడి విజిలెన్స్‌సిబ్బంది, ఏఆర్ బలగాలు, పోలీసు జాగిలాలు, బాంబుడి స్పోజల్‌టీమ్ సిబ్బంది ఇలా ప్రతి ఒక్కరూ తిరుపతి పరిసరాలు, తారకారామాస్టేడియంలో పహరాకాస్తున్నారు. తిరుపతి,తిరుమలలో మూడంచెల తనిఖీలు చేపడుతున్నారు. తిరుపతి,తిరుమలకు వచ్చే ప్రతివాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీచేసిన అనంతరం అనుమతినిస్తున్నారు. అలాగే తిరుపతి అలిపిరి నుంచి తిరుమలకు అనుమతిస్తున్నారు. అలాగే తిరుమలలో జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద ,భక్తులు వేచివుండే ప్రతిచోటా పోలీసుజాగిలాలు, బాంబుడిస్పోజల్‌స్క్వాడ్ నిశితంగా తనిఖీలు చేస్తున్నారు. తిరుమలలోని శ్రీవారి ఆలయం పరిసరాలు, భక్తులు రద్దీగా వుండే సిఆర్‌వో, ఆర్టీసి బస్టాండు, కాటేజీలు, అతిధిగదులు, లగేజీకేంద్రాల్లో నిరంతరం అప్రమత్తంగా వుంటూ తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే డిఐజి జొన్నలగడ్డ ప్రభాకర్‌రావు స్వయం పర్యవేక్షణలో అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి,తిరుమల అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ,సిఐలు,ఎస్ఐలు,భారీ భద్రతా బలగాలు మొహరించాయి. తిరుమల ఘాట్‌లో నూ అణువణువూ సోదాలు చేస్తున్నారు. అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణచేస్తున్నారు.కొండంతా తనిఖీలతో ఆక్టోపస్ అప్రమత్తమై భక్తులను జాగరూకత చేస్తున్నారు. కాటేజీల్లో, అతిధిగదుల్లో దిగిన ప్రతి ఒక్కరి కదలికలను గమనిస్తున్నారు.

నంద్యాల ఉప ఎన్నికల్లో

సర్వశక్తులు ఒడ్డుతున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు

మాటల యుద్ధంతో రాజకీయ వేడిని పుట్టిస్తున్న పార్టీలు

నంద్యాల, ఆగస్టు 13, ప్రభాతవార్త: రాష్ట్ర రాజకీయాల్లో నంద్యాల ఉప ఎన్నికలు కీలకంగా మారాయి. దివంగత శాసనసభ్యులు భూమా నాగిరెడ్డి మృతితో నంద్యాల ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. రాష్ట్ర రాజకీయాల్లో మార్పుకు సాంకేతంగా నంద్యాల ఉప ఎన్నికలను అధికార, ప్రతిపక్ష పార్టీలు చూస్తున్నాయి. రాష్ట్రంలోనే నంద్యాల ఉప ఎన్నికలు సంచలనం రేపుతున్నాయి. నంద్యాల ఉప ఎన్నికలు ప్రకటించినప్పటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కెఇ కృష్ణమూర్తి, రాష్ట్ర మంత్రులు లోకేష్, కాల్వ శ్రీనివాసులు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, నారాయణ నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా నంద్యాల్లో మకాం వేసి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. నంద్యాల అభివృద్ధే ఎన్నికల్లో ప్రధాన అజెండాగా తెలుగుదేశం పార్టీ ముందుకు పోతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం నంద్యాల ఉప ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకు పోతున్నారు. నంద్యాలలో ఇటీవల జరిగిన ముఖ్యమంత్రి సభలో సైతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నంద్యాల అభివృద్ధికి వరాల జల్లు కురిపించారు. నంద్యాల అభివృద్ధికి రూ.1500కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. నంద్యాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని తమకు ఎందుకు ఓటు వేయరని ఆయన బహిరంగ సభలో పేర్కొన్నారు. రాష్ట్రాన్ని లోటు బడ్జెట్‌లో సైతం అభివృద్ధి చేస్తున్న తనకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. అలాగే మరోవైపు రాష్ట్ర మంత్రులు అమరావతిని వదిలేసి క్యాబినెట్ అంతా నంద్యాలలో మకాం వేసి నంద్యాల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపుకోసం పావులు కదుపుతున్నారు. మరోవైపు రాష్ట్ర మంత్రి భూమా అఖిలప్రియ తల్లిదండ్రులను కోల్పోయిన తనకు ఆళ్ళగడ్డ తల్లిలాంటిదని, నంద్యాల తండ్రివంటిదని చెబుతూ ప్రజల్లో సానుభూతిని పొందుతున్నారు. నంద్యాల ఉప ఎన్నికలను తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎక్కడా చిన్న పొరపాటు కూడ జరగకుండా నంద్యాల ఉప ఎన్నికల విజయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇవ్వాలని రాష్ట్ర మంత్రులు, నాయకులు సర్వశక్తులు ఒడ్డి పనిచేస్తున్నారు.

మరోవైపు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సైతం నంద్యాల ఉపఎన్నికలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. నంద్యాల ఉప ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో రాబోయే మార్పుకు సాంకేతాలని, నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి వైఎస్ఆర్ పార్టీ విజయానికి నాంది పలకనుందని చెబుతున్నారు. నంద్యాల నియోజకవర్గంలో పర్యటిస్తూ ముఖ్యమంత్రిపై విరుచుకుపడుతూ జగన్ ముందుకు సాగుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్కహామీని ముఖ్యమంత్రి అమలు చేయలేదని, రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గుణపాఠం చెప్పేందుకు నంద్యాల ఉప ఎన్నికలు వేదిక కానున్నాయని చెప్పారు. అలాగే వైఎస్ఆర్ పార్టీ కీలక నేతలు అంబటి రాంబాబు, బొత్స సత్యనారాయణ, సజ్జల రామకృష్ణారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తమ్మినేని సీతారామ్, శ్రీహరి, మహిళా నాయకురాలు రోజా తమదైన శైలిలో తెలుగుదేశం పార్టీని ఎండగడుతున్నారు. మహిళా నాయకురాలు రోజా చంద్రబాబు నాయుడు పాలనను తన విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టి ప్రచారంలో దూసుకుపోతుంది.

అలాగే మరోవైపు తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ప్రతిరోజు వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలు, అప్రజాస్వామిక పదాలతో ఒకరిపై ఒకరు మాటల యుద్ధాలకు దిగుతున్నారు. నంద్యాల ఉప ఎన్నికలు రాష్ట్రంలో సంచలనం రేపుతున్న తరుణంలో ప్రతిరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు దూషణల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటర్లు మాత్రం నిశబ్దంగా తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ పార్టీల తీరును గమనిస్తూ తమ ఓటుతో ఎవరి తలరాత మారుస్తారోనన్న సందిగ్ధత ఇరుపార్టీల నాయకులు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు వార్డుల వారీగా నంద్యాల ఉప ఎన్నికల గెలుపుపై సర్వే నిర్వహిస్తున్నారన్న సమాచారంతో వైఎస్ఆర్ పార్టీ నాయకులు సదరు సర్వే నిర్వహిస్తున్న యువకులను అడ్డుకొని బెదిరించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అలాగే వైఎస్ఆర్ పార్టీ నాయకులు ప్రచారం పేరుతో తిరుగుతూ ఈ పార్టీకి చెందిన మహిళా నాయకులు ఓటర్లకు డబ్బులు ప్రలోభపెడుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. మరోవైపు వైఎస్ఆర్ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఓటుకు రూ.5వేలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని బాహాటంగా వినిపిస్తోంది. నంద్యాల ఉప ఎన్నికల వేడి రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారిన నేపథ్యంలో అందరి దృష్టి నంద్యాల ఉప ఎన్నికలపై పడింది.

టీమ్‌వర్క్ ద్వారానే నూతన అన్వేషణలు సాధ్యం

గీతం వ్యవస్థాపక దినోత్సవంలో నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ టకాకి కజిత

విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త: శాస్త్ర విజ్ఞాన రంగంలో నూతన అన్వేషణలను కొత్త విషయాలను కనుగొనాలంటే అది టీమ్ వర్కుగా పరస్పర చర్చల ద్వారా పూర్తిస్థాయి అవగాహనతో చేపట్టాలని, తన విషయంలో ఇది నిరూపితమైందని ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ టకాకి కజిత పేర్కొన్నారు. గీతం విశ్వవిద్యాలయం 37వ వ్యవస్థాపక దినోత్సవానికి హాజరై గీతం ఫౌండేషన్ అవార్డు 2017ను గీతం అధ్యక్షులు డాక్టర్ ఎంవివిఎస్‌మూర్తి చేతుల మీదుగా స్వీకరించి ఆయన ప్రధాన ప్రసంగం చేశారు. తనకు నోబెల్ బహుమతి రావడం వెనుక జరిగిన కృషిని టోక్యోలోని భూగర్భంలో నిర్మించిన సూపర్ కమియో కాండ పరిశోధనా కేంద్రంలో జరిగిన పరిశోధనా వివరాలను ఆయన తెలియజేశారు. తన అధ్యయనాలను అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో సైతం తట్టుకుని నిలుస్తూ కొనసాగించాలని ముఖ్యంగా దాదాపు వందమంది పరిశోధకులు పరస్పర అవగాహనతో, సమన్వయంతో పనిచేయడం నూతన అన్వేషణలకు ఎంతగా మదనం జరగాలో తెలియజేస్తుందన్నారు. న్యూట్రినోలపై అన్వేషణలో నూతన విషయాలను గుర్తించడానికి తాను దాదాపు 12 సంవత్సరాల పాటు సహచరులతో కలిసి ఎక్కువ సమయం భూగర్భంలో నిర్మితమైన పరిశోధనా కేంద్రంలో గడిపినట్లు పేర్కొన్నారు. భౌతిక శాస్త్రంలో తమ పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యత ఉందని ముఖ్యంగా విశ్వాసాన్ని అర్థం చేసుకోవడానికి తమ అధ్యయనాలు ఉపకరిస్తాయన్నారు. యువ పరిశోధకులు ఈ అధ్యయనాలను అన్ని దేశాల్లోను స్ఫూర్తివంతంగా కొనసాగిస్తారని ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. గీతం అధ్యక్షులు డాక్టర్ ఎంవివిఎస్‌మూర్తి వ్యవస్థాపక దినోత్సవంలో నోబెల్ బహుమతి గ్రహిత డాక్టర్ టకాక కజితకు గీతం ఫౌండేషన్ అవార్డుతో పాటు పది లక్షల రూపాయల అవార్డు మొత్తాన్ని అందజేశారు. అత్యుత్తమ సేవలు అందించిన బోధన, బోధనేతర సిబ్బందికి అవార్డులను అందజేశారు. ప్రపంచం గర్వించదగ్గ శాస్త్రవేత్తల్లో డాక్టర్ టకాకి కజిత ఒకరని డాక్టర్ మూర్తి పేర్కొన్నారు. యువత ఆయన నుంచి స్ఫూర్తిని పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీతం చాన్సలర్ ఆచార్య కోనేరు రామకృష్ణారావు, ఉపకులపతి ఆచార్య ఎం.ఎస్.ప్రసాదరావు, గీతం ఉపాధ్యక్షులు ఆచార్య కె.గంగాధరరావు, గీతం విశ్వవిద్యాలయం ప్రో ఉపకులపతి ఆచార్య కె.శివరామకృష్ణ, ఆచార్య ఎన్.శివప్రసాద్, ఆచార్య పి.వి.శివపుల్లయ్య, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.పోతరాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ టకాకి కజితను సత్కరిస్తున్న గీతం అధ్యక్షులు డాక్టర్ ఎంవివిఎస్‌మూర్తి

నిరుద్యోగ సమస్య తీర్చనున్న కియో కార్ల పరిశ్రమ

పరిశ్రమల జోన్‌గా అనంత గుర్తింపు పొందుతుంది - మంత్రి పరిటాల సునీత

అనంతపురం క్రైం,ఆగస్టు 13 ప్రభాతవార్త: జిల్లాలో నిరుద్యోగ సమస్య తీవ్రంగానే ఉంది.అయితే తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కారణంగానే పరిశ్రమలు జిల్లాకు తరలివస్తున్నాయని త్వరలో పరిశ్రమల జోన్‌గా అనంత గుర్తింపు పొందుతుందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ,సెర్ప్ శాఖ మంత్రి పరిటాల సునితా పేర్కొన్నారు. ఆదివారం మంత్రి పెనుకొండ దగ్గర కియా కార్ల కంపెనీ పరిశ్రమ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పరిటాల సునితా మాట్లాడుతూ అనంతపురం జిల్లా కరువుతో కొట్టుమిట్టాడుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొనే పరిశ్రమలు,సాగు నీటిపై దృష్టిని కేంద్రీకరించిందని అనతి కాలంలోనే ప్రజా ఉపయోగకరమైన పనులను విజయవంతంగా పూర్తి చేసిన ఘనత తెలుగుదేశంకే దక్కుతుందన్నారు. జిల్లా ప్రజలను ఆదుకోనే బాగంలోనే అనేక ప్రజోపయోగకరమైన పనులకు శ్రీకారం చుట్టడానికి ముఖ్యమంత్రి ముదుకు రావడం జరిగిందన్నారు.జాతీయ రహదారికి అతి సమీపంలో భారీ పరిశ్రమలు ఏర్పాటు కావడంపట్ల మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో అత్యంత ఆదాయాన్ని సమకూర్చే నియజక వర్గంగా పెనుకొండ ముందుంటుందని మంత్రి తెలిపారు. ఆదాయ వనరులు పెరగడం కారణంగానే జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. కియా కంపినీ ఇంతటి శరవేగంగా పనులు చేపట్టడం మంచి పరిణామమేనన్నారు. తక్కువ కాలంలోనే రెండు ఫేజ్‌లలో భూమి చదును పనులు పూర్తీ కావచ్చాయని ప్రభుత్వం గడువు పెట్టిన వాటికంటే ముందే పరిశ్రమ ప్రారంభ అయ్యో అవకాశం ఉందని మంత్రి తెలిపారు. 300 ఆధునిక యంత్రాలతో పాటు 500 మంది కూలీలతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని కియా కంపినీ అనుబంధ పరిశ్రమలైన మరో 60 జిల్లాకు రానున్నాయని ప్రభుత్వం కృషి కారణంగానే వస్తున్నాయన్నారు.



ఆదివారం అనంతపురంలో కియోకార్ల కంపెనీ స్థలాన్ని పరిశీలిస్తున్న స్త్రీ శిశు సంక్షేమ,సెర్ప్ శాఖ మంత్రి పరిటాల సునీత


ఆందోళన కలిగిస్తున్న శ్రీశైలం

పదేళ్లుగా పరిస్థితి ఇంతే

హైదరాబాద్ ఆగస్టు 13, ప్రభాతవార్త : కృష్ణా బేసిన్‌లోని శ్రీశైలం ప్రాజెక్టు పరిస్థితి గత పదేళ్లుగా ఆందోళన కలిగిస్తోంది. వర్షాకాలంలోని కీలకమైన మొదటి మూడు నెలలు ప్రవాహాలు లేక నీరు నిండక తెలుగురాష్ట్రాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. శ్రీశైలం తెలుగు రాష్ట్రాలకు సాగు,తాగునీటితో పాటు విద్యుత్ ఉత్పత్తి పరంగాను చాలా ప్రధానమైనది. కర్ణాటకలో అల్మట్టి నిర్మాణం, ఎగువన వర్షాభావం వంటి కారణాల వల్ల శ్రీశైలం ప్రాజెక్టు పరిస్థితి గత దశాబ్దకాలంగా ఏ యేటి కాయేడు దయనీయంగా మారుతోంది. పదేళ్ల క్రితం ఈ సమయానికి పూర్తిస్థాయి నీటి సామర్థ్యం కన్నా కొన్ని రెట్లు ఎక్కువ వరద నీరు చేరగా ఇది క్రమేపి తగ్గుతూ గతేడాది ఈ సమయానికి జీరో ప్రవాహానికి చేరింది. ఈ ఏడాది కూడా ఇప్పటి వరకు దీనిలోకి చుక్క ప్రవాహం లేదు. దీంతో దీనిపై ఆధారపడిన సాగు ప్రశ్నార్థకంగా మారింది. అయితే ఈ ఏడాది ఎగువన కర్ణాటకలో కృష్ణా బేసిన్‌లోసారి వరద పరిస్థితి కాస్త బాగున్నా.. శ్రీశైలంకు మాత్రం నీటి చుక్క రాలేదు.. ఆగస్టులో ఎక్కువ వరద వస్తేనే తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన ప్రాజెక్టుల్లోకి నీళ్లు వస్తాయి. శ్రీశైలంలోకి ప్రతి ఏటా జూన్, జూలై, ఆగస్టు నెలల్లో వచ్చిన నీటి వివరాలను పరిశీలిస్తే ఈ ప్రాజెక్టు పరిస్థితి కాలం గడుస్తున్నా కొద్ది ఎంత దయనీయంగా మారుతుందో అర్థం చేసుకోవచ్చు. 2007-08 సంవత్సరం జూన్‌లో 81.15 టిఎంసీలు, జూలైలో 409.48టిఎంసీలు, ఆగస్టులో 503.69 టిఎంసీల నీరు వచ్చి చేరింది. 2008-09 జూన్‌లో 1.33 టిఎంసీలు, జూలైలో 0.23టిఎంసీలు, ఆగస్టులో 339.01టిఎంసీల నీరు వచ్చి చేరింది. 2009-10 సంవత్సరం జూన్‌లో 12.48 టిఎంసీలు, జూలైలో 81.20టిఎంసీలు, ఆగస్టులో 100.80 టిఎంసీలు, 2010-11 సంవత్సరం జూన్‌లో 3.24టిఎంసీలు, జూలైలో 37.21టిఎంసీలు, ఆగస్టులో 359.25టిఎంసీల నీరు వచ్చి చేరింది. 2011-12 సంవత్సరం జూన్‌లో 5.90టిఎంసీలు, జూలైలో 92.08టిఎంసీలు, ఆగస్టులో 183.67టిఎంసీలు, 2012-13 సంవత్సరం జూన్‌లో 0.10 టిఎంసీలు, జూలైలో 0.00టిఎంసీలు, ఆగస్టులో 29.55 టిఎంసీలు, 2013-14 సంవత్సరం జూన్‌లో 4.19టిఎంసీలు, జూలైలో 219.04టిఎంసీలు, ఆగస్టులో 1.94టిఎంసీలు, 2014-15 సంవత్సరం జూన్‌లో 0.00టిఎంసీలు, జూలైలో 1.94టిఎంసీలు, ఆగస్టులో 307.60టిఎంసీలు, 2015-16 సంవత్సరం జూన్, జూలై, ఆగస్టు నెలల్లో అసలు నీళ్లే రాలేదు. 2016-17 సంవత్సరం జూన్‌లో 1.98టిఎంసీలు, జూలైలో 19.90టిఎంసీలు, ఆగస్టులో 181.74టిఎంసీలు నీరు రాగా ఈ ఏడాది జూన్‌లో కేవలం 1.48టిఎంసీలు, జూలైలో 1.61టిఎంసీలు రాగా ఆగస్టులో ఇప్పటి వరకు నీటి చుక్క రాలేదు. ఆగస్టులో కనీసం 300టిఎంసీల నీరు వస్తే కాని ఖరీఫ్ పంటలపై ఆశలు పెట్టుకోవచ్చు. గత పదేళ్లలో శ్రీశైలంలో నీటి లభ్యతను పరిశీలిస్తే అయిదేళ్లు మాత్రం ఆగస్టులో 300టిఎంసీలకు మించి నీరు వచ్చింది. రెండేళ్లు దాదాపు 200టిఎంసీలు, ఒక సంవత్సరం వంద టిఎంసీలు రాగా రెండేళ్లు నామ మాత్రంగానే నీళ్లు వచ్చాయి. శ్రీశైలంకు తెలంగాణలోని మహబూబ్‌నగర్, నల్గొండ, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ జిల్లాలతో పాటు గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఆయకట్టు ఉంది. 2015-16లో వరుసగా వర్షాకాలం మొదటి మూడు నెలలు అసలే నీళ్లు రాలేదు. గతేడాది మాత్రం ఆగస్టు నెలలో 187.74టిఎంసీల నీరు వచ్చింది. ఈ ఏడాది ఇంకా ఆగస్టు నెల మొదటి వారమే ముగిసింది. ఇప్పటి వరకు బేసిన్ ఎగువ భాగంలో కురిసిన వర్షాలకు అల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు బాగానే నీళ్లు వచ్చాయి. అల్మట్టి ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 129.72టిఎంసీలు కాగా ప్రస్తుతం 126.74టిఎంసీలకు చేరుకుంది. దిగువన ఉన్న నారాయణపూర్ ప్రాజెక్టులోకి మరో టిఎంసీ నీరు చేరితే పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకుంటుంది. దీని పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 37.64టిఎంసీలు కాగా ప్రస్తుతం 36.35టిఎంసీలు ఉంది. అల్మట్టిలోకి తాజాగా 21వేల క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో ఉంది. ఈ నీటిని కర్ణాటక 6500క్యూసెక్కుల నీటిని విద్యుత్ ఉత్పత్తికి వదులుతున్నారు. మిగిలిన నీటిని సాగు కోసం కాలువల ద్వారా వదులుతున్నారు. దిగువన ఉన్న తెలుగురాష్ట్రాలకు వదలడం లేదు. బచావత్ ట్రిబ్యునల్-ఏ తీర్పు ప్రకారం వారికి కేటాయించిన కోటా నీటిని పూర్తిగా నింపుకున్న తర్వాతే దిగువకు వదలాలి. కాబట్టి నీటిని విడుదల చేయమనే హక్కు మాత్రం తెలుగురాష్ట్రాలకు లేదు. అంటే మిగిలిన ఈ నెలలో భారీ వర్షాలు, భారీ వరదలు వస్తే తప్ప శ్రీశైలం కింద ఆశలు చిగురించవు.

ముమ్మరంగా సాగుతున్న శ్రీవారి పుష్కరిణి మరమ్మతుల పనులు

తిరుమల,ఆగస్టు 13 ప్రభాతవార్త: కలియుగవైకుంఠ తిరుమలలో అంగరంగవైభవంగా సెప్టెంబర్‌లో జరగనున్న శ్రీవారి సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవాలకు ముందు శ్రీవారి పుష్కరిణి మరమ్మతులు చేపట్టడం ఆనవాయితీ. బ్రహ్మోత్సవాలకు ముందు పుష్కరిణిని మూసివేసి పనులు ప్రారంభిస్తారు. ఆగస్టు 1వతేదీ మంగళవారం ఉదయం నుంచి పుష్కరిణిని మూసివేసిన టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, వాటరువర్క్సు విభాగం అధికారులు లోపల సిమెంట్ ప్లాస్టరింగ్ చేయడం, చిన్నచిన్న మరమ్మతులు ప్రారంభించారు.ఈ పనులు గదపదిరోజులుగా జోరుగాసాగుతున్నాయి. నెలరోజుల పాటు ఈ పుష్కరిణిలో పనులు జరగనున్నాయి, ఈసందర్భంగా భక్తులను ఎవరినీ పుష్కరిణిలోనికి అనుమతించరు. ఆగస్టు 30వతేదీ సాయంత్రం పుష్కరిణిని సిద్ధం చేసి కొత్తనీటిని నింపుతారు. ఈ రోజుల్లో ప్రతిరోజూ సాయంత్రం పుష్కరిణి హారతి కూడా రద్దుచేశారు. నిరంతరాయంగా పుష్కరిణిలో నీరునిల్వవుండే అవకాశం లేదు.రీసైక్లింగ్ జరుగుతుంది. తిరుమలలో శ్రీవారి భక్తుల స్నానాలకు సంబంధించి వరాహస్వామివారి ఆలయం సమీపంలో స్నానపుగదులు ఏర్పాటుచేశారు. నిర్ధేశించిన గడువుకంటే ముందుగానే ఈ పనులుపూర్తిచేసేలా కసరత్తుచేస్తున్నారు. స్వామివారి పుష్కరిణిలో భక్తులు అతిపవిత్రంగా భావించే ఏడుబావులున్నాయి. వీటిలో స్వామిపుష్కరిణితోబాటు మార్కండేయ,సరస్వతి, యమ,అగ్ని తీర్థాలువునాన్నయి. దాదాపు కోటిలీటర్ల నీరునిల్వ సామర్థ్యం వుంది.



వేగంగా జరుగుతున్న పుష్కరిణి పనుల దృశ్యం

మూడో విడత హారితహారంలో 20 కోట్ల మొక్కలు నాటాం

అటవీశాఖ మంత్రి జోగు రామన్న

ప్రభాతవార్త ప్రతినిధి / కరీంనగర్

మూడవ విడత హారితహారంలో రాష్ట్రంలో ఇంతవరకు 20 కోట్ల మొక్కలు నాటామని రాష్ట్ర అటవిశాఖ మంత్రి జోగు రామన్న తెలిపారు. ఆదివారం ఎల్‌ఎండి వద్ద ముఖ్యమంత్రి జులై 12న కరీంనగర్‌లో మూడవ విడత హారితహారం ప్రారంభం సందర్భంగా నాటిన మొక్కలను రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి ఈటెల రాజేందర్, జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ప్రయోగం మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి తెలంగాణకు హారిత హారం కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. మొక్కలు నాటడం ముఖ్యం కాదని వాటిని రక్షించడం ముఖ్యం అన్నారు. లెక్కలకోసం మొక్కలు నాటకూడదని నాటిని ప్రతి మొక్కను బతికించే బాద్యతను తీసుకోవాలని అన్నారు. జులై అగస్టు మాసాలలో నెలకు నాలుగుసార్లు నీరు ట్రాక్టర్ల ద్వారా పోయుటకు అనుమతి ఇచ్చామని ఒక ట్రాక్టరుకు 480 రూపాయల చొప్పున చెల్లిస్తున్నామని అన్నారు. కరీంనగర్‌లో మూడవ విడత హారితహారం సిఎం మొక్కనాటి ప్రారంభించారని నాటిని మొక్కలు ఎలా ఉన్నవి చూసుటకు వచ్చామని మంత్రి తెలిపారు. జిల్లాలో 80-90 శాతం మొక్కలు రక్షించబడ్డాయని మంత్రి తెలిపారు. గత రెండు సంవత్సరాలలో నాటిన మొక్కలలో 67 శాతం మొక్కలు రక్షించబడినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు రూపొందిస్తుందని అన్నారు. సంచార జాతులు పూసవేర్ల కులస్థులు, పెద్దమల కులస్తులు, వంశదారకులస్తుల ఆర్థికాభివృద్ధికి ఎంబిసి చైర్మెన్ అధ్యక్షతన గల కమిటితో చర్చించి సంక్షేమ పథకాలను రూపొందించి ముఖ్యమంత్రి ఆదేశంతో త్వరలో అమలు చేస్తామని తెలిపారు. గొర్ల కాపర్లు, మత్సకారులు, రజకులు, నాయిబ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని విశ్వకర్మలకు కూడా స్కీంలు డిజైన్ చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎస్‌సి ఎస్‌టి మైనార్టి బిసిల అర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు, నగరపాలక సంస్థ కమీషనర్ శశాంక, స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయులు తది తరులు పాల్గొన్నారు.



మూడవ హారిత హారంలో సిఎం కెసిఆర్ నాటిన మొక్కలను ఆదివారం కరీంనగర్‌లో పరిశీలిస్తున్న మంత్రులు జోగురామన్న. ఈటల తదితరులు



ఆదివారం హైదరాబాద్‌లో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతిప్రజ్వలనచేస్తున్న స్వామిగౌడ్, సుమన్ తదితరులు

మనజాతిని మనం గౌరవించుకోవడం నేర్చుకోవాలి: మండలి చైర్మన్ స్వామిగౌడ్

వైభవంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతి వారోత్సవాలు

హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 13, ప్రభాతవార్త: గౌడ కులస్తులు ముందుగా మనజాతిని మనం గౌరవించుకోవడం నేర్చుకోవాలని, శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మనకు ఆరాధ్యదైవమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా, సూచించిన మార్గంలో పయనించాలని తెలంగాణ శాసనమండలి చైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్ ఉద్బోదించారు. జైగౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం రవీంద్రభారతిలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ 367వ జయంతి వారోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి స్వామిగౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ ప్రభుత్వం ఆ కులానికి అంతచేసింది, ఈ కులానికి ఇంతచేసింది, గౌడ కులానికే ఏమీచేయలేదని అభాండం వేయడంకన్నా, ఆయా కులాలవారు తమ పెద్దలను ఎలా గౌరవించుకొంటున్నారో అలా మనం ఆత్మాభిమానంతో ఉండాలని హితవుపలికారు. వేలిదంతటి కత్తితో గోల్కొండ కోటనే గజగజలాడించిన సర్వాయి పాపన్న మనకు ఆదర్శమని, పాపన్న జాతికోసం, బహుజనుల కోసం పోరాడాడని, దొరల అఘాయిత్యాలకు వ్యతిరేకంగా ఉద్యమించాడని అన్నారు. గోల్కొండ కోటలో అమ్మవారిని పెట్టింది సర్వాయి పాపన్నగౌడ్ అన్న విషయం చాలామందికి తెలియదని, ఈ విషయం అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాపన్న ఆదర్శాలు పాటిస్తూ పాపన్న జయంతిని ప్రతిఇంటా పండుగలా చేసుకోవాలని, ప్రతీ గ్రామ కూడలిలో పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పాపన్న దొరలనుకొట్టి దళితులకు పెట్టిన గొప్ప బహుజన నాయకుడని, ప్రజలకోసం తన ప్రాణాలుసైతం అర్పించిన మహాత్యాగి అని స్వామిగౌడ్ అన్నారు. ప్రసార సాధనాలు లేనటువంటి ఆ రోజుల్లో అందరినీ ఐక్యం చేయడంలో సర్వాయి పాపన్న పడ్డ కష్టాలను గుర్తుంచుకోవాలని, పార్టీలకు అతీతంగా యువత ఐక్యమై గౌడజాతి అభ్యున్నతికి కంకణం కట్టుకోవాలని సూచించారు. సినీనటుడు సుమన్‌గౌడ్ మాట్లాడుతూ ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రేణుకా ఎల్లమ్మ ఆడియో సీడిని ఆయన ఆవిష్కరించారు. రామాగౌడ్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమెమల్సీ గంగాధర్‌గౌడ్, పల్లె లక్ష్మణ్‌గౌడ్, పల్లె ఉపేందర్‌గౌడ్, ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన గౌడ కులస్తులు పాల్గొన్నారు.

విహెచ్‌కు అస్వస్థత

హైదరాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత, మాజీ ఎంపి వి.హనుమంత రావు అస్వస్థతకు గురైయ్యారు. గత రెండు రోజులుగా ఆయన తీవ్ర జ్వరం, దగ్గుతో బాధపడుతున్నారు. ఊపిరితిత్తులకు ఇన్‌ఫెక్షన్ రావడంతో దగ్గు, జ్వరం వచ్చినట్లు వైద్యులు నిర్ధారించారు. చికిత్స అనంతరం డాక్టర్ల సలహా మేరకు ఆయన ఇంటివద్దే ఉండి విశ్రాంతి తీసుకుంటున్నారు.

పోలీసు బాస్‌ల బెదిరింపు బాగోతం!

- బాధితుడిని బెదిరించి చెక్కులపైసంతకాలు
- సైబరాబాద్‌లో పోలీసు అధికారులపై కేసులు నమోదు
- అడిషనల్ డిసిపి, ఇన్‌స్పెక్టర్, ఎస్‌ఐ, కానిస్టేబుళ్లపై కేసులు



రాయదుర్గం ఎస్‌ఐ రాజశేఖర్

హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 13, ప్రభాతవార్త: సైబరాబాద్ కమీషనరేట్‌లో పోలీసు అధికారుల అధికార దుర్వినియోగం వెలుగు చూసింది. అధికారాన్ని ఉపయోగించుకొని వ్యక్తిని బెదిరించి చెక్కులపై బలవంతంగా సంతకాలు చేయించుకున్న ఘటనలో రాచకొండ కమీషనరేట్‌లో పనిచేస్తున్న అడిషనల్ డిసిపి, సైబరాబాద్ పరిధిలోని రాయదుర్గం ఇన్స్‌పెక్టర్, ఎస్‌ఐ, ఓ కానిస్టేబుల్‌పై కేసులు నమోదు కావడం తీవ్ర సంచలనం సృష్టించింది. అడిషనల్ డిసిపి పులిందర్‌రెడ్డి చేసిన పైరవీపై అతని కుమార్తెకు అనుకూలంగా వ్యవహారించి అమాయకుడిని బెదిరించిన ఫలితంగా సొంత పోలీస్ స్టేషన్‌లోనే రాయదుర్గం ఇన్స్‌పెక్టర్ దుర్గా ప్రసాద్, ఎస్‌ఐ రాజశేఖర్, కానిస్టేబుల్ లక్ష్మి నారాయణలమీద కేసులునమోదు కావడం కలకలం రేపింది. బాధితుడు సైబరాబాద్ కమీషనర్‌కు పిర్యాదు చేయడంతో కమీషనర్ ఆదేశాల మేరకు వీరిపై కేసులు నమోదయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... రాచకొండ కమీషనరేట్ పరిధిలోని హెడ్ క్వార్టర్స్‌లో పులిందర్‌రెడ్డి అడిషనల్ డిసిపిగా పనిచేస్తున్నాడు. ఇతని కుమార్తె టి.ఐశ్వర్యరెడ్డి గచ్చిబౌలిలోని ఎన్‌సిసి అర్బన్‌లో నివాసం ఉంటుంది. కాగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ఐశ్వర్యరెడ్డి సంగారెడ్డి జిల్లా ముత్తంగి గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 549/ఎలో ఉన్న 2 ఎకరాల భూమికి సంబంధించిన లావాదేవీలపై మెహదీపట్నంకు చెందిన ఖైసర్ బిన్ అబూబాకర్, అబ్దుల్‌లతోపాటు మరో 15 మందితో లావాదేవి చేసింది. ఇందుకోసం కోటీ రూపాయల పైచీలుకు విలువైన సదరు స్థలం కొనుగోలు చేసేందుకు 5లక్షల రూపాయల నగదును అడ్వాన్సుగా ఇచ్చింది. కాగా మధ్యలో అబూబాకర్‌తో పాటు వారి సంబంధికులు సదరు స్థలాన్ని వేరొకరికి విక్రయించడం, ఇచ్చిన అడ్వాన్సును సైతం తిరిగి ఇవ్వకపోవడంతో ఐశ్వర్యరెడ్డి జూలై 25వ తేదీన రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది. దీనిపై రాయదుర్గం పోలీసులు 420,406,506, 120బి ఐపిసి సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. కాగా గతకొన్ని రోజుల క్రితం అబూ బాకర్‌ను బలవంతంగా రాయదుర్గం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి 60లక్షల విలువైన చెక్కుల మీద అతనితో బలవంతంగా సంతకాలు తీసుకున్నట్లు బాధిత అబుబాకర్‌తో పాటు మరికొంత మంది సైబరాబాద్ కమీషనర్ సందీప్ శాండిల్యాను ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన సైబరాబాద్ కమీషనర్ బాధితుడిని బెదిరించిన రాచకొండ అడిషనల్ డిసిపి పులిందర్‌రెడ్డితో పాటు రాయదుర్గం ఇన్స్‌పెక్టర్ దుర్గాప్రసాద్, ఎస్‌ఐ రాజశేఖర్, కానిస్టేబుల్ లక్ష్మినారాయణలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. కమీషనర్ ఆదేశాల మేరకు మాదాపూర్ ఎసిపి రమణకుమార్ వీరిపై ఈనెల 12వ తేదీన 448,365,342,384,147, 506రెడ్‌విత్,149సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి విచారణ చేపట్టారు.



రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్

సొంత పోలీస్ స్టేషన్‌లోనే...

కాగా రాయదుర్గం ఇన్స్‌పెక్టర్ దుర్గా ప్రసాద్‌తో పాటు ఎస్‌ఐ రాజశేఖర్, కానిస్టేబుల్ లక్ష్మినారాయణలపై సొంత పోలీస్ స్టేషన్‌లోనే కేసులు నమోదు కావడం చర్చనీయాంశమైంది. బాధితుడు అబూబాకర్‌ను వీరు పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి అతనితో బలవంతంగా చెక్కుల మీద సంతకాలు తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఆరోపణల అనంతరం చెక్కులను బాధితులకు తిరిగి ఇచ్చినట్లుగా సమాచారం. గత సంవత్సరం ఏప్రిల్ 13వ తేదీన రాయదుర్గం ఇన్స్‌పెక్టర్‌గా దుర్గా ప్రసాద్ బాధ్యతలు స్వీకరించగా సొంత పోలీస్ స్టేషన్‌లోనే ఇన్స్‌పెక్టర్‌పై కేసు నమోదు కావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

ఎస్‌ఐ అభ్యర్థుల జీవితాలతో అధికారుల ఆటలు!

- ఉద్యోగాలకు ఎంపిక చేస్తూ సర్కారు ఆదేశాలు ఇచ్చినా అమలు చేసేది లేదంటున్న అధికారులు
- 2008లో ఉమ్మడి ఎపి హయాంలో భర్తీ... రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తరువాత తకరారు
- ఎపిలో ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులు... తెలంగాణలో ఇంకా పోరాడుతున్న అభ్యర్థులు

హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త: ఓవైపు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని సర్కారు పదే పదే చెబుతున్నా అధికారులు మాత్రం ప్రభుత్వ ఆదేశాలు జాన్తా నై...అంటూ నిరుద్యోగ అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఉదంతం ఇది. ఈ వ్యవహారం జరిగింది ఏదో విభాగంలో కాదు సాక్షాత్తు సిఎం కెసిఆర్ మానస పుత్రికగా అందరు పిలుచుకునే పోలీసు శాఖలోనే కావడం గమనార్హం. ఉమ్మడి ఎపిలో 2008లో జరిగిన ఎస్‌ఐ సెలక్షన్లలో ఎంపికైన కొందరు నిరుద్యోగులు అన్ని అర్హతలు వుండి ట్రిబ్యునల్, హైకోర్టు నుంచి ఆదేశాలు అందుకుని ఎపిలో ఉద్యోగాలు పొందగా తెలంగాణలో మాత్రం నేటికి ఇద్దరు అభ్యర్థులు ఉద్యోగాలకోసం అధికారుల చుట్టూ కాళ్లరిరిగేలా తిరుగుతున్నారు. ఈ విషయంలో నిరుద్యోగులకు సర్కారు వెన్నుదన్నుగా వున్నా అధికారులు మాత్రం ప్రభుత్వ ఆదేశాలను అమలు పరిచేందుకు నిరాకరిస్తుండడం గమనార్హం. వివరాలు ఇలావున్నాయి. 2008లో ఉమ్మడి ఎపి హయాంలో పోలీసు శాఖలో ఎస్‌ఐ పోస్టులకు జరిగిన భర్తీలో వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ భర్తీ ప్రక్రియను అప్పటి పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారులు సవ్యంగా నిర్వహించలేదు. పోలీసు సెలక్షన్లన్నీ పక్కాగా జరగాలని అప్పటి సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి స్వయంగా పోలీసు అధికారులను ఆదేశించినా ఇది అమలు కాకపోవడం గమనార్హం. అప్పటి సెలక్షన్లలో అనేక రకాల రిజర్వేషన్లు అమలు చేశారు. ఈ క్రమంలోనే పోలీసు ఉద్యోగాలు చేస్తున్న కొందరు కిందిస్థాయి సిబ్బంది పిల్లలు, ఎన్‌సిసి కోటా కింద మరికొందరు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుల ప్రక్రియ అంతా సాఫీగా జరిగిన తరువాత దేహదారుడ్య పరీక్షలు, చివరగా రాత పరీక్షలు కూడా అనుకున్నట్లుగానే జరిగాయి. దీని తరువాతే అసలు తకరారు ప్రారంభమయ్యింది. నిబంధనల ప్రకారం ఈ భర్తీలో మొదట ఓపెన్ కేటగిరీ కింద ఎంపికలు జరిగాయి. అయితే ఆ తరువాత జరగాల్సిన రిజర్వేషన్ కోటాకు బదులు పోలీసు ఉద్యోగాలు చేస్తున్న వారి పిల్లలు, ఎన్‌సిసి కోటా కింద దరఖాస్తు చేసుకున్న వారిని ఎంపిక చేశారు. అప్పట్లో అధికారులు అనాలోచితంగా వ్యవహారించడం వల్ల అటు తెలంగాణ, ఇటు ఎపి నుంచి చాలా మంది నిరుద్యోగులు అన్ని అర్హతలు వుండి కూడా ఎస్‌ఐ ఉద్యోగాలు పొందలేక పోయారు. అయితే పోలీసు సెలక్షన్ల విషయంలో పూర్తి అవగాహన కలిగిన తెలంగాణకు చెందిన రవిప్రకాష్, రాజశేఖర్ రెడ్డి అనే అభ్యర్థులు ఈ విషయంలో అన్యాయానికి గురైన నిరుద్యోగుల తరపున అప్పటి రాజశేఖర్‌రెడ్డి సర్కారుకు వినతి పత్రాలు అందించి న్యాయం చేయాలని కోరారు. దీనిపై వై.ఎస్ వెంటనే స్పందించి అన్యాయం జరిగిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. అయితే అప్పటి పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారులు మాత్రం దీనిపై ఏమాత్రం స్పందించక పోవడంతో రవి ప్రకాష్, రాజశేఖర్‌రెడ్డిలతో సహా 40 మంది వరకు నిరుద్యోగులు 2011లో ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిగిన ట్రిబ్యునల్ పోలీసు భర్తీలో రిజర్వేషన్ రోస్టర్ విధానం సక్రమంగా అమలు కాక పోవడంవల్ల నష్టపోయిన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించింది. అయితే ట్రిబ్యునల్ ఆదేశాలను కూడా అప్పటి పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు అమలు చేయకుండా కొత్తగా కటాఫ్ మార్కులను తెరపైకి తెచ్చి వీరంతా అనర్హులని ప్రకటించింది. పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చర్యలపై నిరుద్యోగులు హైకోర్టును ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని కోరారు. నిరుద్యోగల వినతులను పరిశీలించిన హైకోర్టు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డుతో పాటు అప్పటి కిరణ్‌కుమార్‌రెడ్డి సర్కాకుకూడా మొట్టికాయలు వేసి నిరుద్యోగులకు ఎస్‌ఐ ఉద్యోగాలు ఇవ్వాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో ఉమ్మడి ఎపి రెండు రాష్ట్రాలుగా విడిపోయింది. ఎస్‌ఐ ఉద్యోగాలకు ఎంపికైన నిరుద్యోగులు మాత్రం తమ పోరాటం వీడలేదు. ఈ ఉదంతం తరువాత తెలంగాణ నుంచి రవిప్రకాష్, రాజశేఖర్ రెడ్డిలు ఎపి నుంచి మరో పది మంది వరకు మరోమారు రెండు రాష్ట్రాల ప్రభుత్వాలతో తమ పోరాటం సాగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత తమ గోడును ఇద్దరు నిరుద్యోగులు ప్రజాప్రతినిధులను కలిసి ఏకంగా సిఎం కెసిఆర్, హోంమంత్రి నాయిని నరసింహారెడ్డిల దృష్టికి తీసుకువచ్చి తమకు న్యాయం జరగాలని వేడుకున్నారు. వీరి వేడుకోలుకు దిగివచ్చిన తెలంగాణ సర్కారు గత ఏడాది అక్టోబర్ నెలలో రవి ప్రకాష్, రాజశేఖర్‌రెడ్డిలకు ఎస్‌ఐ ఉద్యోగాలు ఇవ్వాలని పోలీసుశాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో ఎపి సర్కారు కూడా దిగివచ్చి 2008లో ఎస్‌ఐలుగా ఎంపికై రిజర్వేషన్ రోస్టర్ సవ్యంగా అమలు కాకపోవడం వల్ల ఉద్యోగాలు కోల్పోయిన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చింది. వీరు త్వరలోనే ఎస్‌ఐ శిక్షణకు వెళ్లనున్నారు. ఇక తెలంగాణవరకు వచ్చే సరికి తమకు ఉద్యోగాలు కావాలని పోరాడుతున్న ఇద్దరు నిరుద్యోగులకు సర్కారు ఆదేశించినా పోలీసు బాస్‌లు మాత్రం ససేమిరా అంటున్నారు. ఈ విషయమై హోం మంత్రినాయిని నరసింహారెడ్డి పోలీసు ఉన్నతాధికారులకు పలుమార్లు స్వయంగా ఫోన్‌చేసి అన్ని అర్హతలు వుండి కూడా ఎస్‌ఐ పోస్టులకు ఎంపిక కాలేక పోయిన ఇద్దరికి ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించినా నిరుద్యోగుల ఆశలు ఫలించలేదు. దీనిపై తాజాగా పోలీసు బాస్‌లు రోజుకోమాట చెబుతూ నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లుతున్నారు. ఎస్‌ఐ ఉద్యోగాలకు ఎంపికై ఎనిమిదేళ్లుగా పోరాడుతున్న వీరు మరో ఏడాదిలో ఈ పోస్టులకు ఉండాల్సిన వయస్సును దాటనున్నారు. ఈ విషయంలో సర్కారు ఎలా వ్యవహారిస్తుందో...? చూడాల్సి వుంది.

పాలమూరు వివరాల్లో స్పష్టత లేదు: ఎఫ్‌ఎసి

హైదరాబాద్ ఆగస్టు 13, ప్రభాతవార్త: పాలమూరు-రంగారెడ్డి పథకానికి సంబంధించి పంపించిన వివరాల్లో స్పష్టత లేదని అటవీసలహా కమిటీ(ఎఫ్ఏసి) తెలంగాణకు తెలిపింది. అటవీ, పర్యావరణ అనుమతులకు సంబంధించి కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ పరిధిలోని ఎఫ్ఏసి వివరాలను సమర్పించాలని కోరింది. ఈమేరకు తెలంగాణ ఇరిగేషన్ సంబంధించిన వివరాలను పంపించింది. ఈ వివరాలపై ఎఫ్ఏసి అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ ఎత్తిపోతల నిర్మాణాల్లో 205ఎకరాల అటవీభూములు పోతున్నాయి. ఈభూమికి తెలంగాణ చూపించిన ప్రత్యామ్నాయ భూముల వివరాలు పూర్తిగా లేవని తెలిపింది. అంతే కాదు పంపించిన నివేదికలో పునరావాసంకు సంబంధించిన వివరాలు లేవని స్పష్టం చేసింది. అంతే కాదు వన్యప్రాణి ప్రాధాన్యప్రాంతంలో పనులు జరుగుతున్నాయన్న అభ్యంతరాలపై స్పష్టత రావాల్సి ఉందని ఎఫ్ఏసి తెలిపింది. ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఈ వ్యవహారంపై వాజ్యం జరుగుతోంది. దీంతో ఈ వివరాలను స్పష్టంగా పంపించేందుకు ఇరిగేషన్ శాఖ కసరత్తులు చేస్తోంది.

జాతీయ పంచాయతీ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేది 31

హైదరాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా ఉత్తమ పంచాయితీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు అవార్డులు ఇచ్చేందుకు దరఖాస్తులను కేంద్ర పంచాయితీరాజ్‌శాఖ ఆహ్వానం పలుకుతుంది. ప్రతి రాష్ట్రం నుంచి గ్రామపంచాయితీలకు, మండల, జిల్లా పరిషత్‌లకు ప్రతిషత్‌లకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24న జాతీయ పంచాయితీరాజ్ దివస్ రోజున అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుంది. 2011-12 సంవత్సరం నుంచి ఈ అవార్డుల ప్రధానం జరుగుతుండగా, 2016-17 సంవత్సరానికిగానూ అవార్డుల కోసం ఆన్‌లైన్‌లో ఈనెల 31వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. panchayataward.gov.inలో చివరితేదిలోగా వివరాలు అప్‌లోడ్ చేయాలి . మూడు కేటగిరిలుగా ఈ అవార్డులను ప్రధానం చేస్తారు. ఇందులో దీన్‌దయాల్ ఉపాధ్యాయ్ పంచాయితీ సశక్తి కరణ్ పురస్కార్ కింద రాష్ట్రం నుంచి ఒక జిల్లా పరిషత్, రెండు మండల, నాలుగు పంచాయితీలకు అవార్డులు దక్కనున్నాయి. జిల్లా పరిషత్‌కు రూ.50లక్షలు, మండల పరిషత్‌కు రూ.25లక్షలు, గ్రామపంచాయితీలకు జనాభా ప్రాతిపదికన 8-12 లక్షల నగదు పురస్కారం లభించనుంది. ఇక రెండవ విభాగంలో నానాజీ దేశ్‌ముఖ్ రాష్ట్రీయ గౌరవ్ గ్రామసభ పురస్కార్‌ను రాష్ట్రంలోని ఒక గ్రామపంచాయితీలకి ఇస్తారు. గ్రామ సభను అభివృద్ధిలో సమర్థవంతంగా వినియోగించిన గ్రామపంచాయితీకి రూ.10లక్షల నగదు ప్రోత్సాహకం కూడా అందజేస్తారు. మూడో విభాగంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను సమర్థవంతంగా అమలు చేసిన పంచాయితీకి ఉపాధి హామీతో పాటు రూ.10లక్షల నగదు పురస్కారం లభించనుంది.

రైతులకు 2,500 సమావేశ మందిరాలు

హైదరాబాద్, అగస్టు 13, ప్రభాతవార్త: రాష్ట్రంలో 2,500 రైతు సమావేశ మందిరాలను ఏర్పాటు చేసేందుకు కెసిఆర్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రతీ మూడు, లేక నాలుగు గ్రామాలకు ఒక సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేయనుంది. ఇందుకు 15 లక్షల రూపాయలను ఖర్చు చేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. అర ఎకరం స్థలంలో సుమారు 500 మంది రైతులు కూర్చునేలా ఏర్పాటు చేయడంతోపాటు, వారికి అవసరమైన శిక్షణను ఇచ్చే విధంగా ఈ సమావేశ మందిరాలను నిర్మించనుంది. వ్యవసాయ విస్తరణాధికారి పరిధిని యూనిట్‌గా తీసుకుని కేంద్రంగా ఉండే గ్రామంలో ఈ మందిరాలను నిర్మించనున్నారు. ప్రస్తుతం వ్యవసాయ విస్తరణాధికారి మూడు లేక నాలుగు గ్రామాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రైతులకు సంబంధించి ప్రతీ కార్యక్రమాన్ని, పథకాలను విస్తరణాధికారి కేంద్రంగా అమలు చేస్తున్నారు. ఈనేపథ్యంలో విస్తరణాధికారులు ఉండే ప్రాంతాన్ని యూనిట్‌గా తీసుకుని ఆయా గ్రామాల్లో అర ఎకరం స్థలాన్ని సేకరించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. వీటికి సంబంధించి వీలైనంత తొందరలో నిర్మించి రైతులకు ప్రయోజనకారిగా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వీటికి అవసరమైన స్థలాల సేకరణ విషయమై అధికారులు అన్వేషణ చేస్తున్నట్లు తెలియవచ్చింది.

పంచాయతీలలో పడకేసిన ఇ-పాలన

- పౌర పాలనతో తీవ్ర జాప్యం, పలు చోట్ల కంప్యూటర్ల కొరత...మరి కొన్ని చోట్ల సిబ్బంది కొరత
- మంత్రి ఆదేశించినా ముందుకు కదలని వైనం, దృష్టిసారించని పంచాయతీరాజ్ శాఖ

హైదరాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయితీలలో ఏ ఒక్క పంచాయతీ కూడా పూర్తిస్థాయిలో కంప్యూటీకరణ జరిగిన దాఖలాలు లేవు. పూర్తిస్థాయిలో కంప్యూటీకరణ చేయడం ద్వారా పనుల్లో వేగం, పరిపాలన పారదర్శకంగా జరిగే అవకాశాలు ఉన్నాయి. కానీ కంప్యూటీకరణ చేయకపోవడంతో పరిపాలన అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. పాలన పారదర్శకకంగా ఉండటం కోసం ఆగస్టు 15వ తేదిలోగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయతీలను కంప్యూటీకరణ చేయాలని మే 1వ తేదిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. నాలుగు నెలలు గడిచి పోయాయి. కానీ ఫలితం మాత్రం కనిపించడం లేదు. అంటే అధికారులు ఏరీతిలో పనిచేస్తున్నారో తెలిసిపోతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నవాటికలో కనీసం 10శాతం కూడా కంప్యూటీకరణ చేయకపోవడం గమనార్హం. పంచాయితీలను పూర్తిస్థాయిలో కంప్యూటీరకరణ చేయడం ద్వారా ఆదాయ, వ్యయాలు, ఇతర పౌర సేవలు సులువుగా అందించే వీలు ఉంటుంది. కానీ కంప్యూటీకరణ చేయకపోవడం కారణంగా స్థానికంగా ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 8,650 పంచాయితీలు ఉన్నాయి. గ్రామీణ జనాభా 2.26కోట్ల వరకు ఉంది. వీటికి తోడు వచ్చే యేడాది నాటికి మరో 1,750 తండాలను పంచాయితీలుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటికి 2018 జూలైలో ఎన్నికలు సైతం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో వీటి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా జనాభా కూడా, పన్నుల వ్యవహారాలకు సంబంధించి మరింత పెరిగే అవకాశం ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో పౌర దర్శకత ఉండాలంటే పూర్తిస్థాయిలో కంప్యూటీకరణ కావాల్సిందేనన్న వాదన వినిపిస్తుంది.

జవాబుదారి తనం ఎక్కడ?: పంచాయతీ పనుల్లో పారదర్శకత జవాబుదారి తనంతో పాటు, గ్రామ సాధికారత సాధించడానికి అందజేసిన కంప్యూటర్లు మూలకు చేరాయి. పంచాయితీ కార్యాలయాలకు 2015 జనవరిలో ప్రభుత్వం పంపిణీ చేసింది. అవి ప్రస్తుతం ఉత్సవ విగ్రహాల్లా బీరువాల్లో దాచి ఉంచాయి. కంప్యూటర్లు అందించారు. కానీ వాటిని వినియోగించే పరిజ్ఞానం అధికారులకు లేక పోవడం, కంప్యూటర్ ఆపరేటర్లను లేకపోవడంతో ఈ-పంచాయాల పాలన పడకేసిందని చెప్పొచ్చు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 8,650 గ్రామ పంచాయతీల్లో కనీసం 10శాతం గ్రామ పంచాయితీలు కూడా ఈ-పంచాయితీగా మార లేదు. ఉదాహరణకు ఆదిలాబాద్ జిల్లాల్లో 243 గ్రామపంచాయితీలు ఉన్నాయి. 243 గ్రామ పంచాయితీలను 170విభాగాలు విభజించారు. ఇలా విభజించిన విభాగాలకు కంప్యూటర్లను అందించారు. కానీ ఆపరేటర్లను అందివ్వక పోవడంతో కంప్యూటర్లు, కీబోర్డులు, ప్రింటర్‌లు, స్కానర్లు దుమ్మపట్టి కనిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మార్చాలన్న ఈ-పంచా యితీ లక్ష్యం నెరవేరడం లేదని చెప్పొచ్చు. ఆదిలాబాద్ జిల్లాలో 170 విభాగాల్లో కేవలం 21 ప్రాంతాల్లో ఆపరేటర్లు ఉన్నాయి. కానీ ప్రాంతాలలో ఇంటర్‌నెట్ సౌకర్యం లేకపోవడం గమనార్హం.

పన్నుల వసూళ్లు ఎంత?: రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీలలో పన్ను వసూళ్లు జరుగుతున్నాయి. అయితే ఎంత మేర జరుగుతున్నాయన్న విషయంపై క్లారిటీ రావడం లేదు. ఒక్కొక్క డిమాండ్‌కు అనుగుణంగా పన్నులు వసూలు కావడం లేదన్న వాదన వినిపిస్తుంది. పలు చోట్ల పన్నులు వసూలు అవుతున్నప్పటికీ దానికి సంబంధించిన అప్‌డేట్ కాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. పన్నుల వసూళ్లతో పాటు ఇతర పౌర విషయంలో జాప్యం జరుగుతుంది. ఏదీఏమైనా గ్రామ పంచాయతీలన్నింటిని కంప్యూటీకరణ చేయాల్సిన బాధ్యతఎంతైనా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామపంచాయితీలలో ఆగస్టు15వలోగా ఇ-పంచాయితీ క్లస్టర్లను వ్యవస్థను ఏర్పాటు చేయండి. గ్రామాల్లో అన్ని రకాల పౌర సేవలను ఆన్‌లైన్‌లో అందించేందుకు చర్యలుతీసుకోండి...ఇతర రాష్ట్రాలలో అమలవుతున్న విధానాలను పరి శీలించండి... ఇప్పటి వరకు ఐదు వేలకు పైగా పంచాయితీలకు సంబంధించిన క్లస్టర్లలో కంప్యూ టర్లు ఉన్నాయి... ప్రింటర్లు, ఇంటర్‌నెట్ డొంగల్స్ కొనుగోలు చేసుకునేందుకు అనుమతి ఇవ్వండి... ఆగస్టు 15 నాటికి జనన, మరణ ధృవీకరణ పత్రాలు, పన్నుల చెల్లింపు లాంటి అన్ని సేవలను ఆన్‌లైన్ ద్వారా అందించేందుకు సిద్ధం కావాలి...

- మే 1వ తేదిన మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశాలు అయితే మంత్రి అయితే ఆదేశాలు జారీ చేశారు.

పాపాన్ని దహించే శ్రీకృష్ణనామ స్మరణ





వేదములు నుతించిన వేదపురుషుడు-మాయా మానుష విగ్రహుడు-ద్వాపర యుగ దైవం-జగద్గురువు శ్రీకృష్ణుడు హరి అవతారమూర్తిగా మధురలో జన్మించి -కన్నవారిని కరుణించి వ్రేపల్లె చేరిన చిన్ని శిశువు. బాలగోపాలుని బాల్యం యుగయుగాలకు కీర్తించగల పరమార్థ పరమాత్మతత్వం మరపురానిది-మరువలేనిది. బాలకృష్ణుని లీలలు-మహాత్మ్యములు మహనీయమైనవి. చరితార్థమును ముక్తిని కలిగించే మోహన ములు. ఆ నీలమేఘశ్యామునీ ఆ నవనీతచోరునీ-నందకిశోరునీ ఆ అవతారపురుషుని-పసివయసునందే ప్రజ్ఞలు జూపిన ఆ గోపాలకృష్ణుని కీర్తనల ద్వారా వినిపించి భక్తులకు-సకలజనులకూ సందేశాన్ని, ముక్తినీ ప్రసాదించిన తెలుగు వాగ్గేయకారుడూ, కలియుగవరదుడైన వేంకటేశ్వరుని ఆశీస్సులందిన కవి, గాయకుడు అన్నమయ్య ధన్యచరితుడు. అన్నమయ్య కీర్తనలలో ఆ బాలగోపాలుని మహిమలు ఆ బాలగోపాలాన్ని ఆనందింపచేసేవిగా ఉండి అందరినోటా పాట రూపంలో పలుకరిస్తుంటాయి. బాలగోపాలుడు శ్రావణ బహుళాష్టమి నడురేయిని జన్మించి చతుర్భుజాలు శంఖుచక్రాలతో దర్శనమిచ్చాడు దేవకీ వసుదేవలకు. బ్రహ్మాది దేవతలు దర్శించి ప్రార్థించి తరించారు. పరతత్వంబగు బాలుని జననమును వర్ణిస్తూ అన్నమయ్య తన కీర్తనలో **"సతులారా చూడరే-శ్రావణ బహుళాష్టమి**
కతలాయె నడురేయి-కలిగే శ్రీకృష్ణుడన్నాడు" ఆ నందనందనుని అవతార ఘట్టం మనోజ్ఞమైనది. పిదప నందగోపునకు, యశోదమాతకు బిడ్డడై మురిపించాడు. కృష్ణుని జననవేళ గోపికలు ఆనందంతో సువ్విపాటలు పాడి మురిసిపోయినారంటూ కవి

"సువ్వీ సువ్వీ సువ్వాలమ్మా
నవ్వుచు దేవకి నందనుగనియె" ఆవేళలో
"శశివొడచె-అలసంబులు గడచె
దిశలదేవతల-దిగుళ్ళు విడిచె
కావిరివిరిసె-కంసుడు గినిసె
వావిరిపువ్వుల-వానలు గురిసె" అని వర్ణించాడు.

ప్రకృతి ప్రశాంతమై పులకించినదట. వ్రేపల్లె చేరిన శిశువును గాంచిన గోపవనితలు చిన్నికృష్ణుని మనోజ్ఞంగా అమాయకంగా చూశారని, వారి భావాలను అన్నమయ్య వర్ణిస్తూ.

"చిన్ని శిశువు-చిన్నిశిశువు
ఎన్నడూ చూడమమ్మ ఇటువంటి శిశువు" అంటూ శిరసు నుండీ పాదాల దాకా వర్ణించాడు.

"తోయం పుకురులతో తూగేటి శిరసు-చింత
కాయలవంటి జడల గములున్నాయనీ,
కనకమువ్వల పాదాలతోడ యశోదను
వదలలేక తల్లివెంట పారాడే శిశువు" అన్నాడు. ముద్దుల వ్రేళ్ళకు ఉంగరాలు మెరుస్తూ, చేతులు కంకణాలతో, అందమైన నిగారించు చెక్కిళ్ళతో యశోదను కౌగలించినాడు. పొట్టమీద పాలచారల తోడ, నులివెచ్చని వెన్నతిన్న నోటితోడ నిలిచి లోకములన్నింటిలో నిలిచిన శిశువుగా వర్ణించాడు. ఇంకొక పాటలో **"చేరి యశోదకు శిశువితడు-ధారుణి బ్రహ్మకు తండ్రియునితడు"** అన్నారు. తరచి చూసి దర్శిస్తే సూర్య చంద్రుల కాంతి వెదజల్లినాడట. సకల దేవతలకు సంతసాన్ని కల్గించాడన్నారు. ముద్దు మాటలతో బ్రహ్మాండములను పరవశింపచేసే గుణరాశి.

నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి

వేదవిదుడు. యుగజనుల మనస్సులలో మోహనమూర్తిగా నుండి పరవశింపచేసిన పరమాత్ముడు.

గోపికలు బాలుని **"నీలవర్ణుడనీ-నీరజాక్షుడనీ"** పాడుతూ పరవశించారట. పాలు పితుకుచూ-బానలకాగులలోని పెరుగును చిలికేవేళ దివ్యదర్శనమిచ్చి ధన్యులచేశాడు. మందరధరుడనీ-మాధవుడనీ-గోవిందుని నిరంతరం పాడుతూ ఉంటారట. నంద వ్రజంలో నాలుగు దిక్కుల ఆవుల మందలను మేపుచూ మురళీగానంతో తరింపజేశాడట. గోపికలతో బాలగోపాలుడు పరాచికాలాడుతుంటే నీ ఆలోచన మాకు తెలిసిందిలే అన్నారు గోపాలునితో. చీరలు దొంగిలించినా నిన్ను తిట్టము అన్నారు. నీనగుమోగ మును చూస్తే చాలయ్యా అన్నారు. వేరొక కీర్తనలో "గురుతెరింగిన దొంగగా వర్ణిస్తూ యమునాతటికి నీటికి వచ్చిన గోపికలను ఆడించాడు. గొల్ల ఇండ్లలో వుట్ల పాలారగిం చిన కొలది వీరిన దొంగ అన్నాడు. ప్రతి ఇంటికీ వెళ్ళి బాల్యంలోనే శిశువుగా గొల్ల భామల పాలిండ్లలో పాలు ద్రావిన దొంగగా వర్ణించాడు. గోవులలో దొంగ అన్నాడు. బాలకృష్ణుని భక్తి-ప్రేమలతో కోవిదుడైన దొంగగా అన్నమయ్య వర్ణించినతీరు మనోజ్ఞం. పావననాముడు-కరుణాంతరంగుడు గోవిందాదినామోచ్చారణ కొల్లలుగా మనకిపుడు దొరికినదని పొంగిపోయారు గోపికలు-గోపబాలురు.

"గోవులలో విహరించే గోపాలుడు-గోపికా వల్లభుడు చేవ మీరిన ముద్దుల శ్రీకృష్ణుడన్నాడు అన్నమయ్య. గోపికలు యశోదతో గూడి బాలకృష్ణునికి జోలపాడిన తీరు ప్రశంసనీయము. జోలపాటను

"జోఅచ్యుతానంద జోజో ముకుందా
రావెపరమానంద రామ గోవిందా"అని వర్ణిస్తూ ఈ పాటలో కృష్ణుని లీలలను చక్కగా వర్ణించి యుగయుగాలలో మాతృమూర్తులు తమ బిడ్డలకు జోలపాడేటట్లు చేసిన అన్నమయ్య అభినందనీయుడు. **"తెప్పగా మఱ్ఱాకుమీద తేలేవాడనీ, ఎల్లలోకములనేలేటి వాడని వర్ణిస్తూ, కాళీయమర్దనం చేసి, అతివల మానములను కాచినవాడనీ, ఏకాలంలోనైనా మరువజాలని వాడన్నారు.**
"మురళీరవళితో మునులను కాచినవాడనీ, నందనందనుడు వేణుగాన వినోదుడు ముకుంద కుంద
దంతహాసుడు-గోవర్ధనధారుడు-త్రిగుణాతీతుడు-హరియవతారుడు-మురహరుడూ- ముద్దుగారేనిదివో అన్నారు అన్నమయ్య. తల్లి రోలగట్ట-మద్దితరువులగూల్చి-అశ్వనీ దేవతల శాపం బాపినవాడు. ముద్దులు మోమున ముంచేవాడు-ప్రేమను పంచేవాడు. మెడలో ముత్యాలహారముల-పచ్చలు పొదిగిన చంద్రాభరణములతో కనుపించి తానే దైవమని దర్శనమిచ్చిన బాలుడు కృష్ణుడు పరమ పురుషుడు -గోపాలబాలుడై యశోద ముంగిట ముత్యమై వెలుగొందిన నందనందనుడు అని అన్నమయ్య దేవకీసుతుని లీలలను పలుతీరులుగా కీర్తనలరూపంలో కలియుగానికి అందించుట కలిజనుల అదృష్టం.

నేడు శ్రీకృష్ణాష్టమి పర్వదినంలో పాలసముద్రంలో పాయని దివ్యరత్నంలా, బాలునిలా దర్శనమిచ్చిన పద్మనాభుని బాలగోపాలుని బాల్యలీలలు, గోపబాలురతో మైత్రీ-గోపజనకాంతలతో రాసలీలలు-ఆ మురళీకృష్ణుని కీర్తనలు ప్రతి ఎదలో నిరంతరం ప్రతిధ్వనించి ప్రకాశిస్తాయి.

సామగానప్రియుడైన పరమాత్మ అన్నమయ్య కీర్తనలో దర్శనమిచ్చి ధన్యులను చేశాడు. బాలం ముకుందం-మనసా స్మరామి. శిరసా నమామి.

శ్లో॥ కృష్ణాయ వాసుదేవాయ దేవకీ నందనాయచ
నందగోపకుమారాయ గోవిందాయ నమోనమః॥

- రామమూర్తి

పిల్లల్లో మీజిల్స్-2





డా॥కె. ఉమాదేవి, తిరుపతి

కాంప్లికేషన్స్: శ్వాసకోశ సంబంధమైనవి- ట్రాకియైటిస్, లారింజైటిస్ బ్రాంకైటిస్, న్యూమోనియా, సైనసైటిస్.

కన్ను సంబంధమైనవి: మెల్ల, కార్నియల్ అల్సర్ ట్రకోమా కండ్లకలక కంటి నరాల న్యూరైటిస్ రెట్రోబల్బార్ న్యూరైటిస్ అంధత్వం చపు తగ్గడం, కన్నీటి గ్రంథులు రిపోవడం వంటి కంటి జబ్బులు వస్తాయి.

న్యూరాలాజికల్ సంబంధమైనవి: ఫిట్స్, చెవుడు, ఎన్‌సెఫలైటిస్.

చర్మ సంబంధమైనవి: ఇంపిటైగో, ఫరన్క్యులోసిస్, ఉడుకుగుల్లలు, శరీరం నుండి దుర్వాసన (మీజిల్స్ వాసన)

చెవి సంబంధమైనవి: చెవినొప్పి, చెవిలో చీము కారడం, కర్ణభేరి చిల్లుపడి చెవుడు రావడం, చెవిలో రకరకాల శబ్దాలు రావడం. ఇవిగాక హెపటైటిస్, త్రాంటోసైటోపీనియా, రక్తంలో ప్లేట్‌లెట్ సంఖ్య తగ్గడం గుండె జబ్బులు వంటి 30శాతం కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. అంతేగాకుండా శరీరక, మానసిక పెరుగుదలలు మందగిస్తాయి.

గర్భధారణలో మీజిల్స్: గర్భధారణలో మొదటి ట్రైమిష్టర్‌లో మీజిల్స్ వస్తే అబార్షన్ కావడం, పిండం చనిపోవడం వుంటుంది. గర్భిణీలు కనుక మీజిల్స్ వున్న పిల్లల దగ్గర లేదా వారితో సన్నిహితంగా 15 నిమిషాలుంటే చాలు వారికి మీజిల్స్ వస్తుంది. ఈ వైరస్ గాలిలో రెండు గంటల వరకు ఆక్టివ్‌గా వుండి ఎఫెక్ట్ చేస్తుంది. వ్యాధి లక్షణాలు మైల్డ్‌గా వుంటే ఎటువంటి చికిత్స అవసరం లేదు. దానంతట అదే తగ్గిపోతుంది. ముందు కాన్పు సమయంలో, గర్భధారణలో మీజిల్స్ వచ్చినా, వ్యాధి లక్షణాలుంటే వెంటనే డాక్టర్ని సంప్రదించి అబార్షన్ చేయించుకోవాలి. రికి త్వరగా కాన్పుకావడం, బరువు తక్కువ పిల్లలు పుడతారు. ఆరునెలల వరకు తల్లి నుండి వచ్చే ఆంటిబాడీస్ వల్ల చంటి పిల్లల్లో ఇమ్యూనిటీ వుంటుంది. కాబట్టి మీజిల్స్ రాదు. ప్రెగ్నెన్సీలో సీరియస్ కాంప్లికేషన్ వస్తే మటుకు పిల్లల్లో బ్రెయిన్ డామేజ్, చెవుడు, న్యూరాలాజికల్ సమస్యలేర్పడతాయి. లేకపోతే తల్లికి వస్తే పిల్లలకు ఎఫెక్ట్ కాదు. అరుదుగా మూడవ ట్రైమిష్టర్‌లో కాన్పు సమయంలో తల్లికి మీజిల్స్ వస్తే చంటి పిల్లలకు వస్తుంది. దీన్నే 'జెస్టేషనల్ మీజిల్స్' అంటారు. ఇలాంటి పరిస్థితుల్లోనే చంటి పిల్లల్లో సమస్యలు ఏర్పడతాయి. వెయ్యిమందిలో ఒకరు చనిపోవడం లేదా మెనింగో ఎన్‌సెఫలైటిస్, మెదడువాపు, ఫిట్స్ వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. గర్భిణీలకు వాక్సిన్ వేయరాదు. ఎందుకంటే దాంట్లో బతుకున్న వైరస్ వుంటుంది. చాలా ప్రమాదకరం. తల్లికి చిన్నప్పుడే ఎంఎంఆర్ వాక్సిన్ వేసుకుని వుంటే మీజిల్స్ రాదు. తల్లికి మీజిల్స్ వచ్చిన పిల్లల్లో పుట్టుకతో లోపాలు ఏర్పడవు.

జాగ్రత్తలు - చికిత్స:

♣ ఇన్ఫెక్షన్ ఇతరులకు సోకకుండా రోగిని ప్రశాంత వాతావరణంలో ఇతరులకు దూరంగా ఉంచాలి. ఎరి వస్తువులు వేరే ఉంచాలి.

♣ దుమ్ము ధూళి లేకుండా గాలి వెలుతురు బాగా ఉన్న గదిలో ఉంచాలి.

♣ ఆహారం తేలికగా జీర్ణమయ్యే విధంగా మంచి పౌష్టికాహారం ఇవ్వాలి. ద్రవాహారం, బార్లీ గంజి, పాలు, మజ్జిగ, కొబ్బరినీళ్లు, గ్లూకోజ్, విటమిన్ ఎ సంప్లిమెంట్స్, జింక్ వంటి మినరల్స్, విటమిన్స్ ఇవ్వాలి.

♣ రోగి బైట తిరగకుండా విశ్రాంతి తీసుకోవాలి.

♣ ఏదైనా తిన్న వెంటనే నోరు శుభ్రంగా కడుక్కోవాలి. నోటిలో పొక్కులుంటాయి. ఉదయం, రాత్రి రెండుసార్లు బ్రష్ చేసుకోవాలి.

♣ గోరువెచ్చని పాలలో పసుపు కలిపి తాగాలి.

♣ వేపాకులు లేదా ఆలివ్ ఆకులు పేస్ట్ చేసి శరీరానికంతా పట్టించి అరగంట రిన తర్వాత గోరువెచ్చని నీళ్లతో స్నానం చేయించాలి. జ్వరం వుంటే వేపపసుపు నీళ్లతో అద్దిన తడిగుడ్డతో ఒళ్లంతా తుడవడం మంచిది. వారి పడక, దుస్తులు పరిశుభ్రంగా ఉంచాలి.

♣ పండ్లు ఆరెంజ్, ద్రాక్ష, చీనీ, ఉసిరి, తేనె, నిమ్మరసం ఇవ్వవచ్చు.

♣ పిల్లల్ని తగ్గేంత వరకు స్కూల్‌కి పంపరాదు. కంటికి సన్‌గ్లాసెస్ వాడాలి. కండ్లు పుసులు కట్టడం, వెలుతుర్ని చూడలేకపోవడం వుంటే రూమ్ డిమ్‌గా వుంచడం మంచిది.

♣ వ్యాధి లక్షణాలు తగ్గడానికి 7-10 రోజులు పడుతుంది. అంతవరకు విశ్రాంతి చాలా అవసరం. పిల్లల దగ్గర స్మోక్ చేయరాదు. వ్యాధ తీవ్రతని తగ్గించాలి. అంతేకాకుండా కాంప్లికేషన్స్ రాకుండా ఆరికట్టడం ముఖ్యం.

♣ ఎలర్జీ, ఆటిజిమ్, తీవ్ర అనారోగ్యం, కేన్సర్ వుంటే గర్భిణీలకు వాక్సిన ఇవ్వరాదు.

♣ పొంగు వచ్చిన తర్వాత తగ్గడానికి సరైన మందులు లేవు. అల్లోపతిలో జ్వరం తగ్గడానికి పారసిటమాల్ టాబ్లెట్స్ ఇన్ఫెక్షన్ తగ్గడానికి ఆంటిబయాటిక్స్ సిరప్‌లు వాడుతారు.

♣ చాలామంది మీజిల్స్ వచ్చినప్పుడు అమ్మవారికి కోపం వస్తుందని మందులు వాడక వేపాకుతో పథ్యం పెడతారు. అది చాలా తప్పు. కాబట్టి పొంగు వచ్చినపుడు తప్పక మందులు వాడాలి. లేకపోతే దానివల్ల ఏర్పడే దుష్ఫలితాల వల్ల బిడ్డ ఆరోగ్యం దెబ్బతినే ప్రమాద ముంది.

♣ పొంగు రాకుండా చిన్నప్పుడే టీకాలు ఇప్పించడం చాలా మంచిది. అన్ని క్లినిక్స్‌లో హాస్పిటల్స్‌లో పొంగు జ్వరం రాకుండా పసిపిల్లలకు తొమ్మిదవ మాసంలోనే మీజిల్స్ వాక్సిన్ వేస్తారు. దీనివల్ల జీవితాంతం పొంగురాదు. ఈ వ్యాధి నిరోధక శక్తి ఇంకా పెంపొందించడానికి బిడ్డకు 1 1/2 సంవత్సరంలో మీజిల్స్ వాక్సిన్ బూస్టర్ డోస్ ఇప్పించడం చాలా ముఖ్యం. అలా వేయించనివారు కనీసం వ్యాధి ప్రబలినపుడు వ్యాధి విరోధక టీకాలు ఇప్పించడం చాలామంచిది.

హోమియోచికిత్స: మీజిల్స్ రాకుండా ముందు జాగ్రత్తగా హోమియోలో మంచి మందులున్నాయి.

1. మార్బిలినం: 1 ఎం పొటెన్సీలో ఉదయం సాయంత్రం 5.6 మాత్రలు చొప్పున ఒక రోజు వేసుకోవాలి. అంతేకాకుండా కీలీమూర్ 12ఎక్స్ మాత్రలు మూడు రెండు పూటలా వారం రోజులు వాడితే దీన్ని సులభంగా అరికట్టవచ్చు. ఇది తరుణ వ్యాధి అయినా రోగి రోగ లక్షణాల్ని బట్టి ఈ కింది హోమియో మందుల్ని వైద్యపర్యవేక్షణలో వాడితే వ్యాధి తీవ్రత నుండి, వ్యాధి దుష్ఫలితాల నుండి బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

జలుబు, జ్వరం ఆకస్మాత్తుగా వస్తుంది. దప్పిక ఎక్కువ, ఆందోళన, భయం, అస్థిమితం, ముఖం ఎర్రగా కందిపోయి వున్న వారికి ఎకోనైట్ 30 పొటెన్సీలో 4 గంటలకు ఒక డోసు చొప్పున ఇస్తే రెండు రోజుల్లో దద్దు బైటికి వచ్చి జ్వరం తగ్గిపోతుంది. రోగికి మిగిలిన బాధలుండవు. వేసవి కాలంలో నిదానంగా ప్రబలే మీజిల్స్‌కు జెల్సీమియం 30 పొటెన్సీలో ఇవ్వాల్సి వుంటుంది. వీరికి జలుబు, ఒళ్లునొప్పులు, తలభారం, జ్వరం వుంటుంది. జ్వరం తలనొప్పి ఎక్కువగా వుంటే బెల్లడోనా బ్రయోనియా, ఫెర్రంఫాస్ ఇవ్వవచ్చు. కండ్ల నుండి ముక్కు నుండి నీళ్ల కారుతూ జలుబు, తుమ్ములు దగ్గు ఎక్కువగా వుంటే యుఫ్రేమియా, కాలీమూరె, నేట్రం మూర్ మందుల్ని లక్షణాల బట్టి ఇవ్వవచ్చు.

రాష్ వచ్చినపుడు ఇపెకాకి, పల్సటిల్లా కాలీసల్ఫ్ ఆంటిటార్ట్, సల్ఫర్ వాడవచ్చు. దద్దు నల్లబడి రక్తస్రావంతో ఉంటే ఆర్స్ఆల్బ్, లేకసిస్, టారెంట్యూలా మందుల్ని ఇవ్వవచ్చు. ఇవేగాక కేంఫర్, కాలీబైక్రోమికం, డ్రోసిరా మందుల్ని లక్షణాల్ని బట్టి వాడుకున్నచో మీజిల్స్‌ను సమర్థవంతంగా హోమియో మందుల ద్వారా 1-3 వారాల్లో ఆరికట్టవచ్చు.

వ్యాధి నిర్ధారణ: నోటిలో క్లాపిక్సో స్పాట్స్, జలుబు, దగ్గు, కండ్ల కలకతో నిర్ధారించవచ్చు.

టెంపరేచర్ కర్వ్: పొంగులో మొదటి రోజు జ్వరం ఎక్కువగా వుండి రెండవ రోజుకి తగ్గుతుంది. మళ్లీరాష్ వచ్చేముందు జ్వరం ఎక్కువగా వుండి, రాష్ తగ్గేటప్పుడు సడన్‌గా తగ్గి 7వ రోజుకి నార్మల్‌కి రావడం ఈ జ్వరం ప్రత్యేకత. పొంగు జ్వరం రాకుండా ప్రివెన్షన్‌గా పిల్లలకు వాక్సిన్ వేయించడం మంచిది. ❐



సమోసాలు

కావలసినవి

మైదా-500గ్రా, పచ్చిబఠాణీలు-ఒక కప్పు
కొబ్బరితురుము-అరకప్పు
పసుపు-ఒక టీస్పూన్, జీలకర్రపొడి-ఒక టీస్పూన్
కారం-అర టీస్పూన్
గరంమసాలా-ఒక టీస్పూన్
నూనె-తగినంత, ఉప్పు-తగినంత

తయారుచేసే విధానం

మైదాలో ఉప్పు, నీరు వేసి పిండి మృదువుగా వచ్చేలా కలిపి ఉంచుకోండి. రెండు టేబుల్‌స్పూన్ల నూనె వేడిచేసి అందులో పలుకుగా రుబ్బి ఉంచుకున్న బఠాణీలు, పసుపు, జీలకర్రపొడి, గరంమసాలా, కారం వేసి బాగా కలియబెట్టండి. అందులోనే కొబ్బరి, ఉప్పు, పంచదార వేసి బాగా కలిపి పక్కన పెట్టుకోండి. తరువాత మైదాని చిన్నముద్దలుగా తీసుకుని కొంచెం వెడల్పుగా గుండ్రంగా వత్తి అందులో రెండు టీస్పూన్ల బఠానీ కూరని పెట్టి చుట్టూ అంచులు జాగ్రత్తగా వత్తండి.

ఇలా తయారుచేసి పెట్టుకున్న అర్థచంద్రాకారపు సమోసాలని కాగిన నూనెలో వేసి ఎర్రగా వేయించండి. వేడివేడిగా ఏదైనా చట్నీతో తింటే ఈ చలికాలం చాలా బాగుంటుంది. ❐

కానుక

✪ కరివేపాకు మొక్కకు బియ్యం కడిగిన నీళ్ల గాని, అన్నం వార్చిన నీళ్లగాని పోస్తే కావలసినంత ఆరోగ్యం.

✪ కొన్ని ఆవాలనూ, నీళ్లనూ, మిక్సీలో వేసి పేస్టుగా చేసి, పూలకుండీలో మట్టిలో కలిపితే మొక్కలకు తెగుళ్లు రావడం, పురుగు పట్టడం ఉండకుండా ఉంటాయి.

✪ తులసీదళాలను రోజూ కొంచెం తింటుంటే కఫం, వాతము త్వరగా తగ్గుతాయి.

✪ పాలల్లో రెండు చుక్కల టించర్ వేసి చూడండి. మామూలుగానే ఉంటే మంచి పాలు. నీలిరంగుకి తిరిగితే కల్తీపాలు.

✪ కాళ్లు తుడుచుకునే గోనెసంచులు పీచు వస్తువులకు అడుగున కొంచెం టర్పెంటాయిలు చల్లితే క్రిములు చేరవు.

✪ ఆకుపచ్చ టమాటాలని బ్రౌన్‌సంచిలో ఉంచి చీకటిగా ఉంటే అల్మరాలో ఉంచితే 3,4రోజులు మెత్తబడకుండా ఉండిపోతాయి.


✪ సుగంధిపాలు, ధనియాలు, శొంఠి పొడికొట్టి ఆ పొడిని కషాయం కాచి అందులో పాలు పంచదార కలుపుకుని తాగితే శరీరము ఆరోగ్యంగా ఉంటుంది.

✪ ఉసిరికాయల పెచ్చుల చూర్ణము ఆవనూనెలో కలిపి ఒంటికి పట్టించుకుంటే వంటి దురదలు పోతాయి.

✪ ప్రతిరోజు అయిదారు వేపపళ్లు తింటే అన్నిరకములైన మూత్రవ్యాధులు తగ్గుతాయి.

✪ ఎండు ఖర్జూరపండ్లు పాలల్లో వేసుకుని ఆ పాలను తాగితే గొంతు బొంగురుపోతుంది. ❐

వ్యక్తిత్వముంటేనే గుర్తింపు



జయం వరించిన చోట అపజయం
ఆనందం ఉన్న చోట విచారం
సుఖం వర్ధిల్లిన తావున దుఃఖం. చీకటి వెల్లుల్లా ఉండేవే.
ఒకదాని వెంట ఒకటి రావటం ఎంత సహజమో...
ఒకేచోట చూడటం అంత సహజమే.

"నేను గెలుపొందాను" అంటే నా ప్రత్యర్థి ఓడినట్లే...

"నేను సాధించాను" అంటే సాధించలేకపోయినవారు, మనెదురుగా ఉన్నట్లే.

"నేను సుఖంగా, సౌకర్యంగా ఉన్నాను" అనుకుంటే అది లేని వ్యధార్తులు ఉన్నట్లే. వీటిని ఓ అహంకారపూరితమైన దృక్పథంతో చూస్తాం.

"నేను...నేను...నావరకు అనుకుంటే ఇది ఇరుకుగా ఉండే వ్యక్తిత్వపు పరిధి.

కాని దీనికి భిన్నంగా "నేను గెలుపొందాలి. ఎదుటివారూ గెలుపొందాలి"అనుకోవడం ఉత్తమ లక్షణం. ఎలా సాధ్యపడుతుంది? ఎవరో ఒక్కరేగా గెలిచేది? అనుభవించేది అని ముందుగా అనుకోవడమే నెగెటివ్ దృక్పథం సగటు మనస్తత్వం. విజయాలను పంచుకోవాలి. ఆనందాన్ని పంచుకోవాలి. అనుకునేది పాజిటివ్ మనస్తత్వం.

ఇద్దరు ప్రత్యర్థులు బరిలోకి దిగినప్పుడు విజయం ఒక్కరినే వరించి తీరుతుంది. పోరాటమూ విజయం కొరకే.

అయితే ఇరువురి ప్రత్యర్థుల్లోనూ ఎవరికి వారు జయించాలనుకోవడం అత్యంత సహజమైంది. ఆ సమయంలో ఎదుటి వారు గెలవాలి అనుకోవడం ఎంత అవివేకమో గెలిచిన పిదప నా అంతవారు లేరు నేనే గొప్ప అనుకోవడము సంకుచిత మనస్తత్వాన్నే సూచిస్తుంది. వివేక రాహిత్యాన్ని చూపెడుతుంది.

పోటీకి ముందు ఇరువురి ప్రత్యర్థుల్లోనూ స్పోర్టివ్‌నెస్ కన్పించే రీతి ఉంటుంది. పోటీ తరువాత కూడా విషెస్ చెప్పుకుంటారు. అది స్పోర్టివ్‌నెస్.

కానీ వరించిన విజయమే స్థిరం అనుకుంటే అంతకన్నా ఇరుకు మనసు మరొకటుండదు.

కాలం వేగం పుంజుకొంటోంది. సరికొత్త పుంతలు, విధానాలు, రూపకల్పనలు చోటు చేసుకుంటున్నాయ్. నిముషానికో క్రొత్తకోణం.

నిన్నటి కొత్తదనం ఈనాడు వెగటవుతుంది. నేటి విజయం రేపటి పాతరికార్డుల్లో ధూళి ధూసరం కావచ్చు. చరిత్ర చెప్పే సత్యమే ఇది. ది గ్రేట్ ఎంపరర్ ఒజిమాండియక్స్ సువిశాల సామ్రాజ్యాధినేత నియంత. ఎన్నో విజయాలను చవిచూసి ఎప్పటికీ నిలిచిపోయే లాగున శిలాశాసనాలు వ్రాయించుకున్నాడు. ఏడి? ఆ నియంత?-ఏదీ ఆ సామ్రాజ్య వైభవాలు? విశ్వవిజేత అలెగ్జాండర్ ఏం మూటకట్టుకునిపోయాడు?

చివరిదశలో చేతులుపైకి సాచి సాధించింది శూన్యమన్న సత్యాన్ని లోకానికి సాటాడు. వారి విజయ శాసనాలు సైతం కాలగర్భంలో కల్సిపోయాయి. విజయం మనసుకు ఓ టానిక్ లాంటిది. ఆయుర్దాయం పెంచేది. ఉత్తేజితం చేసేది. మత్తును కల్గించకూడదు. అహాన్ని పెంచకూడదు. వినమ్రత అవసరం. ఎంత సాధించినా, ఎంత ఎత్తుకు ఎగిరినా చెరిగిపోని స్థితప్రజ్ఞత. సంయమనస్థితి అవసరం. ఒదిగి ఉండే సంస్కారం అవసరం.

తను పాలకుడు-మిగిలినవారు పాలితులు
తను దైవం-ఇతరులు పూజించేవారు
తను గొప్ప-ఇతరులు అల్పులు
అని భావించకొనడమే అల్పమైన వ్యక్తిత్వం

అందరితో తానూ ఒక్కరు. నా విజయమే నల్గురి విజయం అంటూ నమ్రతను చూపే సంస్కారయుక్తమైన భావశీలం గలవారే నిజమైన విజయులు. ❐

వార్తాఫలం

మేషం: వృత్తి వ్యాపారాల్లో సామాన్య ధనలాభాదులను పొందుతారు. మానసిక చంచలత్వానికి అవకాశం. వస్తు, వస్త్ర భూషణములు. నూతన వస్తువులు రావడం వల్ల ఆనందంగా గడుపుతారు. జాయింటు వ్యవహారాలు. వ్యూహరచనలు చేస్తారు.

వృషభం: మానసిక చింత, సామాన్య ధనలాభాలను పొందుతారు. మొండివాళ్ళని ఒప్పించవలసిన బాధ్యత మీపై పడుతుంది. విదేశీ ప్రయాణాలు పాస్‌పోర్ట్ వీసా మొదలైన విషయ వ్యవహారాలు అనుకూలిస్తాయి.

మిథునం: వృత్తియందు ధనలాభాలు, సంఘగౌరవం సమస్యలకు అవకాశం. పారిశ్రామిక వేత్తలకు నేడు అనుకూలం. కుటుంబంలోని వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధను కనబరచవలసి ఉంటుంది. ఆర్థికంగా చెప్పుకోదగిన ఇబ్బందులేవీ ఏర్పడవు.

కర్కాటకం: ఉద్యోగంలో ప్రమోషన్స్, ధనలాభాలను పొందుతారు. వివాదాలను ఆదిలోనే పరిష్కరించుకుంటారు. అంతేకాక వివాదాలకు దూరంగా వుంటారు. ప్రైవేటు ఉద్యోగస్తులకు నేడు అనుకూలంగా ఉంటుంది.

సింహం: వ్యాపారంలో ధనలాభాలు, కొత్త విషయాలపై చర్చలు. లాభాలు కలుగును. సంతానాది సుఖములు. భాషాపరమైనటువంటి ఇబ్బందులు ఏర్పడతాయి. ఈ రాశి స్త్రీలకు నేడు అనుకూలం.

కన్య: గృహసౌఖ్యం, వాహనయోగం, ఆరోగ్యం. మంచి కీర్తి. ఉద్యోగాభివృద్ధి. చేపట్టిన కార్యక్రమాలను సకాలంలో పూర్తిచేయగలుగుతారు. రావలసిన సొమ్ము అందుతుంది.

తుల: రుణాల బాధకు అవకాశం. సామాజిక సంఘర్షణలు. వ్యాపారంలో ధనవ్యయానికి అవకాశం. మీ స్థాయి గౌరవం పెంపొందుతాయి. కొనుగోలు అమ్మకాలలో మెలకువలు పాటించండి. కీలక వ్యవహారాలలో సొంత నిర్ణయాలు తీసుకోవడం మంచిది.

వృశ్చికం: ఉద్యోగాభివృద్ధి, ప్రయత్నకార్య సిద్ధి. వృత్తి వ్యాపారాలలో సామాన్య ధనలాభాలను పొందుతారు. ఆదాయ మార్గాలు కలిసి వస్తాయి. మీరు శత్రువులు అని భావిస్తున్నవారు శత్రువులు కారన్న నిజాన్ని తెలుసుకుంటారు.

ధనుస్సు: శారీరక శ్రమ, భార్యాపుత్ర విరోధాలకు అవకాశం. వృత్తియందు సంతోష లాభాలు. కొత్త పరిచయాలు, స్నేహాలు వృద్ధి చెందుతాయి. గృహోపకరణాలను కొనుగోలు చేస్తారు. ఇతరులకు మీ సలహాలను అందిస్తారు.

మకరం: కీర్తి, సంఘ గౌరవం, వృత్తియందు ధనలాభాలను పొందుతారు. యత్నకార్య జయం. చర్చలు, మిత్రులరాక మొదలైన వ్యవహారాలు కాలక్షేపానికి కారణం అవుతాయి.

కుంభం: సంఘంలో పలుబడి, గౌరవ మర్యాదలు పొందుతారు. మనస్పర్థలను రూపుమాపుకోవడానికి చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి. విద్యార్థులకు శ్రమాధికం. ఆదాయాన్ని దమించి ఖర్చులను కలిగి ఉంటారు.

మీనం: ప్రయాణాల్లో శ్రద్ధ అవసరం. ధనలాభాలను పొందుతారు. కావున వాహనాన్ని నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలను పాటించగలరు. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటారు.


- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

తెలుగు సినిమా ఇండస్ట్రీకి చేయూత

సినీ, రాజకీయప్రముఖుల సమక్షంలో సంతోషం 15వ వార్షికోత్సవ: సౌత్ ఇండియన్ ఫిల్మ్స్ అవార్డుల ప్రదానం వైభవంగా జరిగింది.. ఇక్కడి గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో విశేషం సంఖ్యలో ఫిల్మ్ అభిమానులు పాల్గొన్నారు.. ఈ ఏడాది ఉత్తమ నటుడిగా నాగచైతన్య (ప్రేమమ్) ఎంపికయ్యారు.. ఉత్తమ దర్శఖుడిగా సరైనోడు చిత్రానికి బోయపాటి శ్రీను, స్టార్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.







ఉత్తమ నటిగా సమంత కథానాయికతగా నటించిన 'అ..ఆ' చిత్రానికి దక్కింది.. ఉత్తమ దర్శకుడిగా సరైనోడు చిత్రానికి బోయపాటి శ్రీను తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.. ఇక ఉత్తమ చిత్రం అవార్డును జాతీయ అవార్డుతో సంచలన సృష్టించిన 'పెళ్లిచూపులు' చిత్రం కైవసం చేసుకుంది.. ఆ చిత్ర నిర్మాత రాజ్ కందుకూరిబోయపాటిచేతుల మీదుగా అందుకున్నారు.దాసరి నారాయణరావు స్మారక అవార్డు అల్లు రామలింగయ్య స్మారక అవార్డులతో పాటు ఇతర భాషలకు చెందిన నటీనటలను సంతోషం అవార్డులతో ఘనంగా సత్కరించారు. కాగా బ్యూటీఫుల్ హీరోయిన్లు మన్నారా చోప్రా, రిచా పనయ్, అనసూయ స్పెషల్ ఫెర్ఫామెన్స్‌తో వేడుకకు మరింత శోభ తెచ్చారు. అవార్డుల ప్రదానం అనంతరం హీరో నాగచైతన్య మాట్లాడుతూ, 15 ఏళ్లుగా సంతోషం వార్షికోత్సవాలను క్రమంతప్పకుండా నిర్వహించటం అంటే చిన్న విషయం కాదని, ప్రతి ఏటా సంతోషం వార్షికోత్సవాలు ఎక్కడా తగ్గకుండా సురేష్‌గారు ఎంతోగొప్పగా చేస్తున్నారని అన్నారు. అందుకు చాలా సంతోషంగా ఉందని, తనకు ఈ అవార్డు దక్కిందంటే కారణం నేను కాదు.. ప్రేమమ్ సినిమానే అన్నారు.. మలయాళ ం వెర్షన్ తనను సినిమా చూసిన ఆడియన్స్‌నుఎంతో ఇన్‌స్పైర్ చేసిందన్నారు.. క్రిటిక్స్‌కూడ ఎంతో ఎంకరేజ్ చేశారన్నారు. అందుకే ఈ అవార్డు వచ్చిందన్నారు.. అలాగే సమతం ఇంటి నిండా అవార్డులేనని అయితే ఇపుడు ఆజాబితాలో సంతోషం అవార్డు కూడ చేరిందన్నారు. దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ, సంతోషం 15 సంవత్సరాలు పూర్తిచేసుకుని16వ ఏడాదిలోకి అడుగు పెట్టటం చాలా సంతోషంగా ఉందన్నారు.. ఇలాగే సురేష్‌గారు మరిన్ని వార్షికోత్సవాలు జరపాలన్నారు. మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ, పెద్దలు రామానాయుడు, కృష్ణ, ఎఎన్నార్,ఎన్టీఆర్ వంటి దిగ్గజాల కృషి వల్ల తెలుగు సినిమా ఇండస్ట్రీ చెన్నై నుంచి హైదరాబాద్‌కు తరలిరావటం జరిగిందన్నారు. వాళ్ల కృషి ఎన్నటికీ మరువలేనిదని అన్నారు. ఇక తెలుగుసినిమా ఇండస్ట్రీ రోజురోజుకీ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు.. ఇవాళ తెలుగు ఇండస్ట్రీ అంటే ప్రపంచం మొత్తం తెలిసిందన్నారు.. దానికి కారణం బాహుబలి సినిమా.అన్నారు..ఇలాంటి సినిమాలు మరిన్ని రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.. కొత్తవాళ్లు సక్సెస్ అవుతున్నారన్నారు. అందువల్ల ఉపాధి కూడ పెరుగుతుందన్నారు. ఇది ఇండస్ట్రీకి శుభసూచికమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి సినిమా ఇంద్రస్టీకి ఎప్పటికీ సహకారం ఉంటుందన్నారు.. సంతోషం గురించి మాట్లాడుతూ చిన్నవాడైన సురేష్ పెద్దసాహసాలు చేస్తుంటాడని, జర్నలిస్టుస్థాయి నుంచి ఈ రేంజ్‌కి వచ్చాడంటే అతను ఏ స్థాయిలో కష్టపడ్డాడో అర్ధమవుతుందన్నారు.. 15ఏళ్లుగా అవార్డులు అందజేయటం చిన్న విషయం కాదని, కానీ అన్నీ తానే అయి చేసుకోవటం మరో గొప్ప విషయమన్నారు.. ఎపి మంత్రి గంటాశ్రీనివాసరావు మాట్లాడుతూ, వైజాగ్‌లో కూడ ఫిల్మ్ ఇండస్ట్రీ అభివృద్ధి పరిచే దిశగా ఆలోచనచేస్తున్నామన్నారు. అక్కడ అందమైన లొకేషన్స్ ఉన్నాయని, 20శాతం సినిమా షూటింగ్‌లుఅక్కడ కూడ చేయాలని దర్శక, నిర్మాతలను కోరుతున్నానని అన్నారు. సింగిల్‌విండో అనుమతులిస్తామని అన్నారు. ఎంపి మురళీ మోహన్ మాట్లాడుతూ, దేశంలో ఫిలిం ఫేర్ తర్వాత సౌత్‌లో ఇంత గ్రాండ్‌గా అవార్డులు అందించేది ఒక్క సంతోషం మాత్రమే అన్నారు.. దాసరిగారి పేరిట అవార్డుల అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.. తొలి ఏడాదే దాసరి స్మారక నటుడు అవార్డు తనకు రావటం చాలా సంతోషంగా ఉందన్నారు.





మళ్లీ శృతి కలుపుతోందా?

బాలీవుడ్ హీరోయిన్లు మాదిరి కాకుండా మన మసౌత్ హీరోయిన్లు వాళ్ల సొంత విషయాలను చాలా జాగ్రత్తగా సమయంచూసి బయటపెడుతూ ఉంటారు.. అందరికీ తెలిసినా కూడ వాటిని పబ్లిక్‌లో ఎక్కువగా మాట్లాడటానికి ఇష్టపడరు.. ఇపుడు ఉన్న సౌత్ హీరోయిన్లు ఇందరిలో హిట్లు ఫ్లాపు రుచి అంటే ఏంటో శృతి హాసన్‌కు బాగా తెలుసని అంటారు.. శృతి ఇపుడు తన కెరీర్‌ను ఎలా మలచుకోవలో ప్లాన్ చేసుకుం టోంది.. సంఘమిత్ర సినిమా వివాదం నుండి ఇపుడే బయటపడిన శృతి మళ్లీ వార్తల్లోకి వచ్చింది.. ఈ మధ్య ఒక ఎయిర్‌పోర్టులో మళ్లీ తన ఫారిన్ ఫ్రెండ్‌తో కన్పించింది.. దీంతో మీడియా కెమెరాలు చుట్టూముట్టి క్లిక్కు మన్పించాయి.. ఇదిలా ఉంటే తెలుగులో వచ్చిన కాటమరాయుడు అలాగే హిందీలో వచ్చిన బెహేన్ హోగి తేరిసినిమాల తర్వాత తమిళ చిత్రాలపై ఫోకస్‌పెటి ్టంది. తమిళ స్టార్‌హీరోలు విజయ్, అజిత్, కుమార్‌లతో రెండు సినిమాల్లో నటిస్తోంది శృతి.

రానా లాంటి వ్యక్తి తెలుగు తెరకు అవసరం

రానా కాజల్, కేథరిన్ హీరోహీరోయినుల్గఆ సురేష్‌ప్రొడక్షన్స్ , బ్లూ ప్లానెట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బేనర్‌పై రూపొందిన చిత్రం 'నేనే రాజు నేనే మంత్రి' ఆగస్టు 11న విడుదలైంది.. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడారు..సినిమాను ఇంత పెద్దహిట్‌చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు అని తెలిపారు.. రానాను ఏకోణంలో చూసినా నటుడే కనబడుతున్నాడని అన్నారు. పరుచూరి గోపాల కృష్ణ మాట్లాడుతూ, ఎన్టీఆర్ గారి తర్వాత మమ్మల్ని ముందు నడిపించిన వ్యక్తి రామానాయుడు అన్నారు. ఇవాళ ఆయన ఉండుంటే ఎంతో ఆనందపడే వారని అన్నారు. తేజ మాట్లాడుతూ, ముందు కథ అనుకోగానే ముందు రానాను కలిసి కథ చెప్పగానే ఎప్పుడు సినిమా చేస్తున్నాం..అని అన్నారన్నారు.. మన స్టార్ హీరోలు నెగెటివ్ రోల్స్ చేసే మనకు నచ్చదు అని కారణం వారి ఇమేజ్.. రానాకు ఇమేజ్ గొడవలేదని అన్నారు.ఇలాంటి పర్సన్ తెలుగు సినిమాకు ఎంతో అవసరం అని అన్నారు. రానా మాట్లాడుతూ, రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా రూపొందించిన చిత్రమిదని అన్నారు.. భార్యాభర్తల మధ్య ప్రేమ కథను ఇలా చేయటం కొత్తగా అన్పించిందన్నారు..



'ప్రాజెక్ట్ జడ్' సెన్సార్ పూర్తి

సందీప్‌కిషన్, లావణ్య త్రిపాఠజ , జాకీష్రాఫ్ ప్రధాన పాత్రల్లో సివి కుమార్ దర్శకత్వంలో తమిళ్‌లో తెరకెక్కిన మాయావన్ చిత్రాన్ని ప్రాజెక్టు జడ్ గా



ఎస్‌బికె ఫిలింస్ కార్పొరేషన్‌లో ఎస్‌కె బషీద్ సమర్పణలో నిర్మాత ఎస్‌కె కరీమున్నీసా తెలుగు ప్రేక్షకులకు అందించనున్నారు.. అచిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుని సెప్టెంబర్ ప్రథమార్ధంలో ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఈసందర్భంగా చిత్ర సమర్పకుడు ఎస్‌కె బషీద్ మాట్లాడుతూ, అద్యంతం ఆసక్తి కల్గించే ఉత్కంఠతో తెరకెక్కిన మాయావన్ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు ప్రాజెక్ట్ జడ్ ఎగా అందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.. సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయని చిత్రంలో సందీప్‌కిషన్, లావణ్యత్రిపాఠి, జాకీష్రాఫ్ పాత్రలు మరో హైలెట్‌గా ఉంటాయన్నారు.. సెప్టెంబర్ ప్రథమార్ధంలో చిత్రాన్ని రిలీజ్ చేయనున్నామన్నారు..

బ్రూస్‌లీ పంచ్‌లకు స్వరాలు

హాలీవుడ్‌లో ఎంతోమంది చేద్దాం అనుకుని డ్రాప్ అయిన సినిమ ఏదైనా ఉందా అంటే. అది ఖచ్చితంగా బ్రూస్‌లీ సినిమా అనే చెప్పాలి.. అలాంటి టైమ్‌లో మన ఇండియన్ డైరెక్టర్ శేఖర్ కపూర్ ,.ఇపుడు లిటిల్ డ్రాగన్ పేరుతో బయోపిక్ తీస్తున్నారు.. ఇది నిజంగానే పెద్దవిష యమే.. బ్రూస్‌లీ అసలు హాంకాంగ్ నుంచి అమెరికా వెళ్లటం, మధ్యలో మార్షల్



ఆర్ట్స్ నేర్చుకరోవటం, స్టంట్‌మ్యాన్‌గా వచి ్చహీరో అవ్వటం, దర్శకుడు అయ్యి మైండ్ బ్లోయింగ్ సినిమాలు తీయటం ప్రొడ్యూస్ చేయటం.. చారిటీలో పాల్గొ నటం.. పెళ్లి పిల్లలు అనుకోకుండా చనిపోవటం.. వటి ప్రతిఅంశాన్ని శేఖర్ కపూర్ తెరకెక్కిం చను న్నారట.. అయితే ఈసినిమాకు స్వరాలు ఎవరు సమకూ రుస్తారు అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్న టైంలో ఈసినిమాకు ఎఆర్ రెహ్మాన్ ముందు కొచ్చారు. ఇల్‌రెడీ రెండు సార్లు ఆస్కార్ గెలుచుకున్న రెహ్మాన్ ..ఇపుడు మరోసారి హాలీవుడ్‌కు తన సత్తా చాటే పనిలోబిజీగా ఉన్నారు.

'ఒరేయ్ నిన్నే' గీతాలు విడుదల

ఎస్‌వికె సినిమా బేనర్‌పై భరత్, సృష్టిహీరో హీరోయిన్లుగా రూపొందతున్న చిత్రం ఒరేయ్ నిన్నే.. వ ంశీకృష్ణ నిర్మాత.. సత్యచల్లకోటి దర్శకుడు. శేఖర్ చంద్ర సంగీతం అందించిన ఆడియోను హైదరాబాద్‌లో నిర వ్వహించారు.. మంత్రి తలసాని, ఎపి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, అనిల్‌రావిపూడి, కోన వెంకట్ తదితరుల పాల్గొన్నారు. నిర్మాత వంశీకృష్ణ మాట్లాడుతూ, మా బ్యానర్‌లో చేసిన సినిమాల్లో సోలో నాకు బాగా నచ్చిందన్నారు. ఓయ్ నిన్నే సినిమా సోలో కంటే బాగుంటుందని అన్నారు. కొత్తవారితో చేసిన ఈ ప్రయత్నంను దర్శకుడు సత్య సినిమాను చక్కగా తెరకెక్కిం చారన్నారు. దర్శకుడు సత్యచల్లకోటి మాట్లాడుతూ, ఈసినిమాను తెరకెక్కించటంలో అందరూ ఎంతగానే సహకరించారన్నారు. హీరో భరత్, చంద్రసిద్దార్థ్, కృష్ణచైతన్య, డైరెక్టర్ మహేష్, శేఖర్‌చంద్ర, రామజోగయ్యశాస్త్రి, అనిల్ రావిపూడి మాట్లాడారు.



గుడ్ బ్యాడ్ అగ్లీ

నటుడిగా, మాటల రచయితగా పరిచమైన హర్షవర్ధన్ దర్శకుడిగా మారా రు.. అంజిరెడ్డి ప్రొడక్షన్, ఎస్‌కె. విశ్వేష్‌బాబు సమర్పణలో హర్షవర్ధన్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం గుడ్ బ్యాడ్ అగ్లీ . అంజిరెడ్డి నిర్మాత, మురళి, శ్రీముఖి హీరోహీరోయిన్లుగా నటించారు. హర్షవర్ధన్ దర్శకత్వంతోపాటు ఈసినిమాకు సంగీతం కూడ అందించటం విశేషం.. ఈసినిమా ఫస్ట్‌లుక్ విడుదల కార్యక్రమం ఆదివారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగింది. హర్షవర్ధన్ మాట్లాడుతూ,



నేను నటుడిగా , మాటల రచియతగా అందరికీ సుపరితమని, గుండెజారి గల్లంతైయ్యిందే. మనం సినిమాలకు సంభాషణలు రాయటం మంచి పేరు తెచ్చాయన్నారు.. సాధారణ:గా పెళ్లిని ఘనంగ ఆచేయటం చూస్తుంటా, షష్టిపూర్తి కార్యక్రమాలు జరగటమే లేదు. ఆశించటం కూడ తప్పే అవుతుంది. కానీ పెళ్లి సైలెంట్‌గా జరగాలి, పష్టిపూర్తి ఘనంగా జరగాలనే ఆలోచన నుండి ఈ సినిమా కథ పుట్టిందన్నారు..పోస్ట్ ప్రొడక్షన్ పనులుపూర్తికావచ్చాయని ఈసినిమా ఇంత బాగా పూర్తవ్వటానికి నేను చెప్పిన బడ్జెట్‌ను నమ్మి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమా చేసిన విశ్వేష్‌గారికి ధన్యవాదాలు అని చెప్పారు.. విశ్వేష్‌మాట్లాడుతూ, హర్షవర్ధన్ గారికి స్టోరిపై ఉన్న కాన్ఫిడెంట్ చూసే ఓ నమ్మకంతో ఈసినిమాను నిర్మించాలని నిర్ణయించామని అన్నారు.. శ్రీముఖి మాట్లాడుతూ, జెంటిల్‌మెన్ సినిమా తర్వా తనాకు స్పెషల్ సాంగ్స్ స్పెషల్ అప్పియరెన్స్‌అ వకాశాలు చాలానే వచ్చాయని,అయితే నేనే త్వరత్వరగా సినిమాలు చేసేసి స్థిరపడిపోవాలని అనుకోవటం లేదన్నారు.. నేను ఇపుడున్న పొజిషన్‌లో హ్యాపీగా ఉండటం వల్ల నచ్చిన కథలనే ఒప్పుకుంటున్నాని తెలిపారు.. కార్యక్రమంలో కిషోర్, మురళి, సంతోష్, సురేష్ శ్రీధర్, కమల్ టిఎస్ఆర్ తదితరులు మాట్లాడారు..

డొల్ల కంపెనీల్లో వీరే కింగ్‌మేకర్లు!

బాలీవుడ్‌సంస్థలు, స్టాక్‌బ్రోకర్లు, బిల్డర్లు..

న్యూఢిల్లీ, ఆగస్టు 13: కార్పొరేట్ వ్యవహారాలమంత్రిత్వశాఖ గుర్తించిన షెల్ కంపెనీల్లోనే స్టాక్‌బ్రోకర్లు, బిల్డర్లు, బాలీవుడ్ సంస్థలు ఎక్కువ పెట్టుబడులు పెడుతున్నట్లు అంచనా. డొల్లకంపెనీలను సృష్టించి వాటిని జాబితాచేయడం అధికారికంగా తమనల్లధనాన్ని వీటిద్వారా బదిలీలుచేయడంద్వారా చట్టబద్ధంచేసుకుంటున్నట్లు సెబీ గుర్తించింది. నల్లధనం కట్టడికి సుప్రీం నియమించిన సిట్ కమిటీ సిఫారసులు, సెబీసిట్ ఇతరదర్యాప్తు సంస్థల సంయుక్త పరిశీలనలతో షెల్ కంపెనీల బండారం బైటపడింది. ప్రస్తుతం ఈ మూడు రంగాలపైనే ఎక్కువగా బహుళదర్యాప్తు సంస్థలు కన్నేశాయి. సెబీ 331 కంపెనీలకు సంజా యిషీలు జారీచేసిన సంగతి తెలిసిందే. మొత్తం 100కుపైగాజాబితాకాని సంస్థలపై ఇప్పటికే క్రమశిక్షణ కార్యాచరణ ప్రారంభించారు ఈకంపెనీలే స్టాక్స్‌లో ట్రేడింగ్ జరిపి మనీలాండరింగ్ కార్యకలాపాలకుపాల్పడినట్లు సెబీ, ఇతర దర్యాప్తు సంస్థలు భావిస్తున్నాయి.మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ వీటి ట్రేడింగ్‌లపై ఆంక్షలు విధించడం ప్రతినెలలో మొదటిసోమవారం మాత్రమే ట్రేడింగ్‌కు అనుమతించడం వంటి ఆంక్షలు కొంతమేర డొల్ల కంపెనీలను, ఆపై నల్లధనం కార్యకలాపాలను కట్టడిచేయగలిగిందన్న వాదన వినిపిస్తోంది. అయితే వీటిలో అత్యధికంగా తాము ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు, నియమనిబంధనలు ఉల్లంఘనకు పాల్పడలదేని ప్రకటించాయి. సెబీనోటిఫికేషన్‌పై తీవ్ర నిరసన వ్యక్తంచేశాయి. అనేకమంది చిన్న స్టాక్‌బ్రోకింగ్ సంస్థలు కూడా ఈ అనుమానిత డొల్లకంపెనీల జాబితాలో ఉన్నాయి. అలాగే మరికొందరుబ్రోకర్లపైకూడా నిఘాసంస్థలు కన్నేసాయి. మార్కెట్లలో కొన్ని కంపెనీల షేర్లు అనూహ్యస్థాయికి పెరగడం, కొనుగోళ్ల ఒక్కసారిగా ఊపందుకోవడం వంటి అంశాలను సందేహించింది. అందువల్లనే ముందుగా 331 డొల్లకంపెనీల ట్రేడింగ్‌ను పరిమితం చేసినట్లు చెపుతోంది. ప్రస్తుతం ఈ సంస్థల కార్యకలాపాలను ఐటిశాఖ, ఇడి, తీవ్రస్థాయి ఆర్థికనేరాలవిభాగం సంస్థలు దర్యాప్తులు చేస్తున్నాయి. ఈ సంస్థల వెనుక భారీఎత్తున నల్లధన కార్యాచరణ



కనిపిస్తున్నట్లు సెబీ సిబ్బందే సందేహాలువ్యక్తంచేస్తున్నారు. పెద్దనోట్ల రద్దు తర్వాత ఈ కంపెనీల్లో కొన్ని భారీ ఎత్తున నగదు లావాదేవీలెకుకూడా నిర్వహించాయి. సంఘటితంగా దర్యాప్తుల ద్వారాసెబీ, ఇతర దర్యాప్తుసంస్థలు తాము రాబట్టిన వివరాలను పరస్పరం చర్చించుకుంటున్నాయి. మొత్తం 500కుపైగా సంస్థలపై బహుళ సంస్థల దర్యాప్తులు కొనసాగుతున్నాయి. దర్యాప్తులు ముగిసేనాటికి కొన్ని భారీ సంస్థలపై కూడా చర్యలుతీసుకునే అవకాశం ఉంది.

రియల్‌ఎస్టేట్; కమోడిటీస్, స్టాక్‌బ్రోకింగ్, ఫిలిం టెలివిజన్ వంటి వాటితోపాటు ప్లాంటేషన్, నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి వాటిలో లావాదేవీలకు షెల్‌కంపెనీలుగా వ్యవహరిస్తున్నట్లు తేలింది. వీటిలో ఎక్కువ కంపెనీలు స్టాక్‌ఎక్ఛేంజిల్లో కూడా నమోదయ్యాయి. దీనివల్ల మనీలాండరింగ్‌కు ఎక్కువ అవకాశం కలుగుతోంది. చట్టవ్యతిరేకంగాను, అక్రమపద్ధతుల్లో సేకరించిన సొమ్మును మార్కెట్లలోపెట్టుబడు లపెట్టడంద్వారా ఒక్కసారిగా భారీ మొత్తం వైట్‌గా మారిపోతున్నది. అలాగే ఈ డొల్లకంపెనీల్లో ప్రైవేటు ఈక్విటీ పెట్టుబడుల రూపంలో ఉన్న ఫండ్స్‌పై కూడా దృష్టి పడింది. సంజాయిషీలుజారీచేసిన కంపెనీల్లోను, గుర్తించిన డొల్లకంపెనీల్లో కొన్నింటిని ఇప్పటికే రద్దుచేస్తే మరికొన్ని పొంతన లేని రికార్డుల వివరాలతో తప్పించుకునేమార్గాలు అన్వేషిస్తున్నాయి. మొత్తం 107 జాబితాకాని సంస్థలకు సంజాయిషీనోటీసులు జారీచేసింది. ఈ నోటీసులు కూడా కేవలం మూడు కీలకరంగాల్లోని సంస్థలకు మాత్రమే అందాయి. అసలు ఈ కంపెనీలు ముందు ఆడిటర్ సర్టిఫికేట్లను అందించాలి. వార్షికరిటర్నుల దాఖలు, పెండింగ్ వివాదాల స్థితిగతులు, కంపెనీలచట్టంప్రకారం అమలుచేసిన ప్రభుత్వ నిబంధనలు వంటి వాటినివేదికలు తక్షణమే అందించాలని సెబీ కోరింది.

విలీనమా..మూసివేయడమా?

3 సంస్థల భవిష్యత్తుపై అధ్యయనం

న్యూఢిల్లీ, ఆగస్టు 13: వాణిజ్యమంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్న స్టేట్‌ట్రేడింగ్‌కార్పొరేషన్, ప్రాజెక్టు అండ్ ఎక్విప్‌మెంట్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మెటల్స్ అండ్ మినరల్స్ ట్రేడింగ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా భవిష్యత్తుపై పూర్తి అధ్యయననివేదిక అందించాలని ఆదేశించింది. ఈమూడు సంస్థలుమంత్రిత్వశాఖపరిధిలో పనిచేస్తున్నాయి. ఇందుకోసం వాటిపై సమగ్ర అధ్యయనివేదిక కోరుతూ ఒక ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించినట్లు మంత్రిత్వశాఖ వెల్లడించింది. వీటిని మూసివేయడమా లేక విలీనం చేయడమాఅన్న అంశంపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరినట్లు తేలింది. అంతేకాకుండా వాటి రాబడులు వివరాలు, వాటి సామర్థ్యం, ఈమూడు ట్రేడింగ్ సంస్థల క్షీణించిన ఆర్థికపరిపుష్టి వంటి వాటిపై నివేదికలు కోరింది. రేటింగ్స్ సంస్థ క్రిసిల్ వీటిపై అధ్యయన నివేదికను కోరింది.

ఆతర్వాత మంత్రిత్వశాఖ తుదినిర్ణయం తీసుకుంటుంది. పిఇసి వాణిజ్యమంత్రిత్వ శాఖ పరిధిలోనే ఉండగా ప్రభుత్వానికి ఎంఎంటిసి, ఎస్‌టిసిల్లో 90శాతం వాటాలున్నాయి. ఎంఎంటిసి, ఎస్‌టిసిలను 1963వ సంవత్సరం, 1956వ సంవత్సరాల్లో ఏర్పాటు చేసారు. ఎస్‌టిసినుంచి వేరుచేసి పిఇసిని 1971-72లో ఏర్పాటుచేసారు.

సరళీకృత విధానాలవల్ల ఎంఎంటిసి, ఎస్‌టిసిలు తమ బిజినెస్‌ను నష్టపోతున్నాయి. ఎంఎంటిసి నాన్‌ఫెర్రస్ లోహాలు, ఎరువుల ఎగుమతి దిగుమతులకు ఉపయోగపడుతోంది. ఎస్‌టిసి నిత్యావసరమైన ఉత్పత్తుల దిగుమతులకు వినియోగిస్తున్నారు. గోధుమలు, పప్పుదినుసులు, చక్కెర, వంట నూనెలను దిగుమతి చేసుకుంటుంది. ఇకప్రాజె క్టులు ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్ స్వతహాగానే యంత్రసామగ్రి ఎగుమతులు, దిగుమతులు, రైల్వే యంత్ర సామగ్రికొనుగోళ్లకు ఉపయోగిస్తారు. సరళీకృత విధానాల తర్వాత ప్రభుత్వం చేపట్టిన విధానం వల్ల ఈ ప్రభుత్వసంస్థలు తమ ప్రాభవాన్ని కోల్పోతున్నాయి.

అగ్రోఉత్పత్తులు, పప్పుదినుసులు ఎగుమతి దిగుమతులకు మాత్రమే ఇవి ఉపయోగపడుతున్నాయి. 2016-17లో ఎంఎంటిసి రూ.30 కోట్ల నష్టం చవిచూసింది. ఎస్‌టిసి కూడా రూ.16.5కోట్ల నష్టాలు చవిచూసింది. ఏటికేడాది భారంగా పరిణమిస్తున్న ఈ సంస్థల భవిష్యత్తుపై సమగ్ర అధ్యయననివేదికకోసం క్రిసిల్‌ను వాణిజ్య మంత్రిత్వ శాఖ ఎంపికచేసింది. ఇప్పటికే లాభదాయకత తక్కువ ఉన్న సంస్థలపై నీతి ఆయోగ్ ఒక అధ్యయననివేదికను కేంద్రానికి అందించిన సంగతి తెలిసిందే.

ఇక పెట్టుబడుల ఉపసంహారణ లక్ష్యంచేరుకునేందుకు మరికొన్ని లాభదాయక సంస్థల్లోని వాటాలను ప్రభుత్వం విక్రయిస్తున్నది. ఇందుకు ఐపిఒలు, ఆఫర్‌ఫర్‌సేల్‌రూట్లలో వాటాలు విక్రయించి సొమ్ముచేసుకుంటున్నది. ఇక తాజాగా నష్టదాయక సంస్థలను మూసివేయాలా లేక విలీనం చేయాలా అన్న అంశాలపైనే ఎక్కువ దృష్టిపెట్టింది.

9 కంపెనీల్లో రూ.1,05,357 కోట్ల పతనం

ముంబయి,ఆగస్టు 13: కార్పొరేట్‌రంగంలోని పది టాప్ కంపెనీల్లో తొమ్మిదికంపెనీల మార్కెట్ విలువలు గత వారంలో భారీగా పతనం అయ్యాయి. 1,05,357 కోట్లరూపాయలవరకూ నష్టం వాటిల్లినట్లు వివరాలు చెపుతున్నాయి. రిలయన్స్, ఎస్‌బిఐ వీటిలో భారీగా దెబ్బతిన్నాయి. సెన్సెక్స్,నిఫ్టీ 1,11.82 పాయింట్లు నష్టపోతే నిఫ్టీ 335.60 పాయింట్లు దిగజారింది. ఒక్క ఇన్ఫోసిస్ మాత్రమేమార్కెట్ విలువల్లో కొంతమేర పెరిగింది. మిగిలిన తొమ్మిదికంపెనీలు టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి వంటిసంస్థలు శుక్రవారంతో ముగిసిన వారంలో నష్టాలు చవిచూసినట్లు తేలింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువలు 24,671.41 కోట్లు దిగజారి రూ.5,02,922.78 కోట్లకు చేరింది.



భారతీయస్టేట్‌బ్యాంకు మార్కెట్ విలువలు కూడా 21,407.49 కోట్లు క్షీణించి రూ.2,42,258.49 కోట్లకు పడిపోయాయి. ఐటిసి కూడా రూ.10,882.6 కోట్లు క్షీణించి రూ.3,30,560.46 కోట్లకుచేరుకుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మార్కెట్‌విలువలు 10,274.83కోట్లు క్షీణించి మొత్తం విలువలు రూ.4,50,997.65 కోట్లకు పడిపోయాయి. అలాగేమారుతిసుజుకి ఇండియా కూడా 9843.28 కోట్లు క్షీణించి రూ.2,25,135.74 కోట్లకు చేరింది.

హిందూస్థాన్‌యూనిలీవర్ 8452.24కోట్లు క్షీణించి రూ.2,49,530.29కోట్ల రూపాయలకు చేరింది. ఒఎన్‌జిసి కూడా రూ.8149.1 కోట్లు క్షీణించి రూ.2,05,588.43కోట్లకు చేరింది. హెచ్‌డిఎఫ్‌సి మార్కెట్ విలువలు కూడా రూ.6172.46 కోట్లకు చేరి రూ.2,69,860.07కోట్లకు చేరాయి. టిసిఎస్ రూ.5503.57 కోట్లుక్షీణించి రూ.4,77,423.33కోట్లకుచేరింది. ఇన్ఫోసిస్ పరంగాచూస్తే రూ.551.27 కోట్లు పెరిగి 2,26,880.71 కోట్లకు మార్కెట్ విలువలు పెరిగాయి.

ఇక టాప్‌పది సంస్థల ర్యాంకులపరంగాచూస్తే రిలయన్స్ మొదటిస్థానంలో నిలిస్తే ఆ తర్వాత స్థానాల్లో వరుసగా టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి,హిందూస్థాన్‌యూనిలీవర్, భారతీయ స్టేట్‌బ్యాంకు, ఇన్ఫోసిస్, మారుతి, ఒఎన్‌జిసిసంస్థలునిలిచాయి.

రూ.10వేల కోట్ల విదేశీ పెట్టుబడులు

న్యూఢిల్లీ, ఆగస్టు 13: విదేశీ ఇన్వెస్టర్లు ఆగస్టునెలలో ఇప్పటివరకూ మార్కెట్లకు రూ.10వేల కోట్లు పెట్టుబడులుపెట్టారు. ఆర్‌బిఐ వడ్డీరేట్లను తగ్గించేందుకు నిర్ణయించడంతో ఫండ్ పెట్టుబడులుపెరిగాయి. గరిష్టస్థాయికి స్టాక్ విలువలుపెరగడంతో విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు రూ.2వేల కోట్లకుపైగా నిధులు వెనక్కుతీసుకున్నారు. తాజా డిపాజిటరీ గణాంకాల ఆధారంగాచూస్తే రూ.10,419 కోట్లు డెట్‌మార్కెట్లకు చేరాయి. ఇక తాజానిధులరాకనుచూస్తే గడచిన ఆరునెలల్లో అంటే ఫిబ్రవరి నుంచి జులై వరకూ మార్కెట్లకు రూ.1.16లక్షలకోట్లు పెట్టుబడులు వచ్చాయి, అలాగే ఇన్వెస్టర్లు రూ.2.300 కోట్లకుపైగా పెట్టుబడులు వెనక్కుతీసుకున్నారు. డెట్‌మార్కెట్లలో మొత్తం పెట్టుబడులు రూ.1.24లక్షల కోట్లుగా ఉన్నాయి. డెట్‌రంగంలో విదేశీపోర్టుఫోలియో పెట్టుబడులు శరవేగంగా పెరిగాయి. ద్రవ్యవిధాన నిర్ణయాల ఆధారంగా కొంతమేర ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఆర్‌బిఐ వడ్డీరేట్ల కోత వైఖరిపై కొంత ఆచితూచి అడుగేసారు. ఆగస్టు 2వ తేదీ సమావేశంలోనే ఆర్‌బిఐ 25బేసిస్ పాయింట్లు తగ్గించాలని నిర్ణయించింది. మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడుల పరిమితిని పెంచడంతో పెట్టుబడులకు మరింత ఊతం ఇచ్చినట్లయింది. అమెరికా పదేళ్ల బాండ్లు, పదేళ్ల భారత్ గిల్ట్స్ కూడా 4.2శాతం పాయింట్లు పెరిగాయి. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు భారత్ డెట్ మార్కెట్లలో మరిన్ని పెట్టుబడులకు ఆసక్తిచూపిస్తున్నారు. అంతేకాకుండా డాలర్ రూపాయి మారకం విలువలు స్థిరంగా ఉన్నంతవరకూ పెట్టుబడులు కొనసాగే అవకాశం ఉందని ఆర్థికవేత్తల అంచనా.

భారత్‌లో లెక్సస్ జిఇసిల విస్తరణ

బెంగళూరు, ఆగస్టు 13: భారత్‌లో విలాసవంతమైన వాహనాలతయారీసంస్థ లెక్సస్ దేశంలో తన ప్రతిష్టాత్మక నాలుగోషోరూంను బెంగళూరులో ప్రారంభించింది. లెక్సస్ గెస్ట్ ఎక్పీరియన్స్ సెంటర్లుగా పేర్కొంటున్న కంపెనీ ఇప్పటికే న్యూఢిల్లీ, గురుగ్రామ్, ముంబైలలో ఈ షోరూంలు ఏర్పాటుచేసింది. శరవేగంతో అభివృద్ధిచెందుతున్నమార్కెట్లకు కొత్త అద్భుత అనుభూతులు కల్పించేందుకు కొత్తగా ఈ ప్రతిష్టాత్మక అధీకృత షోరూంలు ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించారు. బెంగళూరు జిఇసి అనేది కన్నడిగ జపనీయుల సంస్కృతుల సమ్మేళనంగా ఉంటుందన్నారు. భారత్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ అకితోషి తకేమురామాట్లాడుతూ తమ వాహనాలద్వారా బ్రాండ్ పట్ల ఆసక్తిపెంపొందేవిధంగా లెక్సస్ గెస్ట్‌ఎక్స్‌పిరియెన్స్ సెంటర్లలో లెక్స్‌స్‌ఖు మాత్రమే పరిమితమైన అతిథి సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.

నాన్‌ఏసి రెస్టారెంట్ల 'టేక్ ఎవే'పైనా 18% జిఎస్‌టి

న్యూఢిల్లీ, ఆగస్టు 13: ఏకీకృత పన్నువిధానం జిఎస్‌టిలో నాన్‌ఏసి రెస్టారెంట్లనుంచి ఫుడ్ ప్యాకెట్లు పార్సిల్ తీసుకువెళ్లినా వాటిపై జిఎస్‌టి 18శాతం వసూలుచేస్తున్నారు. ఏదేని రెస్టారెంట్ నాన్ ఎసి ప్రాంతంలో ఉన్న హోటల్, రెస్టారెంట్ లేదా అనుబంధంగా ఉన్న ఒక సంస్థగాని ఆహార ఉత్పత్తులు పంపిణీచేస్తే వాటిపై 18శాతం జిఎస్‌టి వసూలుచేస్తారని కేంద్రంప్రకించింది. నాన్‌ఎసి రెస్టారెంట్లలో ఫుడ్ బిల్లులపై 12శాతం ఉంటుందని జిఎస్టిఇలోముందు ప్రకటించారు. ఎసి రెస్టారెంట్లు మద్యంలైసెన్సు ఉన్న వాటినుంచి అయితే 18శాతం,5స్టార్ హోటల్స్ అయితే 28శాతం జిఎస్‌టిని వసూలుచేస్తారని కేంద్ర ఎక్సైజ్‌కస్టమ్స్ బోర్డు స్పష్టంచేసింది. ఇటీవలికాలంలో తరచూ ఎదురవుతున్న సందేహాలపై సిబిఇసి స్పష్టతనిచ్చింది. రెస్టారెంట్ కమ్ బార్లు ఏవైతే మొదటి అంతస్తు ఎయిర్ కండిషన్‌చేసి వాటిని మద్యం, ఆహారం పంపిణీకి వినియోగిస్తు సంస్థలు, నాన్‌ఎసిల్లో గ్రౌండ్ ఫ్లోర్‌లలో కేవలం ఆహారం సరఫరాచేసే సంస్థలపై కొత్త జిఎస్‌టి అమలువుతుందని ప్రకటించింది. ఇక సిబిఇసి పరంగా 18శాతం



పన్ను ఇక ఎసిఅయినా నాన్ ఎసి అయినా అది ఏ అంతస్తులో ఉన్నా పన్నులు మాత్రం అదే శ్లాబ్‌లో వసూలుచేస్తారని వివరించింది. రెస్టారెంట్‌లో ఏ భాగం ఎసితో ఉన్నా మొత్తం అన్ని ఉత్పత్తులపైనా 18శాతం వసూలుచేస్తారు. ఇక రెస్టారెంట్లలో టేక్ అవే కౌంటర్లలో పంపిణీ అయ్యేవాటిపై కూడా 18శాతం జిఎస్‌టి అవసూలుచేస్తారు. అయితే ఈరెస్టారెంట్లు కాంపోజిట్ జిఎస్‌టికి అర్హత లేదని వాటిలో మద్యం సరఫరా ఉన్నందున కాంపోజిట్ జిఎస్‌టి స్కీం కిందికి రావని సిబిఇసి వెల్లడించింది.

బ్రిడ్జ్‌స్టోన్ 304.3 మిలియన్ డాలర్ల పెట్టుబడి

పూణె,ఆగస్టు 13: భారత్‌లో తమ ఉత్పత్తి ప్లాంట్లను విస్తరించేందుకువీలుగా బ్రిడ్జ్‌స్టోన్ కంపెనీ 304.3 మిలియన్ డాలర్లు పెట్టుబడిపెడుతున్నట్లు ప్రకటించింది. ప్రపంచంలో అతిపెద్ద టైర్,రబ్బరు కంపెనీ అయినబ్రిడ్జ్‌స్టోన్ ఇండియా పూణె ,ఇందోర్ ప్లాంట్లు రెండింటిని విస్తరించేందుకు ఈ పెట్టుబడులు పెడుతున్నట్లుప్రకటించింది. 2017తో ప్రారంభించి దశలవారీగా రానున్న ఐదేళ్లలో పెట్టుబడులు పెడుతున్నట్లు కంపెనీ వివరించింది. వాహన ఉత్పత్తికి అనుగుణంగా టైర్ల డిమాండ్ పెరుగుతున్నందున బ్రిడ్జ్‌స్టోన్ భారతీయ ప్రణాళికలు తీర్చేందుకు ఈ పెట్టుబడులు దోహదంచేస్తాయని చెపుతోంది. ప్రస్తుతం రోజుకు 15వేల టైర్ల ఉత్పత్తికి పెరుగుతుందని, 2022 నాటికి ఈరెండు ప్లాంట్లు రోజువారి ఉత్పత్తి 41వేలకు చేరుతుందని కంపెనీ భావిస్తోంది. కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కజుతోసి ఒయామా మాట్లాడుతూ ప్రపంచంలో శరవేగంగా విస్తరిస్తున్న మార్కెట్లలో ఒకటైన భారత్‌లో తమ సంస్థ పెట్టుబడులను మరింతపెంచుతుందన్నారు. నిపుణులైన కార్మికసిబ్బందిని 450వరకూ ఉద్యోగాలను కూడా కల్పిస్తుందని అన్నారు. తమ ఉత్పత్తినిర్వహించేప్రతిచోటా స్థానిక ఉపాధికి ఎక్కువ ప్రాధాన్యత నిస్తామన్నారు. టోక్యోకేంద్రంగా ఉన్న బ్రిడ్జ్‌స్టోన్ కార్పొరేషన్ భారత్‌లో 1996నుంచి మార్కెట్‌కు వచ్చింది,. ఇండోర్, పూణెల్లో ఉత్పత్తికేంద్రాలను ప్రారంభించింది. 20 ఏళ్ల కాలంలోనే బ్రిడ్జ్‌స్టోన్ ఇండియా దేశంలో అతిపెద్ద టైర్ల కంపెనీగా రూపుదిద్దుకోవడం కంపెనీకి లభిస్తున్న ఆదరణకు నిదర్శనమని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌వెల్లడించారు.

లెనోవోనుంచి ఫ్యూచర్‌రెడీ ల్యాప్‌టాప్

హైదరాబాద్, ఆగస్టు 13: భావితరం ఫీచర్లతో ఫ్యూచర్‌రెడీ ల్యాప్‌టాప్‌లనుప్రముఖ లాప్‌టాప్ కంపెనీ లెనోవో ఆవిష్కరించింది. ప్రీమియంకేర్ సపోర్టును కూడా అందిస్తూ ప్రీమియం నోట్‌బుక్స్ నిరంతర సేవలకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది.ప్రీమియంకన్వర్టబుల్స్ యోగా 720, యోగా 520, అల్ట్రాథిన్, లైట్‌పవర్ హౌసెస్, ఐడియాపాడ్ 520ఎఫ్, 320ఎస్, పూర్తి మల్టీమీడియా ఎంటర్‌టైన్‌మెంట్ ల్యాప్‌టాప్‌లు ఐడియాపాడ్520,320లు కూడా అందుబాటులోనికి వచ్చాయని కంపెనీ వివరించింది. ఇంటెల్ 7జి ప్రాసెసర్లు ఏర్పాటుచేసామని, నివిడియాగ్రాఫిక్స్, ఫుల్ హెచ్‌డిఐపిఎస్ డిస్‌ప్లే, నారోబీజిల్స్, ఇంటిగ్రేటెడ్ డాల్బీ ఆడియోప్రీమియం అట్మాస్‌టెక్నాలజీ వంటివి ఉన్నాయి. హర్మాన్ స్పీకర్లు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. వేలిముద్రల రీడింగ్, విండోస్ 10



హోమ్‌పర్సనల్ అసిస్టెన్స్ కోర్టానా కూడా ఉంది. దక్షిణభారత్‌మేనేజర్ అంజన్ బార్వు మాట్లాడుతూ అత్యంత నాజూకైన ఉత్పత్తులను కసమర్లకు అందిస్తున్నామన్నారు. యోగా 720 రూ.74,500లు, నుంచి యోగా వై720 1.49,800రూపాయలవరకూ వివిధ కేటగిరీలధరలున్నట్లు ఆయన తెలిపారు.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్డ్	(Dressed)	91
విత్ స్కిన్	(with skin)	127
స్కిన్‌లెస్	(Skinless)	150

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (14 - 8 - 2017)		NECC RATES
వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	348	Hyderabad
(రిటైల్ ధర రూ.4.10		(Retail Price Rs.4.10)
విజయవాడ	355	Vijayawada
గోదావరి	355	Godavari
విశాఖపట్నం	360	Visakha
వరంగల్	350	Warangal
చిత్తూరు	380	Chittoor
చెన్నై	387	Chennai
ముంబయి	388	Mumbai
న్యూఢిల్లీ	370	New Delhi
కోల్‌కతా	382	Kolkata
బెంగళూరు	375	Bangalore
నమక్కల్	375	Namakkal

బులియన్ ధరలు

	8 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29690	29680
22 క్యారెట్లు (10గ్రా)99.5	27810	27800
వెండి .999 (కేజీ)	42412	42339
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29700	29690
22 క్యారెట్లు (10గ్రా)99.5	27820	27810
వెండి .999 (కేజీ)	42351	42377
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29710	29720
22 క్యారెట్లు	27830	27840
వెండి బార్ (కేజీ)	42446	42377
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29740	29730
22 క్యారెట్లు (10గ్రా)	27860	27850
వెండి (కేజీ)	41462	41358
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29710	29720
22 క్యారెట్లు (10గ్రా)99.5	27830	27840
వెండి .999 (కేజీ)	42428	42338
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29710	29720
22 క్యారెట్లు	27830	27270
వెండి బార్ (కేజీ)	42428	42339

పెరుగుతున్న పసిడి దిగుమతి

పనాజి,ఆగస్టు 13: భారత్ పసిడి దిగుమతులు 2017లో మూడోవంతుపెరిగి 750 టన్నులకు వృద్ధి చెందుతాయని జ్యూయెలర్లు నిల్వలుచేసుకునేందుకు ఆసక్తిచూపించడం, మంచి రుతుపవనాలతో వ్యవసాయ దిగుబడులు పెరిగి గ్రామీణ ఆర్థికవ్యవస్థ పటిష్టం అవుతున్నందున పసిడికి పండగసీజన్లలో డిమాండ్‌పెరుగుతుందని పసిడిశుద్ధి కేంద్రాలు చెపుతున్నాయి. చైనా తర్వాత అత్యధికంగా వినియోగించే దేశాల్లో రెండోదిగా నిలిచిన భారత్ గత ఏడాది 557.7 టన్నుల పసిడిని దిగుమతిచేసుకుంది. గడచిన 13ఏళ్లలో ఇదే అత్యంత కనిష్టస్థాయినుంచి దిగుమతులుపెరిగినట్లు పసిడి మండలి వెల్లడించింది. భారత్‌కు దిగుమతులు పెరగడం వల్ల అంతర్జాతీయ విపణి ధరలకుకూడా కొంత మద్దతులభించింది. గడచిన రెండునెల్లో గరిష్టస్థాయిలోనే పసిడిధరలు కొనసాగుతున్నాయి. దీనివల్ల దేశ వాణిజ్యలోటు కూడా పెరుగుతుంది. గత ఏడాది భారీగా దెబ్బతిన్నతర్వాత డిమాండ్, దిగుమతులు కూడా సాధారణస్థితికి వచ్చాయని ఎంఎంటిసిపాంప్ ఇండియా ఎండి రాజేష్ ఖోస్లా వెల్లడించారు. జ్యూయెలర్లు తిరిగి నిల్వచేసుకుంటున్నారన్నారు. 2017 మొదటి ఏడునెలల్లో దిగుమతులు 550 టన్నులకు పెరిగాయి. గత ఏడాదికంటే రెట్టింపు అయినట్లు జిఎఫ్ఎంఎస్ సంస్థ వెల్లడించింది. ఈ ఏడాదికంటే గత ఏడాదే జ్యూయెలర్లు ఎక్కువ నిల్వచేసుకున్నందున రానున్న నెలల్లో దిగుమతులు మరింత తగుతాయని పేర్కొంటున్నారు. ఇంటర్నేషనల్ గోల్డ్ కన్వెన్షన్ పానాజిలో జరుగుతున్న సందర్భంగా



ఖోస్లా పసిడిదిగుమతులపై వివరాలిచ్చారు. ఈ ఏడాది జ్యూయెలరీ డిమాండ్‌పెరిగిందని, అయితే పెట్టుబడులపరంగా పసిడిపై ఇప్పటికీ తక్కువగానే ఉందని, ఈక్విటీ మార్కెట్లలో ర్యాలీ, రూపాయి పటిష్టం కావడం ఇందుకు కొంతకారణమని రిద్దిసిద్ధిబులియన్స్ ఎండి పృథ్వీరాజ్ కొఠారి పేర్కొన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకూ భారత్‌కరెన్సీ 6శాతంపెరిగింది. రెండేళ్లనాటి గరిష్టస్థాయికి చేరింది. రుతుపవనాలు ఈసారి సాధారణసగటుకంటే ఎక్కువ ఉనానయని, దీనివల్ల పండుగలసీజన్‌లో గ్రామీణ డిమాండ్ పెరుగుతుందని అన్నారు. భారత్‌లో మూడింటరెండొంతుల డిమాండ్ గ్రామీణప్రాంతాలనుంచే వస్తుందని, సాంప్రదాయకంగా బంగారు ఆభరణాల ధరించడం అక్కడే ఎక్కువని అన్నారు. ఇక డిసెంబరుతో ముగిసే త్రైమాసికంలో భారత్ బంగారం విక్రయాల్లోమూడోవంతు జరుగుతుందని, పెళ్ళిళ్ల సీజన్, పండుగలురావడం ధన్‌తేరస్; దీవాలి వంటివి కూడా రావడం బంగారం కొనుగోళ్లకు మంచిఊతం లభిస్తుందని నిపుణులు అంచనావేస్తున్నారు.

హీరోనుంచి మూడు కొత్తమోడళ్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 13: టూవీలర్ తయారీ దిగ్గజం హీరోమోటోకార్ప్ వచ్చే ఆర్థికసంవత్సరంలోపు మూడు కొత్తస్కూటర్లను విడుదలచేస్తున్నట్లు ప్రకటించింది. హోండాకు గట్టి పోటీనిచ్చేందుకువీలుగాను, నవంబర్‌వన్‌స్థానం రాబట్టాలన్న లక్ష్యంతో హీరో కసరత్తులుముమ్మరంచేసింది. నాలుగో త్రైమాసికంలో కంపెనీ 125సిసి స్కూటర్‌ను విడుదలచేస్తుంది. మరో రెండు కొత్తమోడళ్లు 2018-19 ఆర్థికసంవత్సరంలో విడుదలచేస్తామని కంపెనీ సిఎండి పవన్‌ముంజాల్ వెల్లడించారు. కంపెనీ తన ప్రీమియం మోటార్ సైకిల్‌సెగ్మెంట్‌కు ఎక్కువ ప్రాధాన్యతనిస్తోంది. 200సిసి స్పోర్ట్స్ బైక్‌ను తెస్తోంది. మోటార్‌సైకిల్స్‌లో హీరోగానే ఉన్న కంపెనీ కొత్త సిసిలపై దృష్టిసారించింది. మాస్కూటర్ సెగ్మెంట్ 360 డిగ్రీ మార్కెట్ విలతువలు సాధించాయని, కొత్త అప్‌గ్రేడ్లు, ఆధునీకరణలతో విక్రయాలు మరింత పెరిగాయన్నారు. వచ్చే అర్ధసంవత్సరంలోనే ఆరు కొత్తమోడళ్లు డిజైన్ చేసామన్నారు. ప్రనీమియం, స్కూటర్‌కేటగిరీల్లోనే ఎక్కువ మోడళ్లు వస్తాయని వివరించారు. కొత్తస్కూటర్ల రాకతో మాస్ట్రో ఎడ్జ్, డ్యూయట్ 110సిసి, ప్లెజర్100సిసిలకు కొంత మద్దతునిస్తాయి. యాక్టివా 4జి, డియో, ఏవియేటర్, యాక్టివాఐ, క్లిక్ వంటివి అన్నీ కూడా 110సిసితో ఉంటే, యాక్టివా తాజాగా 125సిసిని మార్కెట్‌కు తెచ్చింది. టివిఎస్ మోడళ్లు జెస్ట్ 110, స్కూటీపెప్‌ప్లస్, వీగో, జూపిటర్‌లు వంటివి మరికొంతపోటీ ఇస్తున్నాయి. దేశీయ మార్కెట్‌లో హోండా, హీరోమోటోకార్ప్‌లు 50శాం వాటాతో ఉన్నాయి.స్కూటర్ విభాగంలో హీరోమోటోకు 12శాతం వాటా ఉంది. హోండాకు 60వృాతం మార్కెట్ వాటా ఉంటే టివిఎస్ మోటార్‌కు 15శాతం



మార్కెట్ వాటా ఉంది. స్కూటర్ల విభాగంలో హీరో 2,77,159 విక్రయించింది. హోండా 13,17,610 స్కూటర్లు విక్రయించింది. హీరోస్కూటర్ సేల్స్ టివిఎస్‌కంటే తక్కువ ఉన్నాయి. టివిఎస్ 3,38,723వరకూ విక్రయించింది. మొత్తం స్కూటర్ల విక్రయాలు 22,17,499గా ఉన్నాయి. ఇక బైక్‌లపరంగా హీరో 21,45,491యూనిట్లు విక్రయించింది. హోండామోటార్‌సైకిల్స్ స్కూటర్స్ ఇండియా 6,72,828 విక్రయించింది. మొత్తం బైక్‌ల విక్రయాలు భారత్‌లో ఏప్రిల్‌జులైనెలల్లో 41,03,644 యూనిట్లుగా ఉన్నట్లు ఆటోమొబైల్‌నిపుణులు అంచనావేసారు.

400 బిలియన్ డాలర్లకు 'మరమ్మతుల' మార్కెట్

హైదరాబాద్, ఆగస్టు 13: రాష్ట్రంలో ఇళ్లు, ఆఫీసు కార్యాలయాల మరమ్మతుమార్కెట్ రెండేళ్లక్రితం 100 బిలియన్ డాలర్లవరకూ ఉంటే 2020 నాటికి 400 బిలియన్ డాలర్లకు చేరుకోగలదని ట్యాప్‌మి వ్యవస్థాపకులు స్నేహాంశుగాంధీ వెల్లడించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను అందించేలక్ష్యంతో నిపుణులైన సాంకేతిక సిబ్బందిని మరింత అందుబాటులో ఉంచేందుకు తమ ట్యాప్‌మి సంస్థనిరంతరం కృషిచేస్తుందని అన్నారు. ట్యాప్‌మికోసం బహుబాషా సాప్ట్‌వేర్‌ను వృద్ధిచేశామని, మొబైల్ యాప్‌ద్వారా చూసుకుని వాటిని ఆర్డర్‌చేసేందుకు వీలుకల్పిస్తుందని ఆయన అన్నారు.

ఢిల్లీ, ఎన్‌సిఆర్, హైదరాబాద్ జైపూర్ మార్కెట్, పాట్నా విశాఖపట్టణంలలో ప్రస్తుతం 325 మందికిపైగా టెక్నీషియన్లు తమతో ఉన్నారని ఆయన అన్నారు. దేశంలో ఇంటి మరమ్మతుల విభాగం వృద్ధిచెందుతున్నా నాణ్యమైన సేవలు అంతగా లభించడంలేదని, విక్రయానంతర సేవ వారంటీతోపాటు అందుబాటుధరకు అత్యుత్తమ టెక్నీషియన్‌ను పొందడం కష్టమవుతున్నదని, ఈదశలో తమ ట్యాప్‌మిచేపట్టిన ప్రణాళిక ఈ ఖాళీని భర్తీచేస్తుందన్నారు. జాదూ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ బ్రాండ్‌గా ట్యాప్‌మిని అభివృద్ధిచేశామన్నారు. టెక్నీషియన్లు సాంకేతిక, ఐటి నైపుణ్యాలను అధికంచేయడంతోపాటు ఉద్యోగుల ఆర్థికసుస్థిరతను కూడా పరిరక్షిస్తుందని గాంధీ అన్నారు.

చిన్నారుల మరణంపై పూర్తి అధ్యయనం

84 కోట్లతో గోరఖ్‌పూర్‌లో వైరస్ పరిశోధనా కేంద్రం ఏర్పాటు

ప్రకటించిన కేంద్ర ఆరోగ్యమంత్రి జెపి నడ్డా

ముఖ్యమంత్రితో కలిసి బిఆర్‌డి ఆసుపత్రి సందర్శన

చిన్నారుల మరణం కలచివేసిందన్న సిఎం యోగి

ప్రత్యేక వైద్యనిపుణుల బృందాన్ని పంపిన కేంద్రం

గోరఖ్‌పూర్, ఆగస్టు 13 : గోరఖ్‌పూర్ బిఆర్‌డి ఆసుపత్రిలో 72 చిన్నపిల్లలు మృత్యువాత పడటంతో ఈ ఘటనలపై లోతైన అధ్యయనం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి జెపి నడ్డా ప్రకటించారు. ఆదివారం ఆయన గోరక్ పూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన అనంతరం ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లోని పలు ప్రాంతాలలోని చిన్నారులలో జపాన్ ఎన్సెఫాలిటిస్ వ్యాధి ఎక్కువగా ఉత్పన్నమవుతు న్నట్లు గుర్తించామని దీనిపై పూర్తి పరిశోధనలకు రూ.85 కోట్ల రూపాయలతో ప్రాంతీయ వైద్య కేంద్ర ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు వివరించారు. గత పార్లమెంట్ సమావేశంలోనే మెడికల్ కళాశాల వసతులపై నిర్ణయం తీసుకున్నామని, త్వరలోనే అన్ని హామీలు అమయ్యేలా చూస్తానని చెప్పారు నడ్డా. పిల్లల మరణాలపై ప్రధాని మోడీ తీవ్ర ఆందోళన చెందారని, ఆతని ఆదేశాలతోనే తను ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు.

ప్రత్యేక కేంద్ర బృందం రాక

బిఆర్‌డి మెడికల్ కళాశాలలో వరుస శిశుమరణాలపై పరిశోధన చేసేందుకు, రోగులకు అందిస్తున్న సదుపాయాలను అధ్యయనం చేసేందుకు ఓ నిపుణుల బృందాన్ని కేంద్రం గోరఖ్‌పూర్ పంపినట్లు కేంద్ర మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని ఆసుపత్రులలో సౌకర్యాల మెరుగుకు కేంద్రం అన్ని విధాలా సహకరిస్తుందని పరిస్థితి చక్కబడ వరకు నిపుణుల బృందం రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో పర్యటించి తగిన నివేదిక అందించినట్లు వివరించారు.

నన్ను కలచి వేసింది...

అనంతరం ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ అభం శుభం ఎరుగని చిన్నారుల మరణం తనని తీవ్రంగా కలచివేసిందని అన్నారు. ఆసుపత్రిలో పసిబాలల ప్రాణాలు అర్ధంతరంగా పోయిన ఘటన తనని ఆందోళనకు గురిచేసిందని, ఈనెల 9వ తేదీన ఈ ఆసుపత్రిని పరిశీలనకు వచ్చిన సందర్భంగా సమస్యలు లేనట్లు అధికారులు తనని తప్పుదోవపట్టించారని చూడటం వాస్తవమేనని మీడియా ముందు వాపోయారు. ఈ ఘటనలపై విచారించేందుకు ఉన్నత స్థాయి కమిటీ నియమించానని, కమిటి విచారణ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటానని స్పష్టం చేసారు సిఎం యోగి. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని సైతం ఈ ఘటనలో రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉన్నారని ఓ ప్రశ్నకు జవాబుగా చెప్పారాయన. చిన్నారులలో ప్రబలుతున్న వ్యాధుల కారకాలపై పరిశోధించేందుకు కేంద్రం వైరల్ రిసెర్చ్ సెంటర్‌ని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఇప్పటికే ప్రధాని గోరఖ్‌పూర్‌కు ఎయిమ్స్ విద్యాసంస్థని ఇచ్చారని దీని ఏర్పాటు జరిగిందని, తాజాగా రిసెర్చ్ సెంటరుతో సామాన్యులకు మరింత మంచి జరుగుతుందని ఆకాక్షించారాయన. అనంతరం ఆసుపత్రిలో అన్ని వార్డులను కలియదిరిగిన సిఎం నేరుగా రోగుల



చెంతకు వెళ్లి, అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతులు, ఇతర అంశాలపైనా దృష్టి కేంద్రీకరించిన ఆయన అధికారులతో సంబంధంలేకుండా అన్ని విభాగాలను పరిశీలించారు.

ప్రభుత్వానికి పెద్ద మరక

నిబద్ధతతో వ్యవహరించే ముఖ్యమంత్రిగా పేరున్న స్వామి ఆదిత్యనాథ్ లోక్‌సభ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించిన గోరఖ్‌పూర్ ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక 63 మందికి పైగా చిన్నారుల మరణంతో దేశ వ్యాప్తంగా సంచలనమైంది. ఈ ఘటన జరగటం ప్రభుత్వానికి పెద్ద మరక తెచ్చి పెట్టింది. ప్రధాని సైతం ఈ విషయంపై దృష్టి కేంద్రీకరించి నిరంతర పర్యవేక్షణ జరుపుతున్న క్రమంలో సిఎం ఆసుపత్రిని సందర్శించడం గమనార్హం. ఇప్పటికే ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన ఉన్నతాధికారుల విచారణ కమిటీ రంగంలోకి దిగింది. మరణించిన చిన్నారుల తల్లిదండ్రులతో పాటు వైద్యులు, సేవలపైనా ఆరాలు ప్రారంభించింది. కాగా ఆదివారం ముఖ్యమంత్రి ఆసుపత్రిని సందర్శించి వెళ్లిన కొద్ది సేపటికే మరో చిన్నారి మృత్యువాత పడటం గమనార్హం.

ముందే హెచ్చరించిన కాగ్..

63 మంది శిశుమరణాలకు ముందే ఆసుపత్రి పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, ప్రభుత్వం కలుగజేసుకోకుంటే ప్రజల ప్రాణాలికే ప్రమాదమని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) హెచ్చరించింది. గత నెలలో ప్రభుత్వానికి అందించిన నివేదికలో గోరఖ్‌పూర్‌తో సహానాలుగు మెడికల్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు కొనుగోళ్లు, వైద్యసేవలు, తదితర అంశాలపై నివేదిక ఇచ్చింది. ఈ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు పంపిణీ ఆపేస్తూ ఆదేశాలు జారీ చేయటంతో గోరఖ్‌పూర్ బిఆర్‌డి ఆసుపత్రికి రూ 27.38 కోట్ల నిధులు రాకుండా పోయాయి. ఈ క్రమంలోనే ఆక్సిజన్ సరఫరా దారుతో సహా పలువురికి లక్షల్లో బకాయిలున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం 11 మంది మరణించగా, తాజా చిన్నారి మరణంతో ఆసుపత్రిలో ఇప్పటి వరకు మరణించిన చిన్నారుల సంఖ్య 70కి చేరినట్లు ఆసుపత్రి వర్గాలు వివరించారు.

నెపం ప్రిన్సిపాల్‌పైనా?

ఆసుపత్రులకు నిధులు సకాలంలో అందించడంలో యోగి సర్కారు విఫలమైనందునే శిశు మరణాలు సంభవించాయంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, పార్లమెంటు సభ్యుడు శశిథరూర్ అన్నారు. ఆదివారం త్రివేండ్రంలో ఆయన మీడియాలో మాట్లాడుతూ, అద్భుత పాలన అందిస్తున్నట్లు ప్రకటనలు గుప్పించుకునే కేంద్ర, రాష్ట్ర బిజెపి ప్రభుత్వాల ప్రగతికి ఈ ఘటన తాజా నిదర్శనమని వ్యాఖ్యానించారు. నిధుల లేమి కారణంగానే ఆక్సిజన్ కొనుగోళ్లు జరగలేదన్నది వాస్తవమని, ఇందుకు యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆరోగ్యశాఖామంత్రి సిద్ధార్థనాథ్‌లు ప్రధాన బాధ్యులని తెలిసినా వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌ను బాధ్యుడిని చేయటం పట్ల శశిథరూర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇది ఖచ్చితంగా ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ నిర్లక్ష్యనికి ప్రతీక బాధ్యత సిఎం, ఆరోగ్యమంత్రులు వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు.

లోయలో పడ్డ ఆర్టీసీ బస్సులు

46 మంది మృతి, 50 మందికి పైగా గాయాలు

వర్షాలే కారణమన్న హిమాచల్ ప్రభుత్వం

మృతుల కుటుంబాలకు 5 లక్షల పరిహారం ప్రకటించిన సిఎం

పలు రహదారులు మూసివేయాలని నిర్ణయం

ప్రమాదంపై ప్రధాని మోడీ సంతాపం

ధర్మశాల, ఆగస్టు 13 : భారీ వర్షాల కారణంగా రెండు రాష్ట్ర రవాణశాఖ బస్సులు లోయలో పడి మంటలంటుకోవటం ఎనిమిది మంది ప్రయాణీకులు మంణించగా 45 మంది వరకు తీవ్రగాయాల పాలయ్యారు. హిమాచల్ ప్రదేశ్‌లోని జోగింద్రనార్ సమీపంలో మండి-పఠాన్‌కోట్ జాతీయ రహదారిపై కోరుప్పిలో ఈ ఘటన జరిగింది. ఆదివారం వేకువ ఝామున గం॥ 1.30 నిమిషాలకు ఉషల గ్రామం వద్ద జరిగిన ఈ ప్రమాదాలకు సంబంధించిన వివరాలను హిమాచల్ రాష్ట్ర రవాణ మంత్రి జిఎస్‌బాలి మీడియాకు వివరిస్తూ, వర్షాల కారణంగా రహదారి దెబ్బతినటంతో నియమిత వేగంలో వస్తున్నప్పటికీ అదుపుతప్పి లోయలో పడిపోయి నట్లు ప్రత్యక్షసాక్షులు వెల్లడించినట్లు చెప్పారు. ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రితో కలిసి ఈ ప్రాంతాన్ని సందర్శించిన ఆయన మీడియాతో రాష్ట్ర రవాణ సంస్థకు చెందిన మనాలి నుంచి చంబాకు, మలాని నుంచి కత్రకు వెళ్తున్న రెండు హెచ్‌ఆర్టీసి బస్సులు 100 అడుగుల పైచిలుకు లోతున్న లోయలో పడ్డాయని ఈ ప్రమాదంలో 46 మంది ప్రయాణీకులు మృత్యువాత పడగా మరి 50 మంది తీవ్రంగా గాయ పడ్డారన్నారు. వీరందరినీ సమీప ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని, క్షతగాత్రు లకు అవసరమైన చికిత్స నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వంమే ఖర్చు చేస్తుందని చెప్పారు. ప్రయాణీకులలో మరి 21మంది కనిపించడంలేదని, వీరిగురించి ఆరా తీస్తున్నామని చెప్పారు. ప్రమాదం జరిగిన సమాచారం అందిన వెంటనే పాలంపూర్‌లోని 9 గ్రెనేడియర్స్ కు చెందిన వందకు పైగా సైనికులు, ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు ఈ ప్రాంతాన్ని చేరుకుని సహాయ కార్యక్రమాలు ప్రారంభించాయి. దాదాపు 10 కిలోమీటర్ల వరకు వాహనాలు నిలచిపోవటంతో తీవ్ర ట్రాఫిక్ జామ్ నెలకొనటంతో జిల్లా యంత్రాంగం రంగంలోకి దిగి అదుపు చేస్తున్నారు. పలు వాహనాలను ఇతర ప్రాంతాల మీదుగా మళ్లిస్తున్నారు.

పలు రహదారుల మూసివేత : దెబ్బతిన్న జాతీయ రహదారులో చండీఘఢ్-మనాలిలోని మండి-ఆత్ విభాగాన్ని, అలాగే పఠాన్కోట్- మండి జాతీయ రహదారిలో జోగిందర్-మండి రహదారిని మూసివేసామని, వీటికి బదులుగా కొలోటా, మండి-కులు మీదుగా ఉన్న రాష్ట్ర రహదారులను ప్రజలు వినియోగించుకోవచ్చని రవాణమంత్రి బాలి తెలిపారు.

5 లక్షల పరిహారం : బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు 5 లక్షల పరిహారాన్ని అందిస్తున్నట్లు హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి వీరభద్రసింగ్ ప్రకటించారు. మండి-పఠాన్‌కోట్ జాతీయ రహదారి భారీ వర్షాలతో తీవ్రంగా దెబ్బ తినటంతో కోపురిప్ ప్రాంతంలో రెండు బస్సులు పల్టీ కొట్టిన ఘటనలో మరణించిన కుటుంబాలను ఆయన పరామర్శించారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు పఠాన్‌కోట్ జాతీయ రహదారి పెద్ద గుంతలు పడటమే బస్సుల ప్రమాదానికి కారణమని అధికారుల దర్యాప్తులో వెల్లడైందని చెప్పారాయన.

ప్రధాని సంతాపం : హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన బస్సుల ప్రమాదంలో 8 మంది మరణించడంపై ప్రధాని మోడీ ఆందోళన వ్యక్తం చేసారు. జాతీయ విపత్తుల సహాయక బృందాలు మండి వెళ్లాయని, నిరంతరం ఉపశమన కార్యకలాపాలలో పూర్తి



సహకారం అందిస్తున్నట్లు ట్విట్టర్లో ట్వీట్ చేస్తూ, మరణించిన కుటుంబాలకు సంతాపం తెలియ జేసారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు ట్వీట్‌చేసారు.

కామకేళితో అడ్డదారులు తొక్కుతున్న

పాకిస్థాన్ ప్రేరేపిత కాశ్మీరీ ఉగ్రవాదులు

పోలీసుల దాడులతో బట్టబయలైన నిజాలు

హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త: కాశ్మీర్‌ను స్వతంత్ర దేశంగా చేసేవరకు పోరాడుతునే వుంటామని పదేపదే చెబుతున్న పాకిస్తాన్ ప్రేరే పిత కాశ్మీరీ ఉగ్రవాదులు నిజజీవితంలో కామ కేళిలో జోగుతూ అడ్డదారులు తొక్కుతున్న వైనం బట్టబయలైంది. ఈ నిజాలు జమ్మూ కాశ్మీర్ పోలీ సులు, మిలటరీ విభాగాల సంయుక్తదాడుల్లో వెలుగు చూడడంతో కాశ్మీర్ ప్రజలు ఉగ్రవాదులంటే ఛీదరించుకునే పరిస్థితి నెలకొంది. ఇటీవల పోలీసు, మిలటరీ కూంబింగ్‌లో మరణించిన పలువురు ఉగ్రవాదులు కామకేళీలతో జోగుతున్న సమయంలోనే వుండడం గమనార్హం. కొంత కాలంగా కాశ్మీర్ లోయలో భద్రతా బలగాలకు కునుకు లేకుండా చేస్తున్న పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఇదే సమయంలో అక్కడి అమ్మాయిలకు వల వేస్తూ ప్రేమ పేరిట రహస్యంగా సహ జీవనం చేయడంతో పాటు వీలు కుదిరితే తమ సహచర ఉగ్రవాదుల చేత కూడా వారిచేత వ్యభిచారం చేయిస్తున్నారని తేలింది. ఇదే సమయంలో చాలా మంది ఉగ్రవాదులు స్వలింగ సంపర్కులుగా మారారని కూడా తేలింది. లష్కర్ ఏ తోయిబా ముఖ్య కమాండర్ దుజానాను ఇటీవలే భద్రతాదళాలు మట్టు బెట్టాయి. ఇతనికి భార్య ఉన్నప్పటికీ అదే ప్రాంతంలో మరో అమ్మాయితో అక్రమ సంబంధం నెరుపుతున్నట్లు తేలింది. ఎన్‌కౌంటర్‌లో దుజానా హతమయ్యే సమయంలో ప్రియురాలి ఇంట్లోనే వుండడం గమనార్హం. ఇక ఇదే ప్రాంతంలోని ట్రాల్‌లో జరిగిన మరో ఘటనలో హిజ్‌బుల్ ముజహిదీన్ కమాండర్ ఒకడు తన సహచరుడితో స్వలింగ సంపర్కం నెరుపుతున్నట్లు తేలింది.చ ఎన్‌కౌంటర్ సమయంలో ఈ విషయం వెలుగు చూసింది. అనంతనాగ్‌లో మరో ఉగ్రవాది ఇటువంటి కార్యకలాపాల్లో వున్న సమయంలోనే ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఇదే సమయంలో మరో ఉగ్రవాది అహ్మద్ రేషీ జనవరి 15వ తేదీన ఎన్‌కౌంటర్‌లో హతమవగా ఇతనికి భార్య ఇద్దరు పిల్లలువున్నా మరో మహిళతో వివాహేతర సంబంధం వున్నట్లు పోలీసులు తేల్చారు. మరో హిజ్‌బుల్ ముజహిదీన్ ఉగ్రవాది సాయర్ వాని కూడా పలువురు మహిళలతో అక్రమ సంబం ధాలు నెరుపుతున్నట్లు గుర్తించిన పోలీసులు అతనికోసం గాలింపు చేబట్టారు. ఈ ప్రాంతంలోని సర్పంచులను బెదిరిస్తున్న మరో ఉగ్రవాది కూడా వివాహేతర సంబంధం కలిగివున్నట్లు గుర్తించిన పోలీసులు అతని కోసం గాలింపు చేబట్టారు. ఇతనికి స్వలింగ సంపర్కం అలవాటు వుందని పోలీసుల విచారణలో తేలింది. కాగా ఏప్రిల్‌లో బ్యాంకు నుంచి నగదు తీసుకు వెళుతున్న వ్యాన్‌పై దాడిచేసిన ఉగ్రవాది మజీద్ గణాయ్ కుల్గాంలో ఓ అమ్మాయితో సంబంధం నడుపుతున్నట్లు తేలింది. మొత్తం మీద గడచిన కొన్ని నెలలుగా పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కామకేళీలో మునుగుతూ అమ్మాయిల స్థావరాలే అడ్డాలు గా మార్చుకుంటున్నట్లు పోలీసులు తేల్చారు. కాగా ఈ అమ్మాయిలో విబేధాలు వచ్చిన సమయాల్లో పోలీసులు సమాచారం సేకరించి దాడులకు దిగుతూ ఉగ్రవాదులను మట్టుబెడుతున్నారు.

నాదే అసలైన పార్టీ

జెడి(యు) ఎంపి శరద్‌యాదవ్ ప్రకటన

14 రాష్ట్రాల అధ్యక్షుల మద్దతు నాకు ఉంది

నితీష్ పార్టీ బీహార్‌కే పరిమితమని ఎద్దేవా

న్యూఢిల్లీ, అగస్టు 13 : 14 రాష్ట్రాల అధ్య క్షులు మద్దతు తనకే ఉన్నందున తనదే నిజమైన జనతాదళ్ (యు) అని ప్రకటించారు రాజ్యసభ సభ్యుడు, ఆపార్టీ సీనియర్ నేత శరద్‌యాదవ్. ఆదివారం ఆయన న్యూఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ బీహార్ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షుడు నితిష్ కుమార్ నేతృత్వంలోని పార్టీ కేవలం బీహార్‌కుమాత్రమే పరిమితమైందని వ్యాఖ్యానించారు. జెడియులో తన సమతాపార్టీని విలీనం తదుపరి ఆ పార్టీకి అధ్యక్ష బాధ్యతలు తానే నిర్వహించానని, దేశ వ్యాప్తంగా కార్యకర్తలను సమీకరించి, అన్ని రాష్ట్రాలలో పార్టీని ఉత్తేజితం చేసినది ఎవరో నితీష్‌కు బాగా తెలుసన్నారు. బిజెపికి వ్యతిరేకంగా పార్టీలను ఒప్పించి మహాకూటమి ఏర్పాటులో తను కీలక భూమిక పోషించినట్లు చెప్పుకొచ్చారు శరద్‌యాదవ్. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా వ్యవహరించిన నితీష్‌పై ప్రజలు తిరగబడే రోజు ఎంతో దూరంలో లేదని అన్నారు. బీహార్‌లో కొత్త పార్టీ ఏర్పాటు చేయాలని తనపై వత్తిళ్లు ఉన్నాయని, మరికొందరు కార్యకర్తలు మాత్రం జాతీయ పార్టీ అయిన జెడియుకు నేతృత్వం వహించాల్సిందేనని కోరుతున్న క్రమంలో పార్టీని వ్యవహారాలు ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు. జనతా దళ్ ఏర్పాటు తదుపరి అనేక అంశాలపై విభేదించి పార్టీలు ఏర్పాటు జరిగిన విషయంతో పాటు జనతాపరివార్, సోషలిస్టు



సోమవారం న్యూఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో మీడియాతో ప్రసంగిస్తున్న జనతాదళ్ (యు) సీనియర్ నేత శరద్‌యాదవ్

పార్టీలతో సహా దేశంలోని అన్ని పార్టీల కు విలీనం లేదా విడిపోయిన చరిత్రలు ఉన్నవేనని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారాయన. జెడి(యు) రాజ్యసభ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా తనని తొలగించిన క్రమంలోనే శరద్‌యాదవ్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. తాజాగా తన మద్దతుదారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తూ అసలు జెడియు తనదేననే వాదనని తెరపైకి తెచ్చారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుత పాత్రికేయుల సమావేశంలో శరద్‌యాదవ్‌తో పాటు రాజ్యసభ సభ్యులైన ఆలీ అన్వర్ అన్సారీ, వీరేంద్ర కుమార్ యాదవ్‌లు హాజరయ్యారు.

అన్సారీపై భగ్గుమన్న ఆరెస్సెస్

అభద్రత మీకుంటే వెళ్లిపోవచ్చు

ఆరెస్సెస్ నేత ఇంద్రేష్ కుమార్ ఆగ్రహం



నాగపూర్, ఆగస్టు 13 : దేశ ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేస్తూ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతునే ఉన్నాయి. దేశంలో ముస్లిం వర్గాలు అభద్రతతో ఉన్నట్లు ఉపరాష్ట్రపతి అన్సారీ తన తుది ప్రసంగంలో పేర్కొన్న విషయం విదితమే. ఆర్ఎస్ఎస్‌ని లక్ష్యంగా చేసుకుని అన్సారీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు కథనాలు ప్రసారమయ్యాయి. ఈ అంశంపై ఆరెస్సెస్ తాజాగా స్పందించింది. ఆదివారం ఆరెస్సెస్ నేత ఇంద్రేష్ కుమార్ నాగపూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అనంతం మీడియాతో మాట్లాడుతూ, అన్సారీ పదవీ విరమణ చేయగానే కుహనా లౌకికవాదిగా మారిపోయినట్లు ఉన్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. పదేళ్ల పాటు దేశ ఉపరాష్ట్రపతిగా పనిచేసిన ఆయన తనో లౌకిక వాదినని చెప్పుకోవటం మినహా చేసింది లేదని చెప్పారు. ఉపరాష్ట్రపతిగా పనిచేసిన వ్యక్తి ఈ దేశంలో మైనార్టీలకు రక్షణ లేదంటూ వ్యాఖ్యలు చేయటం చూస్తుంటే ఖచ్చితంగా రాజకీయ ప్రయోజనా లను ఆశిస్తున్నట్లు కనిపిస్తోందని అన్నారు. అన్సారీ వ్యాఖ్యలు దేశంలోని ముస్లింలతో సహా ఏ ఒక్కరూ పట్టించుకోవాల్సిన అవసరం లేదని, ఈ దేశంలో తనకు స్వేచ్ఛ లేదని ఆతను భావిస్తే, ఎక్కడ పూర్తి స్వేచ్ఛ లభిస్తుందో ఆదేశం పేరు ప్రకటించి వెళ్లిపోవచ్చని, ఈ దేశంలో ఎవ్వరికీ అభ్యంతరాలు ఉండవని ఎద్దేవా చేసారు ఇంద్రేష్ కుమార్.

ఇక తలాక్‌పై రిట్లు స్వీకరించం

తేల్చి చెప్పిన సుప్రీం ధర్మాసనం

ముస్లిం మహిళల అభిప్రాయ సేకరణ జరుగుతోంది

తీర్పు రిజర్వులో ఉన్నట్లు పిటీషన్ గుర్తించాలని సూచన



న్యూఢిల్లీ, ఆగస్టు 13 : ముస్లింలలో సంప్రదాయ విడాకులు తలాక్ వ్యవహారంపై తీర్పు వెలువరించాల్సి ఉన్నందున ఈ అంశంపై మరి రిట్లను స్వీకరించబోమని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. ట్రిపుల్ తలాక్‌పై భారత రాజ్యాంగం, నిబద్ధత తదిరత అంశాలపై గురుదాస్ మిత్రా అనే వ్యక్తి దాఖలైన రిట్ పిటీషన్ పరిశీలించిన సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జెఎస్ ఖేహార్ నేతృత్వంలోని డివై చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనం దీనిని కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. మే 11 నుంచి నిర్విరామంగా ఆరురోజుల పాటు జరిగిన విచారణలలో తలక్ వ్యవహారం రాజ్యాంగబద్ధమైనది కాని, మతపరమైన హక్కు విషయమై వాదనలు జరిగిన విషయాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. అంతుకు ముందు సీనియర్ న్యాయవాది సౌమ్య చక్రవర్తి తన వాదనలు వినిపిస్తూ ట్రిపుల్ తలాక్‌లో అహసన్ తలాక్, హసన్‌తలాక్, తలాక్ బిద్దత్ ఉంటాయని ఇవి ముస్లిం మహిళల హక్కులను కాలరాస్తున్నట్లు ధర్మాసనానికి వివరించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి కలుగజేసుకుని గతంలో ఇదే అంశాలపై వాదనలు జరిగి, తలాక్ అంశంపై ఇస్లాం మహిళల అభిప్రాయాన్ని సేకరించి అందించాలని కేంద్రానికి మే 17న ఆదేశాలు జారీ చేస్తూ, తీర్పు రిజర్వులో పెట్టిన విషయాన్ని పిటీషనర్ గమనించాలని, తుది తీర్పు రాకుండా ఇదే అంశంపై పదే పదే పిటీషన్లు దాఖలు చేయటం ప్రయోజనకారి కాదని వ్యాఖ్యానిస్తూ, రిట్ తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు.

తమిళనాడుకు నీట్ మినహాయింపు

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి - ఎట్టకేలకు సిఎం పళని వినతిని మన్నించిన కేంద్రం

న్యూఢిల్లీ, అగస్టు 13 : ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా నీట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ వినతిని ఎట్టకేలకు కేంద్రం మన్నించింది. ఆదివారం కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు సహాయ పడేందుకు వీలుగా ఓ ఏడాది పాటు నీట్ నుంచి మినహాయింపు ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించినట్లు వివరించారు. తమిళనాడులో ఇప్పటికే నీట్ నిబంధనల ప్రకారం ప్రయివేటు కళాశాలలు, డీమ్డ్ విశ్వ విద్యాలయాలకు సంబంధించి అన్ని వైద్య కళాశాలలు నడుస్తున్నట్లు చెప్పారు. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో గ్రామీణ విద్యార్థుల నుంచి నీట్‌కు దరఖాస్తులు రావటం చాలా కష్టంగా మారిందని, ఈ పరీక్షలకోసం పూర్తి అవగాహనతో పాటు తగిన శిక్షణ ఇచ్చేందుకు వీలుగా మినహాయింపు ఇవ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా నిర్ణయం తీసుకున్నట్లు సీతారామన్ వివరించారు.

ఇదిలా ఉండగా, తమిళనాడు ప్రభుత్వం గతంలో జాతీయ అర్హత పరీక్ష (నీట్) నుంచి మినహా యించా



లంటూ చివరి ప్రయత్నంగా 85శాతం తమిళ సిలబస్ విద్యార్థుల కోసం మంటూ రిజర్వేషన్ సైతం ప్రకటించింది. అయితే ఈ రిజర్వేషన్లను హైకోర్టు కొట్టి వేయటంతో సుప్రీంలో అప్పీలు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. దీనికితోడు గత ఏడాది నీట్ నుంచి మినహాయింపు విషయమై విపక్షాలతో సహా అధికార పక్షం చేసిన ప్రయత్నాలన్నీ విఫలం కావటంతో తమిళ విద్యార్థులు నీట్ ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. అయితే ఫలితాలలో తమిళ విద్యార్థులు పూర్తిగా వెనుకబడి పోవటంతో నీట్ మినహాయింపుకోసం అసెంబ్లీ ఓ బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపి, ఆమోదం కోసం ఎదురుచూస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే ఈ ఏడాది వరకు నీట్ నుంచి తమిళ విద్యార్థులకు మినహాయింపు కోరుతూ కేంద్రానికి లేఖ పంపడంతో పాటు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి పళని సామి ప్రధానిని కలిసి ప్రత్యేకంగా ఈ విషయమై కోరారు.

కాశ్మీర్‌లోయలో ఎన్‌కౌంటర్

ముగ్గురు ఉగ్రవాదుల హతం

శ్రీనగర్, ఆగస్టు 13 : కాశ్మీర్‌లోయనుంచి ఉగ్రవాదులను ఏరివేయాలన్న లక్ష్యంతో ముందుకు దూసుకెళ్తున్న భారత భద్రతా దళాలల చేతిలో మరో ముగ్గురు హతమయ్యారు. పోషియన్ వద్ద ఉగ్రవాదులు సమావేశమైనట్లు స్పష్టమైన సమాచారం అందటంతో ఈ ప్రాంతాన్ని సైన్యం చుట్టు ముట్టింది. లొంగిపోవాలని సైన్యం హెచ్చరికల్ని తోసిపుచ్చుతూ ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో భద్రతాదళాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఇరువర్గాల మధ్య జరిగిన కాల్పులలో ముగ్గురు ఉగ్రవాదులు మరణించగా వీరిలో హిజబుల్ దళ ప్రథమశ్రేణి కమాండర్ యాసిన్ యాతూ ఉన్నట్లు సమాచారం.

కేంద్రం ఆదేశాలు పట్టించుకోవద్దు

పశ్చిమబంగ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటన

సర్వశిక్షాభియాన్ పాఠశాలల్లో పంద్రాగస్టుపై వివాదం

విద్యార్థుల్లో దేశభక్తి ప్రేరేపించాలన్న మానవ వనరుల విభాగం

అమలు చేయద్దంటూ పశ్చిమబంగ విద్యాశాఖ ఉత్తర్వులు



కోల్‌కతా , అగస్టు 13 : పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల మధ్య పలురకాల పోటీలు ఏర్పాటు చేయాలన్న కేంద్ర ఆదేశాలపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి భగ్గుమన్నారు. ఆదివారం ఇందుకు విరుద్ధమైన ఆదేశాలు జారీ చేస్తూ కేంద్ర మానవవనరుల శాఖ జారీచేసిన ఆదేశాలు పాటించ నవసరంలేదని తేల్చి చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని దేశంలో తమ నిధులతో నడుస్తున్న సర్వశిక్షాభియాన్ మిషన్ సారధ్యంలో నడుస్తున్న అన్ని పాఠశాలల్లో స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా ఈనెల 8 నుంచి 158 వరకు వకృత్వం, క్విజ్, దేశభక్తినినాదాలు, కవాతులు, ఉదయకాల వాయిద్యాల నిర్వహణ, దేశ అభివృద్ధి, స్వచ్ఛభారత్, జాతి సమైక్యత ఇలా పలు కార్యక్రమాల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించాలని, ఇందుకు మానవ వనరుల విభాగం అందించే డాక్యుమెంటరీలను ప్రదర్శించాలని, స్వాతంత్ర్య ఉద్యమంపై సమరయోధులపై దేశభక్తి పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని గతనెల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

అయితే మమత బెనర్జీ ఈ ఆదేశాలను స్వాతంత్ర్యదినోత్సవానికి ముందురోజు తప్పుపడుతూ మీడియా సమావేశాన్ని నిర్వహించడంతో పాటు కేంద్ర ఆదేశాలు పాటించవద్దని, కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరంలేదన్న తీరుగా పశ్చిమబెంగాల్ విద్యాశాఖ శుక్రవారం జారీ చేసిన ఆదేశాలపై బిజెపి నిరసనలు వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే మమత కేంద్రంపై మరోమారు విరుచుకు పడేందుకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఆధారంగా చేసుకున్నట్లు కనిపిస్తోంది.

బిందు సేద్యానికి జిఎస్టి దెబ్బ

నత్తనడకన అమలు, పెండింగ్‌లో దరఖాస్తులు

హైదరాబాద్, అగస్టు 13, ప్రభాతవార్త: జీఎస్టీ ప్రభావం బిందు సేద్యంపై తీవ్రంగా చూపుతోంది. ఇప్పటి వరకూ నిధుల సమస్యతో తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం అమలుకు అవాంతరాలు ఏర్పడగా, జీఎస్టీ పుణ్యమా అని ఇప్పుడు బిందు సేద్యం వెనుకబడిపోయే ప్రమాదం ఏర్పడింది. జీఎస్టీ కారణంగా బిందు సేద్యం పరికరాలపై 18 శాతం అదనంగా పన్ను పడుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇరకాటంలో పడింది. బిందు సేద్యం పరికరాల నుండి వాటిని ఏర్పాటు చేసేంతవరకూ హెక్టారుకు ఒక్కొక్క కంపెనీ ఒక్కో రేటును అమలు చేస్తోంది. నేతఫాం ఇరిగేషన్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ మైక్రో ఇరిగేషన్ నిమిత్తం హెక్టారుకు 40 వేల రూపాయల చొప్పున రేట్లు వసూలు చేస్తోంది. అదే రైన్ డ్రిప్, రైన్ బర్డ్ కంపెనీలు అయితే 30 వేల రూపాయలు, డ్రిప్ టెక్ ఇండియా కంపెనీ దాదాపు 25 వేల రూపాయలుగా ధరలను నిర్ణయించాయి. జీఎస్టీ కారణంగా హెక్టారుకు దాదాపు రెండు వేల రూపాయల వరకూ అదనంగా ఖర్చవుతోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారం అవుతోంది. ప్రతీ నీటి చుక్కను సద్వినియోగం చేసుకునేందుకు బిందు సేద్యానికి సబ్సిడీ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహాన్ని ఇస్తోంది. ఈనేపథ్యంలో మైక్రో ఇరిగేషన్ పథకాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం వెనుకాడుతున్నట్లు తెలియచ్చింది. బిందు సేద్యానికి నిధుల కారణంగా వేలాది ధరఖాస్తులు పెండింగ్‌లో పడ్డాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నాబార్డు నుండి బిందు సేద్యానికి 1,020 కోట్ల రూపాయలను రుణంగా తీసుకువస్తోంది. కాగా బిందు సేద్యం నిమిత్తం చేసుకున్న దరఖాస్తులకు విముక్తి కలుగడం లేదనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. 2016-17 సంవత్సరంలో బిందు సేద్యం నిమిత్తం రాష్ట్రవ్యాప్తంగా 1,49,629 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా వీటిలో కేవలం 13,364 మందికే మంజూరు చేసినట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకుగాను 302 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 38,285 హెక్టార్లలో ఈ పథకాన్ని అమలు చేసింది. అదేవిధంగా 2015-16 సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా 1,65,465.33 హెక్టార్లలో బిందు సేద్యాన్ని అమలు చేసేందుకు 1,49,629 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో 13,364.78 హెక్టార్లలో అమలు చేసేందుకు 11,693 దరఖాస్తులకు సంబంధిత అధికారులు అనుమతినిచ్చారు. ఇందుకుగాను 10 కోట్ల 98 లక్షల 03 వేల రూపాయలను శాంక్షను చేశారు. బిందు సేద్యానికి దరఖాస్తు చేసుకున్న జిల్లాల్లో అత్యధికంగా మహబూబ్‌నగర్‌లో 34,559 మంది రైతులు 39,090.89 హెక్టార్లకు దరఖాస్తు చేసుకున్నారు. రెండో స్థానంలో మెదక్ జిల్లా నుండి ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. ఈ జిల్లాలో 30,568 మంది రైతులు 34,713.55 హెక్టార్లలో బిందు సేద్యానికి ఆసక్తి చూపారు. వీటితోపాటు, వరంగల్, కరీంనగర్, నల్లగొండ తదితర జిల్లాల నుండి సైతం బిందు సేద్యానికి దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులకు పరిపాలనా అనుమతులు ఇచ్చిన వాటిలో ఎస్సీలకు సంబంధించి 1,363 మందికి చెందిన 1,232.65 హెక్టార్లలో బిదు సేద్యాన్ని మంజూరు చేసింది. అలాగే గిరిజనుల 1,022 మంది గిరిజనులకు చెందిన 1,098.99 హెక్టార్లు ఉండగా, ఇతర వర్గాలకు చెందిన రైతులు 9,308కి 1,10,33.14 హెక్టార్లకు అధికారులు బిందు సేద్యానికి అనుమతినిచ్చారు. ఈవిధంగా మంజూరు చేసిన వాటిల్లో మెదక్ జిల్లాలో 3,377 మంది రైతుల దరఖాస్తులను మంజూరు చేయగా, నల్లగొండ జిల్లాల్లో ఒక్క దరఖాస్తునూ శాంక్షను చేయ లేదనేది అధికారిక లెక్కలే వెల్లడిస్తున్నాయి. ఆదిలాబాద్ జిల్లాల్లో పేరుకే బిందు సేద్యం దరఖాస్తులను మంజూరు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. తాజాగా జీఎస్టీ దెబ్బతో ఈ పథకం మరింత వెనుకబడిపోయే ప్రమాదం ఏర్పడిందనే ఆందోళన అధికారవర్గాల్లో వ్యక్తమవుతోంది.

అనుభవం లేని సంస్థలకు రుణాలు

- గ్రామీణ విద్యుదీకరణ సంస్థ, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లకు కాగ్ అక్షింతలు

- ప్రైవేటు విద్యుత్ సంస్థల రుణాల మంజూరులో భారీగా నిబంధనల ఉల్లంఘన

- అర్హత లేని సంస్థలకు అప్పనంగా వేలకోట్లు, మొండి బకాయిలుగా మారిన రుణాలు

హైదరాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త: కేంద్ర విద్యుత్‌శాఖ అనుబంధ విభాగాలైన గ్రామీణ విద్యుదీకరణ సంస్థ (ఆర్ఇసి), పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్(పిఎఫ్‌సి)లు ఇష్టానుసారంగా ప్రైవేటు విద్యుత్ సంస్థలకు రుణాలు మంజూరు చేసినట్లు కాగ్ గుర్తించింది. అనుభవం లేని, ఆర్థిక సామర్థ్యంలేని సంస్థలకు భారీ ఎత్తున రుణాలు మంజూరు చేసిందని కాగ్ అక్షింతలు వేసింది. గత 2013-14 నుంచి 2015-16 మధ్యకాలంలో స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులైన నాగార్జున, ల్యాంకో,కృష్ణాగోదావరి, జివికె వంటి సంస్థలకు పెద్ద ఎత్తున రుణాలు ఇవ్వడాన్ని కాగ్ తీవ్రంగా తప్పుపట్టింది. ఆర్ఇసి, పిఎఫ్‌సిలు నాగార్జున, ల్యాంకో,కృష్ణాగోదావరి, జివికె వంటి సంస్థలకు రూ.47,706.88కోట్లు రుణాలు ఇచ్చాయి. రుణాలు మంజూరు సమయంలో అంతర్గత నిబంధనలు, రిజర్వు బ్యాంకు మార్గదర్శకాలను యదేశ్చగా ఉల్లంఘించారని కాగ్ తేల్చింది. విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటులో అనుభవం లేని సదరు సంస్థలకు కట్టబెట్టడం వల్ల నిర్ణీత గడువులో పూర్తి చేయలేక పోయాయని కాగ్ తన నివేదికలో పేర్కొంది. ఆర్ఈసి, పిఎఫ్‌సిలు సరిగా అంచనా వేయకపోవడం వల్లే పెద్ద ఎత్తున నష్టం వచ్చిందని పేర్కొంది. తొమ్మిది ప్రాజెక్టుల షెడ్యూళ్లను వాయిదా వేయడంతో ఆరు ప్రాజెక్టులకు సంబంధించి నిర్మాణం సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల వడ్డీ భారం రూ.13,313.78 కోట్లు అధనంగా పెరిగిందని, మరో మూడు రుణాల్లో రూ.3,038.44కోట్లు మొండి బకాయిలుగా మారాయని పేర్కొంది.

ల్యాంకో బబంద్ పవర్ ప్రాజెక్టు, ల్యాంక్ విదర్భ థర్మల్ పవర్ ప్రాజెక్టు, ల్యాంకక్ష అమర్‌కంటక్ పవర్ ప్రాజెక్టులకు రుణాలు మంజూరుచేసే సమయంలో ఆర్ఈసి ప్రాజెక్టు నిర్మాణ సమయంలో వడ్డీ కింద రూ.496.02కోట్లను సర్దుబాటు చేసిందని, అసలు, వడ్డీ, నిర్మాణ సమయంలో పడే వడ్డీలు సమానమైన మొత్తం కంటే ఎక్కువ మొత్తంలో రుణాలు మంజూరు చేశారని తప్పుపట్టింది. విద్యుత్ ప్రాజెక్టులకు రుణాలు ఇచ్చే సందర్భంలో చార్టర్డ్ అకౌంటెంట్‌లు ఇచ్చే ధృవపత్రాలపైన ఆధారపడకుండా నాణ్యత ప్రమాణాల కోసం సొంత వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని రిజర్వ్‌బ్యాంకు 2013లో మార్గదర్శకాలు ఇచ్చినా ఆర్ఈసి కానీ, పిఎఫ్‌సి కానీ అలాంటి వ్యవస్థలను ఏర్పాటు చేకోకుండా ప్రైవేటు సంస్థలు ఇచ్చిన ధృవపత్రాలపైనే ఆధారపడి రుణాలు మంజూరు చేశాయని, కాగ్ తన నివేదికలో పేర్కొంది. కాగ్ ఆడిట్ నిర్వహించిన తొమ్మిది సంస్థలు సుమారు రూ.2457.60కోట్లను బొక్కేశాయని తేల్చేసింది. రోడ్లు,రహదారుల నిర్మాణం, నీటి సరఫరా, విద్యుత్ సరఫరాలైన్ల అభివృద్ధిలో అనుభవం ఉన్న నాగార్జున కన్ స్ట్రక్షన్స్ పవర్ ప్రాజెక్ట్స లిమిటెడ్(ఎన్‌పిపిసిఎల్) 1320మెగావాట్ల సామర్థ్యంతో థర్మల్ ప్రాజెక్టు ఏర్పాటు చేశారని, విద్యుత్ ఉత్పత్తిలో కనీస అనుభవం, సామర్థ్యం కానీ లేని ఈ సంస్థకు ఆర్ఈసి రుణం ఇచ్చిందని, ఇదే రీతిలో విద్యుత్ ఉత్పత్తి రంగంలో అనుభవం లేని ల్యాంకో అమర్ కంటక్ పవర్ లిమిటెడ్, ల్యాంకోవిదర్భ థర్మల్ లిమిటెడ్ సంస్థలకు రుణాలు మంజూరు చేసిందని కాగ్ తప్పుపట్టింది. ఎన్‌సిసి పవర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌లో నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్(ఎన్‌సిసిఎల్), గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ కలిపి 2014అక్టోబరు నాటికే రూ.1761.72కోట్లు ఈక్విటీ సమకూర్చుకోగా వాటిలో ఎన్‌సిసిఎల్ వాటా రూ.831.19కోట్లు, గాయాత్రి వాటా రూ.930.53కోట్లు, 2015 మార్చి వరకు ఎన్‌సిసిఎల్ రూ.1478.13కోట్లు, గాయాత్రి రూ.1913.03కోట్లు ఈక్విటీ సమకూర్చాల్సి ఉందని,కాగా 2014-15 వరకు గాయాత్రి పవర్ కు రూ.685.74కోట్లు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు వెల్లడించిందని, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ పవర్ ప్రాజెక్స్ సంస్థకు ఈక్విటీ సమకూర్చేంత సామర్థ్యం లేదని రుణాలు విడుదల చేసిన సంస్థలు ఆర్ఈసి, పిఎఫ్‌సి గుర్తించలేకపోయాయని తప్పుపట్టింది. అదే విధంగా ల్యాంక్ అమర్‌కంఠక్ ప్రాజెక్టు లిమిటెడ్ సంస్థలకు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణం మంజూరు చేసే సమయానికి సంస్థపై రూ.5850కోట్లు ఈక్విటీ భారం ఉన్నా దాన్ని పట్టించుకోలని పేర్కొంది. అంతే కాదు ల్యాంకోకు చెందిన మరో రెండు ప్రాజెక్టులకు రుణాల మంజూరులోనూ ఇలాంటి వైఖరి అనుసరించారని నివేదికలో పేరొ ంది. జివికె ర్యాటల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్టు లిమిటెడ్ సంస్థ పూరి నష్టాల్లో ఉన్నా 2013లో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణం మంజూరు చేసిందని కాగ్ తప్పుపట్టింది. ప్రాజెక్టు వ్యయం రూ.6272.77కోట్లు కాగా 2013 ఏప్రిల్ 2 నాటికే రూ.4706కోట్లు రుణం మంజూరు చేసిందని తన నివేదికలో పేర్కొంది. నిధులను పెద్ద ఎత్తున దుర్వినియోగం చేసినట్లు వెల్లడించింది. జివికె నాన్ ఇసి చూపించకుండానే 2013లో రూ.816.90 కోట్లు.జూలై 2014లో రూ.380కోట్లు, పవర్ ఫైనాన్స కార్పొరేషన్ రుణం మంజూరు చేసిందని తన నివేధికలో స్పష్టం చేసింది.

కృష్ణాగోదావరి పవర్ యుటిలిటీస్ లిమిటెడ్ ప్రమోటర్లకు ఎం.వెంకటరత్నం అండ్ అసోసియేట్స్, పిటిసి ఇండియా, క్రెబ్స్ బయోకెమికల్స అండ్ ఇండస్ట్రీస్‌లకు ఏమాత్రం ఆర్థిక సామర్థ్యం లేకపోయినా పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణం ఇచ్చిందని పేర్కొంది. ఫలితంగానే ప్రాజెక్టు గడువులోగా పూర్తి కాలేదని వెల్లడించింది. మీనాక్షి పవర్ లిమిటెడ్ సంస్థలకు థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో తగిన అనుభవం లేకపోయినా రూరల్ ఎలక్ట్రిఫికేషన్ సంస్థ రుణం ఇచ్చింది. ఏడు ప్రాజెక్టులు ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి లేదని తెలిసినా గ్రామీణ విద్యుదీకరణ సంస్థ, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లు ఇష్టానుసారంగా రుణాలు ఇచ్చాయని కాగ్ తీవ్రంగా తప్పుపట్టింది.

ఘనంగా గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు ప్రదానం



చెన్నైలో గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో గవర్నర్ విద్యాసాగర్‌రావు, నటి స్నేహ, సుహాసిని తదితరులు

చెన్నై, ఆగస్టు 13, ప్రభాతవార్త: గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు ప్రదానోత్సవ కార్య క్రమం చెన్నైలో ఘనంగా జరిగింది. ప్రముఖ నటుడు గొల్లపూడి మారుతీరావు కొడుకు శ్రీని వాస్ తొలిచిత్రం ప్రేమపుస్తకం షూటింగ్‌లో ప్రమాదవశాత్తు మరణించారు. ఆయన జ్ఞాప కార్థం కుటుంబ సభ్యులు గొల్లపూడి శ్రీనివాస్ మెమోరియల్ ఫౌండేషన్ నెలకొల్పి ప్రతి ఏడాది గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డును భారతీయ చిత్ర పరిశ్రమలోని వివిధ భాషలకు చెందిన ఉత్తమ తొలి దర్శకులకు 1997 నుంచి అందజేస్తున్నారు. గత ఏడాది 'లెన్స్' అనే ఆంగ్ల చిత్రానికి గాను జయప్రకాశ్ ఈ అవార్డును అందుకున్నారు. 2016 సంవత్సరానికి గానూ గోది బన్న సదరణ మైకట్టు' అనే కన్నడ చిత్రానికి గానూ ఆ చిత్ర దర్శకుడు హేమంత్ ఎం.రావు గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమం శనివారం రాత్రి చెన్నై, మ్యూజిక్ అకాడమీలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తమిళనాడు గవర్నర్ విద్యాసాగర్‌రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అతిథులుగా కన్నడ ప్రముఖ దర్శకుడు రాజేంద్రసింగ్ బాబు, ఛాయా గ్రాహకుడు పీసీ శ్రీరామ్, నటి స్నేహ పాల్గొనా న్నరు. కార్యక్రమంలో తొలుతే ఐ ఆఫ్ ది సినిమా' గురించి నటుడు ఆశిష్ విద్యార్థి ఉపన్యసించారు. అనంతరం ప్రముఖ ఛాయాగ్రాహకుడు పీసీ శ్రీరాం మాట్లాడుతూ గొల్లపూడి శ్రీనివాస్ లేక పోవడం వారి కుటుంబానికి తీరని లోటని తెలి పారు.

ఏడుకొండలకు వరుససెలవుల ఎఫెక్ట్!



ఆదివారం శ్రీవారి దర్శనకోసం బారులు తీరిన భక్తజనం

తిరుమల,ఆగస్టు 13 ప్రభాతవార్త: శ్రావణమాసం, వరుసగా నాలుగురోజులు సెలవులు రావడంతో ఏడుకొండలపై భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం ఉదయానికే వైకుంఠం-2లో అన్ని కంపార్టుమెంట్లునిండిపోయి భక్తుల క్యూలైన్ రోడ్డుపైకి చేరాయి. స్వామివారి దర్శనానికి 12గంటలు సమయం పడుతుండగా సాయంత్రానికి ఈ రద్దీ కాస్తపెరిగి 16గంటలు నిరీక్షించాల్సివసో ్తంది. వరుసగా శనివారం నుంచి మంగళవారం వరకు సెలవులుకావడంతో ఇష్టదైవం మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు కొండకు చేరుకుంటున్నారు. భక్తుల సంఖ్య పెరగడంతో కొండపై కిటకిటలాడుతోంది. పెరిగిన భక్తుల రద్దీతో కనీస సౌకర్యాలు పొందడం కోసం అవస్థలు పడుతున్నారు. గదుల కోసం గంటలుగంటలు సిఆర్‌వో,టిబిసి కౌంటర్ల వద్ద బారులు తీరినా భక్తులకు వసతి సౌకర్యం దొరకడం గగనంగా మారింది. సాయంత్రానికి వైకుంఠం-2లోని అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి 16గంటలు సమయం నిరీక్షించాల్సివస్తోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 69,339వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రతి ఒక్కరికీ మహాలఘుదర్శనంలో స్వామివారిని దర్శించుకునేలాచూశారు. శ్రీవారి హుండీ ఆదాయం 3.42కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది.

ఆస్తిపన్ను వసూళ్లలో సంస్కరణలు ఎక్కడ?

- తప్పుడు అసెస్‌మెంట్‌లతో ఖజానాకు చిల్లులు, ప్రకటనలకే పరిమితమైన సంస్కరణలు

- పన్ను చెల్లించని నివాసాలపై దృష్టిసారించనివైనం, అమలుకు నోచుకోని జిఐఎస్‌తో విధానం

హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఆస్తిపన్ను వసూళ్లలో కొత్త సంస్కరణలు నోచుకోవడం లేదు. గతంలో ఉన్న నివాసాల నుంచి పన్నులు వసూలు అయితే చాలని, కొత్త వాటి గురించి తమకెందుకులే అన్నట్లు మున్సిపల్, పంచాయితీ శాఖలు వ్యవహరిస్తున్నారు. దీంతో కోట్లలో రావాల్సిన పన్నులు లక్షల్లో మాత్రమే వసూలు అవుతున్నాయి. కొత్తకొత్త సంస్కరణలు చేపడతామని అధికారులు పేర్కొన్నప్పటికీ ఆచరణలో మాత్రం కనిపించడం లేదు. గతంలో కాగ్ ఆక్షేపణలు చెప్పినా సంస్కరణల వేగం మాత్రం పెరగడం లేదు. పన్నులు చెల్లించని నివాసాలపై దృష్టిసారించడం లేదు. తెలంగాణలో గ్రామస్థాయి మొదలు పట్టణ ప్రాంతాల వరకు ఒక్కొక్క చోట ఎన్ని నివాసాలు ఉన్నాయి...ఎన్ని అంతస్థులలో భవనాలు నిర్మించారు...అందులో ఎంత స్థలం వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారు...వీటికి సంబంధించి ఎంత మేర పన్నులు చెల్లిస్తున్నారన్న అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన దాఖలాలు లేవు. వాస్తవ పరిస్థితులు, పన్ను చెల్లిస్తున్న పరిస్థితులు అందుకు చాలా భిన్నంగా కనిపిస్తున్నాయి. ఉదాహరణకు నాలుగు అంతస్థుల భవనానికి పన్ను చెల్లించాల్సి ఉండగా, కానీ చాలా వరకు ఒక అంతస్తుకు సంబంధించిన పన్ను మాత్రమే చెల్లిస్తున్నారు. వాణిజ్య రూపంలో రావాల్సి ఉండగా, గృహ అవసరాలకు సంబంధించి పన్నులు చెల్లింపులు జరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి సంవత్సరం పన్ను రూపంలో గ్రామాల మొదలు పట్టణాల వరకు ఎగవేసే వారి శాతం పెరుగుతూ పోతుంది. ఇకపోతే ప్రతి సంవత్సరం పూర్తిస్థాయిల్లో పన్నులు మాత్రం చెల్లింపులకు నోచుకోవడం లేదు. దీంతో పాటు ఆప్రాంతాల్లో ఎంత మంది ఆస్తిపన్ను చెల్లిస్తున్నారన్న వివరాలు గ్రామస్థాయిల్లోగానీ, పట్టణ స్థాయిలో గానీ లేవు. అసలు ఎన్ని నివాసాలు ఉన్నాయన్న విషయంపైనే స్పష్టత కనిపించడం లేదని చెప్పొచ్చు. కొత్త కొత్తగా నివాసాలు పుట్టుకొస్తుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇకపోతే కొత్తగా ఎంత మంది దరఖాస్తులు చేసుకుంటున్నారు, పాతవి ఎన్ని నివాసాలు ఉన్నాయి, పాతవాటిలో ఎన్ని నివాసాలు కూల్చివేతలు జరుగుతున్నాయి, కొత్తగా ఎన్ని నిర్మాణాలు జరుగుతున్నయన్న వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ ఉండాల్సి ఉండగా అలా జరగడం లేదు. వాస్తవంగా ఉన్న పరిస్థితులకు అధికారులు చెప్పిన సమాధానాలకు, రికార్డులుకు ఏమాత్రం పొంతన కుదరడం లేదు. దీంతో పన్నుల రూపంలో రావాల్సిన మొత్తాలు చేరడం లేదు. దీంతో కోట్లు నష్టపోవాల్సి వస్తుంది.

గ్రామపంచాయితీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌ల పరిధిలో అధికారులు ఇంటింటికి తిరిగి సర్వేనిర్వహించి పన్నులు వసూలు చేస్తే భారీగా ఆదాయం సమకూరేది. ప్రస్తుతం వస్తున్న ఆదాయం కంటే మూడు, నాలుగు రెట్లు అదాయం వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా నివాసాల సంఖ్య కూడా భారీగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. దీనికి ఉదాహరణే గత కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్ మహానగర పాలక సంస్థ చేసిన అధికారులు నిర్వహించిన సర్వే. ఒక్కో సర్కిల్ పరిధిలో 50-70 శాతానికిపైగా నివాసాలు తప్పుడు అసెస్‌మెంట్‌లు అందిస్తుండగా, మరికొన్ని ప్రాంతాలలో అసలు అస్తిపన్నే చెల్లిచడంలేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గత ప్రభుత్వంలో ప్రకటించిన జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎంపై భారత ప్రభుత్వ మార్గదర్శకాలను సైతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు పరిగణలోకి తీసుకోవడం లేదు. నిబంధనల ప్రకారం ప్రతి ఆస్తి, దాని వినియోగం, ప్రతి ప్రాంతంలోని విద్యుత్ నెట్‌వర్క్, ప్రతి ప్రాంతానికి కల్పించిన నీటి సరఫరా సదుపాయం మొదలైన వాటిని గుర్తించేందుకు జిపిఎస్ విధానం అవసరం అని ప్రకటించింది.

కానీ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో ఎక్కడా కూడా పూర్తిస్థాయిలో అమలు అవుతున్న దాఖలాలు కనిపించడం లేదు. ఈ విషయాన్ని మొదలు హడావుడి చేసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు ఇప్పుడు ఈ సంగతి మరిచిపోయారని చెప్పొచ్చు. కాగ్ ఆక్షేపన తెలిపినా దీనిపై ప్రభుత్వం శ్రద్ధ ఎందుకు చూపడం లేదన్నది ప్రశ్నార్థకంగామారింది. కార్పొరేషన్‌లలో పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ఒక్కొక్క కార్పొరేషన్‌లో ఒక్కొక్క వార్డులో ఉన్న ఒక్క డాకెట్‌లను పరిశీలిస్తే భారీగా తేడాలు కనిపిస్తాయి. ముఖ్యంగా ప్రతి ఒక్కరు ఆస్తిపన్ను చెల్లిస్తే ప్రస్తుతం వస్తున్న ఆదాయం కంటే కూడా భారీ ఖజానాకు చేరే అవకాశం ఉంటుంది. గతంలో కాగ్ ఆక్షేపనలు తెలిపినా ఒక్క అడుగు కూడా ముందుకు కదలడం లేదు. ఏదీఏమైనా ఇప్పటికైన దీనిపై ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎస్ఐ ఖలీల్‌కు కన్నీటి వీడ్కోలు

- పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు

- భారీగా తరలి వచ్చిన అధికారులు, బంధువులు,ప్రజలు



ఆదివారం కోస్గి మండలం గుండుమాల్ గ్రామంలో ఖలీల్ అంత్యక్రియల దృశ్యం

కోస్గి,ఆగస్టు 13,ప్రభాతవార్త: వికారాబాద్ స్పెషల్‌బ్రాంచ్ విభాగంలో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ ఖలీల్ శనివారం రంగాజిల్లా రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఔటర్ సర్వీస్ రోడ్డులో దుర్మరణం చెందారు.ఆదివారం ఖలీల్ మృతదేహానికిఉస్మానియా ఆసుపత్రిలో పోస్టుమాస్టర్ నిర్వహించి ఎస్ఐ ఖలీల్ స్వగ్రామమైన కోస్గి మండలం గుండుమాల్ గ్రామంలో అంత:క్రియలు నిర్వహించారు.గ్రామంలోని జామమజీద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అక్కడి నుంచి ఊరేగింపుగా గ్రామశివారులోని ఖబ్రస్తాన్ వరకు అంతిమయాత్రను నిర్వహించారు.ఖబ్రస్తాన్‌లో ఎస్ఐ ఖలీల్ భౌతికాయం ముందు ఎస్ఐ సాయప్ప అధ్వర్యంలో పోలీసుల లాంఛనాలతో అంత:క్రియల్లో భాగంగా పోలీసులు మూడు రౌండ్ల గాలిల్లోకి కాల్పులు జరిపారు..అనంతరం ముస్లీమ్ అచారం ప్రకారం అంత:క్రియలు నిర్వహించారు.పేద కుటుంబంలో పుట్టి ఎస్ఐగా ఎదిగిన ఖలీల్ అందరితో కలిసిమెలసి ఉండేవాడని అలాంటి మంచి మనిషి ఒకేసారిగా మృతి చెందడం గ్రామమంతా విషాదచాయలు అలుముకుంది.ఎస్ఐ ఖలీల్ అంతిమయాత్రలో భారీగా వికారాబాద్ జిల్లా పోలీస్ అధికారులు,స్థానిక పోలీస్ అధికారులు,బంధువులు,సన్నిహితులు,వివిధ గ్రామాల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ విద్యామండలికి ఉత్తమ అవార్డు

హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యా మండలి చేపట్టిన డిజిటల్ వినియోగానికి అత్యుత్తమ అవార్డు లభించింది. ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ ఎ.అశోక్ ఈ అవార్డును అందుకున్నారు. ఢిల్లీలో శనివారం నిర్వహించిన వరల్డ్ ఎడ్యుకేషన్ సమ్మిట్ - 2017 సందర్భంగా శ్రీలంక విద్యాశాఖ మంత్రి వీఎస్.రాధాకృష్ణన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. తెలంగాణలో ప్రవేశ పెట్టిన డిజిటల్ విధానం తీరు అద్భుతంగా ఉందన్నారు. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాలల గుర్తింపును ఆన్‌లైన్‌లో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ ద్వారానే జూనియర్ కళాశాలలు దరఖాస్తులు సమర్పించాలన్నారు. పరిశీలన కూడా ఆన్‌లైన్‌లోనే జ రుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన కళాశాలలకు ఆన్‌లైన్‌లోనే అనుబంధ గుర్తింపును జారీ చేస్తున్నట్లు చెప్పారు. అవినీతి, అక్ర మాలకు తావు లేకుండా ఈ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. దీన్ని సమర్థవంతంగా విద్యా మండలి నిర్వహిస్తుందని అశోక్ సమ్మిట్‌లో వివరించారు. అసెట్ బేస్డ్ మేనేజ్‌మెంట్ ద్వారానే పరీక్షలు, అకాడమిక్, అడ్మినిస్ట్రేషన్ నిర్వహణ జరుగుతుందన్నారు. పరీక్షలు, స్పాట్ వ్యాలువేషన్ క్యాంపు మేనేజ్ మెంట్ సిస్ట మ్‌తో పాటు ఆధార్ ఆధారంగా హాజరు నమోదు, పేమెంట్లు కూడా చేపట్టడుతున్నట్లు చెప్పారు. ఆధునిక డిజిటల్ విధానంలో గణనీయంగా కృషి చేసి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఉపయోగించుకుంటూ పరీక్షలు, సంస్కరణలు, ఆ కాడమిక్, అడ్మినిస్ట్రేషన్ విద్యార్థులకు మెరుగైన సేవలు అంది స్తున్నట్లు చెప్పారు. విద్యాపరంగా విశిష్ట సేవలు అందించినందుకు బెస్ట్ డిజిటల్ ఇన్సియేటివ్ ఇన్ గవర్నమెంట్ అవార్డును అందజేసిందని అశోక్ తెలిపారు.

తెలంగాణను విత్తన భాండాగారంగా మార్చాలి: మంత్రి పోచారం

హైదరాబాద్, అగస్టు 13, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రాన్ని వ్రితన భాండాగారంగా మార్చాలని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనిసరెడ్డి అన్నారు. దేశానికే కాకుండా ప్రపంచానికే విత్తనాలను సరఫరా చేసే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో శుక్రవారం విత్తనోత్పత్తి క్షేత్రాధికారులు, విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, శాస్త్రవేత్తలు, వ్యవసాయ, ఉద్యాన శాఖ కమిషనర్లతో మంత్రి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రానికి కావాల్సిన నాణ్యమైన విత్తనోత్పత్తి చేయడానికి పరస్పర సహకారంతో కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో 2,638 మంది వ్యవసాయ విస్తరణ అధికారులు రాబోతున్నారని చెప్పారు. వ్యవసాయ విస్తరణ అధికారులు అందరూ మరింత సమ ర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సీడ్ ఫామ్స్ ప్రభుత్వ భూమి విస్తీర్ణం అంత సాగులోకి రావాలని, అప్పుడే రాష్ట్రానికి అవసరమైన విత్నతాలు సరఫరా చేసే స్థితి వస్తుందని పేర్కొన్నారు. గ్రామ రైతు సంఘాలను త్వరలో ఏర్పాటు చేయబోతున్నామన్నారు. గ్రామంలోఇన మంచి ఆలోచనాపరులను గ్రామ సమన్వయ కమిటీ సభ్యులుగా నియమిస్తామని వివరించారు. వ్యవసాయ విస్తరణాధికారులు యూనిట్ ప్రమాణికంగా ఉంటుందని, ప్రతీ క్లష్టర్ వారీగా సమావేశాలు నిర్వహణ చేయబడుతుందని చెప్పారు. దీనిలో రైతు సమావేశాలు తరచూ జరుగతాయన్నారు. విత్తన దిగుబడిని పెంచేందుకు వెయ్యి మంది రిసోర్స్ పర్సన్స్‌ను తయారు చేస్తున్నామని వెల్లడిచారు. వ్యయసాయ శాఖ ముందు ముందు ఒక టాప్ సూపర్ డిపార్ట్‌మెంట్ అవబోతోందన్నారు. రైతులకు కేవలం నాలుగు వేల రూపాయలు మాత్రమే ఇవ్వడమే కాకుండా, దిగుబడి పంఎచి, వారిని స్వయం సమృద్ధి అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. యూనివర్సిటీ వారు కొత్త ఒంగడాలను అభివృద్ధి చేయాలని సూచించారు వ్యవసాయ విస్తరణాధికారులు క్లష్టర్‌ల వద్దే రైతాంగానికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని, విత్తనాలు, ఎరువులు అక్కడే తీసుకుంటారని మంత్రి పోచారం చెప్పారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సి పార్థసారధి, కమిషనర్ డాక్టర్ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భారత్ గెలుపు బాట

టీమిండియా బౌలింగ్ ధాటికి రాలిన లంక వికెట్లు , తొలి ఇన్నింగ్స్‌లో 135పరుగులకే కుప్పకూలిన లంక ఇన్నింగ్స్

ఫాలోఆన్ ఆడుతున్న లంకేయులు, తొలి ఇన్నింగ్స్‌లో మెరుపు సెంచరీతో కదం తొక్కిన హార్ధిక్ పాండ్యా


హార్ధిక్ పాండ్యా

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి, పల్లెకలె: శ్రీలంకతో జరుగుతున్న మూడో టెస్టులో రెండో ఆటతోనే భారత్ గెలుపునకు బాటలు వేసుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో 487 పరుగులకి ఆలౌటైన భారత్, ఆతిథ్య లంకేయుల్ని కేవలం 135 పరుగులకే తొలి ఇన్నింగ్స్‌లో కుప్పకూల్చి భారీ ఆధిక్యాన్ని సాధించింది. అనంతరం ఫాలోఆన్‌లో భాగంగా 352 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన శ్రీలంక ఆదివారం ఆట ముగిసే సమయానికి 19/1తో నిలిచింది. ఆజట్టు ఇంకా 333 పరుగులు వెనుకబడి ఉండగా, స్పిన్నర్లకు అనుకూలిస్తున్న ఈ పిచ్ 9 వికెట్లను పడగొట్టడం భారత్ బౌలర్లకి నల్లేరుపై నడకేనని చెప్పవచ్చు.

మెరుపు సెంచరీతో కదం తొక్కిన హార్ధిక్ పాండ్యా: ఆటలో రెండో రోజైన ఆదివారం 329/6 పరుగులతో ఆటను ప్రారంభించిన భారత్ ఆదిలోనే వికెట్ కోల్పోయింది. సాహా (19) ఫెర్నాండో బౌలింగ్‌లో దిల్‌రువాన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం పాండ్యా దూకుడుగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించి శతకం నమోదు చేశాడు. ఒక ఎండ్‌లో వరుసగా వికెట్లు పడుతున్నా, టీ20 తరహా ఆటతో రెచ్చిపోయి 86బంతుల్లో 103 పరుగులు చేశాడు. టెస్టు కెరీర్‌లో పాండ్యాకిది తొలి శతకం. అంతకు ముందు 50 పరుగులు పూర్తి చేయడానికి 61 బంతులను తీసుకున్న పాండ్యా, ఆ తర్వాత దూకుడు పెంచాడు. సిక్స్‌లు, ఫోర్లతో లంక బౌలర్లపై విరుచుకుపడ్డాడు. మరో 50 పరుగులను కేవలం 25 బంతుల్లోనే పాండ్యా పూర్తి చేయడం విశేషం. భారత్ రెండో రోజు బోజన విరామ సమయానికి 9 వికెట్ల నష్టానికి 487 పరుగులు చేసింది. విరామం అనంతరం హార్ధిక్ పాండ్యా సందకాన్ బౌలింగ్‌లో దిల్‌రువాన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరగడంతో భారత్ తొలిఇన్నింగ్స్ ముగిసింది. కులదీప్‌యాదవ్ 26, షమీ8, ఉమేశ్‌యాదవ్ 3(నాటౌట్) పరుగులు చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో లంక బౌలర్లలో సందకాన్ 5, పుష్పకుమార 3, ఫెర్నాండో 2 వికెట్లు తీశారు.

టీమిండియా బౌలర్ల దాటికి 135 పరుగులకే కుప్పకూలిన లంక ఇన్నింగ్స్: అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన శ్రీలంకని ఆదిలోనే పేసర్ మహ్మద్ షమీ దెబ్బతీశాడు. ఓపెనర్లు కరుణరత్నె (4), ఉపుల్ తరంగ(5)ని ప్రారంభంలోనే బోల్తా కొట్టించాడు.

ఇద్దరూ కీపర్ సాహాకే క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అనంతరం వచ్చిన కుశాల్ మెండిస్ (18)లేని పరుగు కోసం ప్రయత్నించి రనౌటవ్వగా, మాథ్యూస్(0) కనీసం ఖాతా తెరవకుండానే హార్ధిక్ పాండ్యా బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఈ దశలో కెప్టెన్ ఛండీమాల్ 87 బంతుల్లో 6ఫోర్లతో 48 పరుగులు, మిడిలార్డర్ బ్యాట్స్‌మెన డిక్వెల్లా 31 బంతుల్లో 4ఫోర్లతో 29 పరుగులుతో కలిసి కాసేపు పోరాడినా, కుల్దీప్ యాదవ్ ఈ జోడినీ విడదీసి లంకని ఒత్తిడిలోకి నెట్టాడు. డిక్వెల్లా అనంతరం లంకేయులు వరుసగా వికెట్లు చేజార్చుకున్నారు. కెరీర్‌లో రెండో టెస్టు ఆడుతున్న చైనామెన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ (4/40) బ్యాట్స్‌మెన్‌ను ఉక్కిరి బిక్కిరి చేయగా, అశ్విన్ (2/22) తన వంతు సహకారం అందించాడు. దీంతో శ్రీలంక కేవలం 37.4ఓవర్లలోనే 135 పరుగులకే తొలి ఇన్నింగ్స్‌లో ఆలౌటైంది. భారత్‌కు 352 పరుగుల భారీ ఆధిక్యం లభించడంతో సారథి కోహ్లి శ్రీలంకను ఫాలో ఆన్ ఆడించాడు. శ్రీలంక ఆదివారం ఆట ముగిసే సమయానికి 19/1తో నిలిచింది.

ఒకే ఓవర్‌లో 26 పరుగులు బాది రికార్డు సృష్టించిన పాండ్యా: శ్రీలంకతో మూడో టెస్టులో వేగవంతమైన శతకం బాదిన హిట్టర్ హార్ధిక్ పాండ్యా భారత్ తరుపున అరుదైన రికార్డు నెలకొల్పాడు. 23 ఏళ్ల క్రితం ఇంగ్లాండ్‌తో జరిగిన ఓ టెస్టులో ఒకే ఓవర్‌లో కపిల్‌దేవ్ వరుసగా నాలుగు సిక్సర్లు కొట్టి 24 పరుగులు రాబట్టాడు. తాజాగా పల్లెకలె టెస్టులో శ్రీలంక స్పిన్నర్ పుష్పకుమార బౌలింగ్‌లో హార్ధిక్ పాండ్యా వరుసగా 4, 4, 6, 6, 6 బాది 26 పరుగులతో ఆ రికార్డుని బద్దలుకొట్టాడు. టెస్టు చరిత్రలో ఒకే ఓవర్‌లో 28 పరుగులు బాదిన క్రికెటర్‌గా వెస్టిండీస్ దిగ్గజ హిట్టర్ బ్రియాన్ లారా (4, 6, 6, 4, 4, 4) అగ్రస్థానంలో ఉన్నాడు. 2003-2004 టెస్టు సీజన్‌లో దక్షిణాఫ్రికా స్పిన్నర్ రాబిన్ పీటర్సన్ బౌలింగ్‌లో లారా హిట్టింగ్‌తో చెలరేగిపోయాడు. ఈ జాబితా టాప్-10లో హార్ధిక్ పాండ్యా ఒక్కడే భారత్ తరు పున ఉండటం విశేషం.

తొలి రెండు ఫోర్లు బాదిన అనంతరం, క్రీజు వెలుపలకి వస్తూ హ్యాట్రిక్ సిక్స ర్లు బాదిన పాండ్యా, చివరి బంతిని హిట్టింగ్ చేయలేకపోవడంతో అరుదైన నెం.1 రికార్డు ముం గిట ఆగిపోయాడు. ఒక వేళ చివరి బంతి సిక్స్‌గా వెళ్లుంటే 30 పరుగులతో అన్ని రికార్డులు బద్దలై పోయేవి.


కుల్దీప్ యాదవ్







నిరాశ పరచిన దావీందర్ సింగ్


లండన్: ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో భారత క్రీడాకారుల వైఫల్యం కొనసాగుతోంది. తొలిసారి జావెలిన్ త్రో ఫైనల్‌కు చేరిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన దావీందర్ సింగ్ కంగ్ తుది పోటీల్లో స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. పోటీలో 12వ స్థానంలో నిలిచి కంగుతిన్నాడు. ఫైనల్‌లో అతడు జావెలిన్‌ను 80.02 మీటర్లు మాత్రమే విసిరాడు. అదీ మూడో దఫాలో. తొలి ప్రయత్నంలో 75.40 మీటర్లు విసిరిన అతడు రెండోసారి ఫౌల్ అయ్యాడు. కంగ్ సీజన్, వ్యక్తిగత అత్యుత్తమం 84.57 మీటర్లు కాగా ఈసారి అంతదూరం కూడా జావెలిన్‌ను విసరలేదు. జర్మనీ అథ్లెట్ జానెస్ వెటర్ (89.89మీటర్లు) స్వర్ణం సాధించాడు.

యువరాజ్ సింగ్‌పై వేటు పడనుందా?



న్యూఢిల్లీ: భారత సీనియర్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్‌పై వేటు పడనుందా? శ్రీలంకతో ఆగస్టు 20 నుంచి జరగనున్న ఐదు వన్డేలు, ఏకైన టీ20 సిరీస్ కోసం సెలెక్టర్లు అతి త్వరలో జట్టుని ప్రకటిం చేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే సీనియర్ స్పిన్నర్లు జడేజా, అశ్విన్‌కి విశ్రాంతినివ్వాలనే ఆలో చనలో ఉన్న సెలెక్టర్లు, వారి స్థానంలో కుల్దీప్, అక్షర్ పటేల్‌కి అవకాశం ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలు స్తోంది. రెండేళ్లుగా వన్డేలకి దూరంగా ఉంటున్న సురేశ్ రైనా, ఇటీవల బెంగుళూరులో ధోనితో ఫిట్‌నెస్ కూడా నిరూపించుకోవడంతో అతనికి మరో ఛాన్స్ ఇవ్వాలని యోచిస్తున్నారు. దక్షిణాఫ్రికాతో ఇటీవల ముగిసిన సిరీస్‌లో భారత్-ఏ జట్టులో బ్యాట్‌తో సత్తాచాటిన మనీశ్ పాండే పునరాగమనం దాదాపు ఖా యమవగా, కెఎల్ రాహుల్ కూడా టెస్టుల్లో ఫామ్ అందుకుని రేసులో నిలిచాడు. ఓపెనర్లుగా రోహిత్ శర్మ, శిఖర్ ధావన్ గత ఛాంపియన్స్ ట్రోఫీలో మెరుగ్గా రాణించిన విషయం తెలిసిందే. దీంతో సెలెక్టర్లు ఎవరికి విశ్రాంతి నివ్వాలో సంవయంలో పడినట్లున్నారు. కెప్టెన్ కోహ్లి తనకి రెస్ట్ అవసరం లేదని చెప్పి నందున, ఇక నాలుగో స్థానంలో రైనాకి అవకాశమిస్తే...యువరాజ్‌పై వేటు లాంఛనమే. గత ఏడు వన్డేల్లో యువరాజ్ సింగ్ చేసింది 162 పరుగులే. దీంతో అతనిపై వేటు ఖాయమనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి.

ధోనీ తాను జట్టుకు ఉపయోగపడనని భావిస్తే వెంటనే వైదొలుగుతాడు: మైకేల్ హస్సీ





సిడ్నీ: టీమిండియాకి ఇక తాను ఉపయోగపడనని మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ భావిస్తే, వెంటనే జట్టు నుంచి వైదొలుగుతాడని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైకేల్ హస్సీ అభిప్రాయపడ్డాడు. అయితే, అప్పటివరకు ధోనీకి స్వేచ్ఛ ఇవ్వాలని అతని కెరీర్‌పై అతనే తుది నిర్ణయం తీసుకునే అవకాశం కల్పించాలని సూచించాడు. ప్రస్తుతం మంచి ఫిట్‌నెస్ ఉన్న క్రికెటర్లలో ధోని ఒకడని కితాబిచ్చాడు. ధోనితో కలిసి మీరు ఐపిఎల్‌లో ఆడారు, అతను 2019 ప్రపంచ కప్ ఆడతా డంటారా? అని ప్రశ్నిం చగా, హస్సీ తనదైన శైలిలో సమాధానమిచ్చాడు. ధోని వీడ్కోలు నిర్ణయాన్ని అతనికే వదిలేయాలి. అతను ఒకవేళ 2019 ప్రపంచకప్ ఆడాలనుకుంటే అతడిని అడ్డుకునేదెవరు..? అతను చాలా పరిణితితో ఆలోచించే వ్యక్తి. నిజాయితీ పరుడు. నిజంగా ప్రపంచకప్‌లో భారత్ జట్టుకి తాను సాయపడలేనని భావిస్తే అతను జట్టుతో ఉండాడని నేను అనుకోను. ప్రస్తుతం 36 ఏళ్ల వయసులోనూ ధోని మంచి ఫిట్‌నెస్‌తో ఉన్నాడు. ఎప్పుడూ ఆటకి గుడ్‌బై చెప్పాలో అతనికి బాగా తెలుసు అని హస్సీ వివరించాడు. ధోని సారథ్యంలో చెన్నై సూపర్‌కింగ్స్ తరుపున మైకేల్ హస్సీ ఆడాడు.

3వేల మీటర్ల రేస్ వాక్‌లో శ్రేష్టకు స్వర్ణం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అంతర్‌జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రంగారెడ్డి జిల్లాకు చెందిన అథ్లెట్ ఎన్.శ్రేష్ట సత్తాచాటింది. గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్టేడియంలో శనివారం



ప్రారంభమైన ఈ టోర్నీలో ఆమె స్వర్ణపతకాన్ని కైవసం చేసుకుంది. అండర్-16 బాలికల 3వేల మీటర్ల రేస్‌వాక్ ఈవెంట్‌ను శ్రేష్ట 21 నిమిషాల 9.9 సెకన్లలో పూర్తిచేసి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ ఈవెంట్‌లో మహబూబ్‌నగర్‌కు చెందిన వి.సంధ్య (21: 35.9 నిమిషాలు), ఆదిలాబాద్‌కు చెందిన ఎం.భవాని (22:20.2 నిమిషాలు)వరుసగా రజత, కాంస్యాలను సాధించారు.

ఇతర ఈవెంట్‌ల విజేత వివరాలు: అండర్ 16బాలుర 5వేల మీ. రేస్‌వాక్ : 1.కె.దుర్గారావు (వరంగల్), 2.టి.రవి సాగర్ (కరీంనగర్), 3.ఎ.రాహుల్ (ఆదిలాబాద్), అండర్ 18 బాలుర 10వేల మీటర్ల రేస్ వాక్ : 1. రాజ్‌మిశ్రా (హైద్రాబాద్), 2.రాజహరి (కరీంనగర్), 3.వినయ్ కుమార్ (రంగారెడ్డి), అండర్ 18 బాలికల 5వేల మీటర్లు రేస్ వాక్ : 1.వర్ష (రంగారెడ్డి), 2.ఆర్.సంఘవి (కరీంనగర్)

పాట్నా పైరేట్స్-యుపి యోధా మధ్య పోరు టై

అమ్మాదాబాద్: ప్రో కబడ్డీ ఐదోసీజన్‌లో భాగంగా పాట్నా పైరేట్స్-యుపి యోధా జట్ల మధ్య జరిగిన పోరు 27-27తో టైగా ముగిసింది. పాట్నా జట్టు 18 రైడ్ పాయింట్లు, 6 టాకిల్ పాయింట్లు, 3 అదనపు పాయింట్లు సాధించగా, యుపి జట్టు 16 రైడ్ పాయింట్లు, 9 టాకిల్ పాయింట్లు, 2 అదనపు పాయింట్లు సాధించింది. పాట్నా జట్టులో ప్రదీప్ నార్వల్ 9, మోను గోయత్ 9 పాయింట్లు సాధించగా యుపి జట్టులో నితిన్ తోమర్ 8, మహేశ్ గౌడ్ 6పాయింట్లు సాధించారు. మ్యాచ్ తొలి అర్ధభాగంలో పాట్నా జట్టు 10పాయింట్లు, మలిఅర్ధభాగంలో 13పాయింట్లు సాధించగా, యుపి జట్టు తొలి అర్ధ భాగంలో 13పాయింట్లు, మలిఅర్ధభాగంలో 14పాయింట్లు సాధించారు. దీంతో మ్యాచ్ టైగా ముగిసింది.

కన్నీటితో వెనుదిరిగిన జమైకా చిరుత

తుది రేసులో గాయంతో కుప్పకూలిన బోల్ట్

కన్నీటి సాగరంలో సగటు అభిమాని

పి.వి.రమణ/స్పోర్ట్స్ ప్రతినిధి: పరుగుతో ప్రపంచం మొత్తాన్ని తనవైపు తిప్పుకున్న జమైకా పరుగుల వీర్డు ఉసేన్ బోల్ట్ కెరీర్‌లో చివరి పరుగులు స్వర్ణంతో ముగిస్తాడని ఎంగానో ఎదురుచూసిన అభిమానులకు నిరాశే ఎదురైంది. చివరి రేసులో గాయంతో తన చివరి పరుగును పూర్తి చేయలేక నిరాశతో కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. స్వర్ణంతో కెరీర్‌ను ముగించాలని ఆశించిన ఈ జమైకా అథ్లెట్, మధ్యలోనే రేసు నుంచి వైదొలిగి అభిమానుల్ని నిరాశపరిచాడు. శనివారం జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్ 4ఇన్‌టూ100 మీటర్ల రిలేలో అర్థాంతరంగా బోల్ట్ రేసు నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. మెరుపు వేగంతో పరుగెత్తే బోల్ట్ వీల్ చైర్‌లో తుది పోరు నుంచి వైదొలగాల్సి వచ్చింది. బోల్ట్ బ్యాటన్ అందుకునే సమయానికి అతడు నేతృత్వం వహిస్తోన్న జమైకా జట్టు మూడో స్థానంలో ఉంది. బోల్ట్ రేసు ఆరంభించిన కొద్ది సేపటికే, తొడ కండరాలు పట్టేయడం, మెకాలినొప్పితో ట్రాక్‌పై కుప్పకూలిపోయాడు. కన్నీటితో మైదానం నుంచి వెనుదిరిగాడు. దీంతో పసిడితో వీడ్కోలు పలుకుతాడని భావించగా, కనీసం కాంస్యం కూడా సాధించకుండానే అంతర్జాతీయ కెరీర్‌కు బోల్ట్ గుడ్‌బై చెప్పాల్సి వచ్చింది. ఈ రేసులో, బ్రిటన్ జట్టు స్వర్ణం సాధించింది. చిజిందు ఉజా, ఆడం గెమిలి, డానీ టాల్బాట్, నెథానీల్ మిచెల్ బ్లేక్‌తో కూడిన బ్రిటన్ అథ్లెట్ల బృందం 37.47 సెకన్లలో రేసు పూర్తి చేసింది. జస్టిస్ గాట్లిన్ నేతృత్వంలోని అమెరికా అథ్లెట్లు 37.52 సెకన్లలో రేసు పూర్తి చేసి రజతం సాధించింది. ఇప్పటివరకు బోల్ట్ ప్రధాన ఛాంపియన్‌షిప్‌లలో 19 స్వర్ణాలు సాధించాడు. ప్రపంచ అథ్లెటిక్స్‌లో 9 స్వర్ణాలతో తిరుగులేని రికార్డులని ఉసేన్ బోల్ట్ సొంతం చేసుకున్నాడు. తన కారణంగా జమైకా జట్టు పతకం నెగ్గకపోవడంతో బోల్ట్ విషాదంలో మునిగిపోయాడు. తోటి అథ్లెట్లకు క్షమాపణలు చెప్పాడు. నెటిజన్లు మాత్రం బోల్ట్‌ను అభినందిస్తున్నారు. చివరి పరుగులో వెనుదిరిగినప్పటికీ గతంలో ఆయన సాధించిన విజయాలు మాత్రమే మనం గుర్తు చేసుకోవాలని కోరుకుంటూ ఉత్సాహపరిచే విధంగా సందేశాలు పెడుతున్నారు.




ఉసేన్ బోల్ట్

జమైకా చిరుత చివరి పరుగు సాగిందిలా: జమైకా చిరుత చివరి పరుగు చూడాలనుకున్నారు. ఆ అపురూప క్షణాల్ని మనసులో శాశ్వతంగా పదిలపరుచుకోవాలని ఉబలాటపడ్డారు. స్టేడియానికి పోటెత్తిన ప్రతి క్రీడాభిమాని, జమైకా చిరుత చివరి పరుగును తమ మదిలో ఒక మధుర స్మృతిగా నిలుపుకోవాలనుకున్నారు. పురుషుల 4ఇన్‌టూ100 రిలే తుది పరుగు మొదలు కాకముందే కళ్లప్పగించి చూడటం మొదలుపెట్టారు. ఆ క్షణాల్ని ఏ మాత్రం మిస్ అయినా, ఇంకెప్పటికీ చూడలేమన్న ఆత్రుత అక్కడున్న వారందరిలో కనిపించింది. తమ అభిమాన క్రీడాకారుడ్ని ప్రోత్సహించేందుకు అరుపులతో మైదానాన్ని హోరెత్తించారు. క్రీడాభిమానులంతా ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్న క్షణాలు దగ్గర పడుతున్న కొద్దీ మైదానంలో ఉత్కంఠ అంతకంతకూ పెరిగిపోయింది. అప్పటికే ట్రాక్ మీద ఉంది. అంతలోనే వాయువేగంతో దూసుకెళ్లి ఫినిషింగ్ లైన్‌ను టచ్ చేసి, బంగారు పతకాన్ని ముద్దాడే క్షణాలు మరికాసేపట్లో అన్న భావన సగటు అభిమానిని మరింత ఉత్తేజితుల్ని చేసింది. అనుకున్నట్లే పరుగు ప్రారంభమైంది. సహచరుడు బోల్ట్‌కు బ్యాటన్ అందించాడు. అందరూ బోల్ట్...బోల్ట్ అంటూ కేకలు వేస్తూ ప్రోత్సహిస్తున్నారు. విజయ తీరాన్ని తాకడానికి ఇంకొన్ని క్షణాలు మాత్రమే ఉన్నాయి. కానీ, బోల్ట్ పరుగులో వేగం సన్నగిల్లుతోంది. ఏం జరిగిందో తెలుసుకునే లోపే బోల్ట్ ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. జమైకన్ అభిమానుల ఉత్సాహం ఆవిరైంది. వారి అరుపులు ఆగిపోయాయి. వారి కళ్లను వారే నమ్మలేకపోయారు. విజయగర్వంతో కెరీర్ ముగిస్తాడనుకుంటే, పతకం లేకుండానే మానవ చిరుత తన కెరీర్‌ను ముగించడం షాక్‌కు గురి చేసింది. ఏ అభిమాని కలలో కూడా ఊహించని పరిణామం చోటు చేసుకోవడంతో అందరూ షాక్‌లో ఉండిపోయారు. గాయం కారణంగా పరుగు ఆపేసి కుప ్పకూలిన బోల్ట్‌ను చూసి ఫిజియో వీల్‌చైర్‌పై కూర్చోబెట్టి పరుగు పూర్తి చేయించాలని భావించగా, అతని సహచరులు మాత్రం అందుకు భిన్నంగా ఆలోచించారు. కాళ్ల కింద చక్రాలు ఉన్నాయో మోనని అనిపించే పరుగుల వీరుడికి వీడ్కోలు పలకాల్సి న తీరు ఇలా కాదనుకున్నట్లున్నారు సహచరులు. తమ భుజాలపై బోల్ట్ చేతులు వేసుకున్న మెక్‌లాడ్, జూలియన్, బ్లేక్, రోజ్ అతనికి తమిస్తూ పరుగు పూర్తి చేయించారు. ఈ సన్నివేశంతో స్టేడియంలోని అభిమానులంతా భావోద్వేగంతో కదిలిపోయారు. బోల్ట్ తన చివరి పరుగు వ్యూహాలకు అందని రీతిలో ముగిసి, ఎప్పటికీ మర్చిపోలేనిదిగా మిగిలిపోయింది. ట్రాక్‌పై పడిపోయిన పరుగుల వీరుడు తన సహచరుల సహాయంతో పైకి లేచి ఫినిషింగ్‌లైన్‌ను ముగించాడు.

కళ్ల నిండా నీళ్లతో బోల్ట్ అభి మానులకు వీడ్కోలు చెబుతున్న దృశ్యం చూప రులను కంటతడి పెట్టించింది. ఆ మాటకు వస్తే ప్రతి క్రీడాభిమాని కళ్లు కన్నీటితో నిండిపోతే, చివరకు స్టేడియం సైతం చిన్నబోయింది. ఎప్పుడూ బంగారు పతకం సాధించి అభిమా నులను ఉర్రూతలూగించే బోల్ట్ 2008లో కెరీర్ ప్రారంభించిన నాటి నుంచి కేవలం నాలుగు సార్లు మాత్రమే విజయాన్ని అందుకోలేదు. అయితే గాయంతో వెనుదిరగడం మాత్రం ఇదే మొదటి, చివరిసరి కూడా. ఫాల్స్ స్టార్ట్ వల్ల ఓసారి తన సహచరులు డోపింగ్ పరీక్షలో విఫలం కావడంతో మరోసారి, ఇటీవల జరిగిన వంద మీటర్ల పరుగులో మూడో స్థానంతో ముగించిన బోల్ట్ తన చివరి పరుగును కాలి కండరాలు పట్టేసి అందిరిలోనూ కన్నీళ్లను తెప్పించేలా చేశాయి. బరిలోకి దిగనే బంగారమే అనుకునే బోల్ట్ కాస్తా బాధతో కెరీర్ ముగించాల్సి వచ్చింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.